పేజీలు :12
వెల :5/-

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

# మీడియా టుడే

CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 120 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) శనివారం 01-8-2026 పేజీలు 12 వెల 5/-

# మాదీ భరోసా!

## మీ పెట్టుబడులకు సురక్షితమైన గమ్యస్థానం తెలంగాణ

- గుజరాత్‌లోని గిఫ్ట్ సిటీ 700 ఎకరాల్లోనే..
- ఫ్యూచర్ సిటీని 30 వేల ఎకరాల్లో నిర్మిస్తున్నాం
- గత పాలకులు తీసుకొచ్చిన కొన్ని మంచి విధానాలను
- కొనసాగిస్తూనే కొత్త విధానాలను అమలు చేస్తున్నాం
- దేశ జీడీపీలో రాష్ట్ర వాటా 10శాతానికి చేర్చడమే లక్ష్యం
- సీఐఐ ప్రతినిధుల సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్, జూలై 31 : మీడియా టుడే**
తెలంగాణలో తాము నిర్మిస్తున్న భారత్ ఫ్యూచర్ సిటీ.. గుజరాత్‌లోని గిఫ్ట్ సిటీ కన్నా ఎన్నో రెట్లు గొప్పగా ఉంటుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. గిఫ్ట్ సిటీ 700 ఎకరాల్లో మాత్రమే ఉందని, తాము భారత్ ఫ్యూచర్ సిటీని 30 వేల ఎకరాల్లో నిర్మిస్తున్నామని తెలిపారు. పెట్టుబడులకు తెలంగాణ సురక్షితమైన గమ్యం అని, వ్యాపారులు ఇక్కడ పెట్టుబడులు పెట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో పెట్టే పెట్టుబడులకు ప్రభుత్వం రక్షణగా ఉంటుందని, అడిగిన దానికంటే ఎక్కువ సహకారం అందిస్తామని చెప్పారు. ఎంత పెట్టుబడి పెడతారు, ఎంత మందికి ఉద్యోగాలు కల్పిస్తారో చెబితేమిగతాదంతా తామే చూసుకుంటామన్నారు. శుక్రవారం భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) నార్తర్న్ రీజియన్ కౌన్సిల్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ దేశానికి స్వాతంత్ర్యం సాధించి పెట్టిందని, రాజ్యాంగాన్ని రూపొందించి స్వేచ్ఛా వాణిజ్య ఆర్థిక వ్యవస్థను తీసుకొచ్చిందని తెలిపారు. ఆర్థిక సంస్కరణల వల్లనే దేశం నేడు ప్రపంచ స్థాయికి ఎదిగిందన్నారు. లిబరలైజేషన్, ప్రైవేటైజేషన్, గ్లోబలైజేషన్ (ఎల్‌పీజీ) దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాయని చెప్పారు. తెలంగాణ బిడ్డ పీవీ నర్సింహారావు ఈ విధానాలు తీసుకొచ్చారన్నారు. వ్యాపారులు తెలంగాణకు వచ్చి పెట్టుబడులు పెట్టాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో పాలసీ పెరాలసిస్ లేదని, నాయకులెవరైనా, పార్టీ ఏదైనా.. మంచి విధానాలు తీసుకొస్తే వాటిని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. గత పాలకులు తెచ్చిన కొన్ని మంచి విధానాలను కొనసాగిస్తూనే తాము కొత్త విధానాలను అమలు చేస్తున్నామని, పెట్టుబడిదారులకు అనుమతులు, ప్రోత్సాహకాలు అందిస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం దేశ జీడీపీలో తెలంగాణ వాటా 5 శాతం ఉందని, 2047 నాటికి 10 శాతానికి చేరాలన్నదే తమ లక్ష్యమని అన్నారు.

**ఓఆర్ఆర్ లోపల 1.30 కోట్ల జనాభా..**
తెలంగాణకు 160 కిమీల ఔటర్ రింగ్ రోడ్డు ఉందని, ఓఆర్ఆర్ లోపల 1.30 కోట్ల జనాభా నివసిస్తున్నారని సీఎం రేవంత్ తెలిపారు. ఈ ప్రాంతాన్ని సేవా రంగం అభివృద్ధికి వినియోగిస్తున్నామన్నారు. కాలుష్యం, మౌలిక సదుపాయాలు, శాంతిభద్రతలు వంటి అంశాలు కొన్ని మెట్రో నగరాలకు సవాళ్లుగా మారాయని, సరైన విధానాలుంటేనే పెట్టుబడులను ఆకర్షించడం సులభమన్నారు. ఓఆర్ఆర్ తర్వాత 360 కిమీల రీజినల్ రింగ్ రోడ్డు నిర్మిస్తున్నామని, అక్కడ తయారీ రంగ సంస్థలకు ప్రాధాన్యం ఇస్తున్నామని పేర్కొన్నారు. చైనా ప్లస్ వన్ వ్యూహంలో తెలంగాణ కీలకంగా మారుతుందన్నారు. తయారీ రంగంలో చైనా, జపాన్, జర్మనీతో పోటీ పడుతున్నామని చెప్పారు. 2037 నాటికి తెలంగాణను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాలకు కేంద్రం అనుమతి ఇచ్చిందని, కేంద్రం ప్రకటించిన 7 బుల్లెట్ రైళ్లలో మూడు తెలంగాణకు రానున్నాయని వెల్లడించారు. న్యూయార్క్‌తో పోటీ పడే వాతావరణం తెలంగాణలో ఉందన్నారు.

**పక్క రాష్ట్రాలతో పోటీ లేదు..**
పక్కరాష్ట్రాలతో తెలంగాణకు పోటీ లేదని, తాము టోక్యో, న్యూయార్క్ వంటి నగరాలతో పోటీ పడుతున్నామని సీఎం రేవంత్ అన్నారు. థింక్ గ్లోబల్.. ఇన్వెస్ట్ గ్లోబల్ విధానాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. తెలంగాణలో నల్సార్, ఐఐ?సబీ వంటి అగ్రశ్రేణి విద్యాసంస్థలు ఉన్నాయని, హార్వర్డ్, స్టాన్‌ఫోర్డ్ వంటి విశ్వవిద్యాలయాలు కూడా ఇక్కడికి రావాలని కోరుకుంటున్నామని చెప్పారు.

# ఆ పిల్లల్ని క్షమిస్తున్నా

## నన్నే కాదు.. నా తల్లినీ దూషించారు

### తప్పుల నుంచి వారు నేర్చుకోవాలి

### ప్రధాని మోదీ వీడియో సందేశం



**న్యూఢిల్లీ, జూలై 31: మీడియా టుడే**
ఇటీవలి విద్యార్థుల నిరసనల సందర్భంగా కొందరు తన మీద అసభ్యకరమైన వ్యాఖ్యలు చేశారని, అయినా కూడా వారిని క్షమిస్తున్నానని ప్రధాని మోదీ తెలిపారు. తప్పుల నుంచి వారు నేర్చుకోవాలని, వారి ఉజ్వల భవిష్యత్తును తాను కోరుకుంటున్నానని పేర్కొన్నారు. ఈ మధ్య కాలంలో వరుసగా వీడియోలు విడుదల చేస్తున్న ప్రధాని.. శుక్రవారం రాత్రి వేళ మరో వీడియో సందేశం వినిపించారు. జంతర్‌మంతర్ నిరసనల సందర్భంగా కొందరు తన మీదేగాక, స్వర్గస్థురాలైన తన తల్లి మీద కూడా బూతులు మాట్లాడారని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే, చిన్నతనంలో తప్పులు జరుగుతుంటాయని, ఆ తప్పుల నుంచి నేర్చుకోవాల్సిన అవసరం కూడా ఉందని, బాల్యం అంటే ఇదేనని వ్యాఖ్యానించారు. 'సమాజంలో ఉన్న ఆక్రోశాన్ని నేను అర్థం చేసుకోగలను. ఇది కల్చరల్ షాక్ వంటిది. కానీ, వీళ్లంతా మన పిల్లలు. వీళ్లను కోర్టుల చుట్టూ తిప్పించటం, శిక్షించటం వంటి వాటి వల్ల సమాజంలోని పరిస్థితులను మార్చలేం. కాబట్టే, నేను వాళ్లను క్షమించాలనుకుంటున్నా. దీనిని సమాజం కూడా అర్థం చేసుకోవాలి. ఈ పిల్లలకు నేను పిలుపునిస్తున్నా.. రండి.. అందరం కలిసి దేశం కోసం పని చేద్దాం. దేశం ముందుకు వెళ్తోంది. మీరు కూడా ముందడుగు వేయాలి' అని ప్రధాని పేర్కొన్నారు.

# ఫార్ములా-ఈ రేస్ కేసు..

## 25వ తేదీకి విచారణ వాయిదా



**హైదరాబాద్, జులై 31: మీడియా టుడే**
ఫార్ములా-ఈ రేస్ కేసు విచారణలో భాగంగా నాంపల్లి ఏసీబీ కోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. ఈ విచారణకు మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు హాజరయ్యారు. ఏసీబీ కోర్టు నోటీసులతో తొలిసారిగా విచారణకు కేటీఆర్, ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి హాజరయ్యారు. ఫార్ములా-ఈ రేస్ కేసులో ఇప్పటికే ాజదీ చార్జ్‌షీట్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. కార్ రేస్‌తో ఎవీణాాకు రూ.54.88 కోట్ల నష్టం జరిగిందని చార్జ్‌షీట్‌లో ఏసీబీ అధికారులు పేర్కొన్నారు. కేటీఆర్, ఐఏఎస్ అర్వింద్ కుమార్, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి, ఖీజూా కంపెనీని నిందితులుగా ఏసీబీ అధికారులు ఈ కేసులో చేర్చారు. ఛార్జ్‌షీట్ ధాఖలు చేసిన తర్వాత మొదటి కేసును న్యాయస్థానం విచారణ చేపట్టింది. ఈ ఛార్జ్‌షీట్‌ను పరిగణలోకి తీసుకున్నామని కోర్టు తెలిపింది. తదుపరి ఈ కేసులో ట్రయల్ మొదలు పెట్టనుంది. తదుపరి విచారణను ఆగస్టు25వ తేదీకి ఏసీబీ కోర్టు వాయిదా వేసింది. కేటీఆర్ లక్ష పూచీకత్తు , 2 షూరిటీస్ సమర్పించాలని న్యాయస్థానం ఆదేశించింది.

# తమిళనాడు సర్కార్‌తో చర్చల్లేవ్

## డీకే శివకుమార్



**బెంగళూరు, జులై 31: మీడియా టుడే**
కర్ణాటక-తమిళనాడు మధ్య కావేరీ జలాల వివాదంపై కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ మరోసారి స్పందించారు. తమిళనాడు సర్కార్‌తో చర్చల్లేవని తేల్చి చెప్పారు. తమిళనాడుకు 15 రోజుల పాటు కావేరీ జలాలను విడుదల చేయాలంటూ కావేరీ వాటర్ మేనేజ్‌మెంట్ అథారిటీ (సీడబ్ల్యూఎమ్ఏ) కర్ణాటకకు ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో.. రాష్ట్రంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ప్రో కన్నడ గ్రూపులు ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు మొదలెట్టాయి. విపక్షాలు ఆగస్టు 13వ తేదీన రాష్ట్ర వ్యాప్త బంద్‌కు పిలుపునిచ్చాయి. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి డీకే శివకుమార్ శుక్రవారం మధ్యాహ్నం విధాన సౌధలో మంత్రులు, అధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. సీడబ్ల్యూఎమ్ఏ ఆదేశాలపై ప్రభుత్వం చట్టపరంగా ఎలా ముందుకు వెళ్లాలనే అంశంపై సమీక్షా సమావేశంలో ప్రధానంగా చర్చించారు. సమావేశం అనంతరం ముఖ్యమంత్రి డీకే శివకుమార్ మీడియాతో మాట్లాడుతూ.. తమిళనాడు ప్రభుత్వంతో నేరుగా చర్చలు జరిపేందుకు ప్రస్తుతానికి సానుకూల వాతావరణం లేదని తేల్చి చెప్పారు. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడేందుకు ఈ వివాదంపై చర్చించేందుకు ఆగస్టు మొదటి వారంలో ఆల్ పార్టీ మీటింగ్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. విపక్షాలు, రైతు సంఘాలతో పూర్తిగా చర్చించిన తర్వాతే నీటి విడుదలపై తుది నిర్ణయం తీసుకుంటామన్నారు. విపక్షాలు బంద్ నిర్ణయాన్ని విరమించుకోవాలని సీఎం కోరారు.

# భోగాపురం ఎయిర్‌పోర్ట్ నేడే టేకాఫ్

- ఏటికొప్పాక బొమ్మలతో స్వాగతం
- అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధం
- ప్రధాని చేతుల మీదుగా జాతికి అంకితం
- 10.45 గంటలకు ప్రత్యేక విమానంలో మోదీ రాక
- ఎయిర్‌పోర్టులో గవర్నర్, ముఖ్యమంత్రి ఆహ్వానం
- థింసా, కూచిపూడి నృత్యాలతో ఘన స్వాగతం
- 2.30 గంటల పాటు అక్కడ ఉండనున్న మోదీ
- 17,900 కోట్ల బహుళ అభివృద్ధి కార్యక్రమాలకు
- వర్చువల్‌గా శంకుస్థాపన, ప్రారంభం
- తొలి సెమీ కండక్టర్ తయారీ కేంద్రానికి శంకుస్థాపన
- ప్రారంభోత్సవ కార్యక్రమానికి 2 లక్షల మంది
- 4 రోజులుగా ఏర్పాట్ల పర్యవేక్షణలో లోకేశ్ బృందం
- ఎయిర్ ఇండియా షెడ్యూల్ వచ్చేసింది!
- హైదరాబాద్, బెంగళూరు, బెజవాడలకు సర్వీసులు



**విజయనగరం, జూలై 31 మీడియా టుడే**
ఉత్తరాంధ్రకు కొత్త రెక్కలు తెచ్చిన అద్భుతం... భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవ ఘట్టానికి సర్వం సిద్ధమైంది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ శనివారం ఎయిర్‌పోర్టును ఘనంగా ప్రారంభించి, జాతికి అంకితం చేస్తారు. అనంతరం ప్యాసింజర్ టెర్మినల్ భవనాన్ని ఆయన పరిశీలిస్తారు. భోగాపురం వేదికగా రూ.17,900 కోట్ల విలువైన బహుళ అభివృద్ధికార్యక్రమాలకు వర్చువల్‌గా శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేస్తారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభను ఉద్దేశించి ప్రసంగిస్తారు. ప్రధాని రెండున్నర గంటల పాటు భోగాపురంలో ఉంటారు. అనంతరం కర్ణాటకకు బయలుదేరి వెళతారు. ఈ మేరకు ప్రధాని పర్యటన వివరాలను ప్రధానమంత్రి కార్యాలయం విడుదల చేసింది. ఆయన ఉదయం 10.45 గంటలకు ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో భోగాపురం ఎయిర్‌పోర్టులో దిగుతారు. గవర్నర్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబుతో పాటు కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు స్వాగతం పలుకుతారు. 10.50 గంటలకు ఓపెన్ టాప్ జీపులో మోదీ టెర్మినల్‌కు చేరుకుంటారు. అక్కడ 13వేల మంది బాలికలు థింసా నృత్యం, 200 మంది విద్యార్థినులు కూచిపూడి నృత్యంతో స్వాగతం పలుకుతారు. అక్కడి నుంచి ఓపెన్ టాప్ జీపులో సభా వేదిక వద్దకు చేరుకుంటారు. 12.55 గంటల వరకూ అక్కడ ప్రారంభోత్సవ కార్యక్రమాలు, ప్రసంగాలు కొనసాగుతాయి. భోగాపురంలో అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యం (పీపీపీ)తో రూ.5,640 కోట్ల వ్యయంతో గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయంగా అభివృద్ధి చేశారు. ఏటా 60 లక్షల మంది ప్రయాణికులు రాకపోకలు సాగించేలా దీనిని నిర్మించారు. ఆధునికమైన, నిరాటంకమైన, సమర్థమైన ప్రయాణ అనుభవాన్ని అందించడం లక్ష్యంగా ప్రయాణికుల టెర్మినల్ భవనం రూపుదిద్దుకుంది.

# వాళ్లు ఒక్కటైతే తట్టుకోలేం..

## పాక్‌లో పీక్స్‌కు జెన్-జీ భయం

ఇస్లామాబాద్, జులై 31 :**మీడియా టుడే**
జెన్-జీ.. భారత ఉపఖండంలో ప్రభుత్వాలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న పేరు ఇది. బంగ్లాదేశ్, నేపాల్‌లో జెన్-జీ యువత ఇప్పటికే అక్కడి ప్రభుత్వాలను కూలదోసింది. భారత్‌లో జెన్-జీ నిరసనలు కేంద్ర మంత్రి రాజీనామాకు దారితీశాయి. ఈ నేపథ్యంలో పాక్ పాలకుల్లో జెన్-జీ భయం పతాకస్థాయికి చేరింది. దేశ జెన్-జీ యువత తిరగడబడితే తట్టుకోలేమని పాక్ అంతర్గత వ్యవహారాల మంత్రి మొహసీన్ నఖ్వీ తాజాగా హెచ్చరించారు. ఇస్లామాబాద్‌లో ఎకనమిక్ సమ్మిట్-2026 సందర్భంగా నఖ్వీ ఈ వ్యాఖ్యలు చేశారు. పాక్ పాలన విధానం మౌలిక స్థాయిలో విఫలమైందని మంత్రి నఖ్వీ అన్నారు. పాలకులకు, యువతకు మధ్య అంతరం పెరిగిపోతోందని అన్నారు. యువతలో అసంతృప్తి, నిస్పృహ పతాకస్థాయికి చేరుకున్నాయని హెచ్చరించారు. ఆర్థిక అస్థిరత, దీర్ఘకాలంగా కొనసాగుతున్న ద్రవ్యోల్బణం, విపరీతంగా పెరిగిన నిరుద్యోగిత కారణంగా యువతలో ఆగ్రహం కట్టలు తెంచుకోవచ్చని హెచ్చరించారు. భారత్‌లో ఇటీవల చోటు చేసుకున్న పరిణామాలను కూడా మంత్రి ప్రస్తావించారు. 'వాళ్లను యువత అనండి.. లేదా కాక్రోచ్‌లు అనండి.. లేదా మరో పేరేదైనా పెట్టుకోండి.. కానీ వీళ్లు ఏకమైతే మాత్రం పరిస్థితి తలకిందులు అవుతుంది' అని నఖ్వీ హెచ్చరించారు. పాక్ ప్రభుత్వాలు యువతకు ఇస్తున్న ఉచిత లాప్‌టాప్‌లు, స్వల్ప స్టైఫెండ్స్ వంటి తాయిలాలు ఇక ఎంతమాత్రం పనిచేయవని నఖ్వీ అభిప్రాయపడ్డారు. యువత తమ ప్రాథమిక హక్కుల కోసం పోరాడేందుకు సిద్ధమవుతోందని అన్నారు. ప్రతిభ ఆధారంగా ఉద్యోగావకాశాలు, వ్యవస్థల్లో పారదర్శకత, న్యాయం, సమాన అవకాశాలను ఆశిస్తోందని తెలిపారు. ప్రస్తుత వ్యవస్థ కుప్పకూలిపోయినట్టేనని నఖ్వీ హెచ్చరించారు. వ్యవస్థాగత లోపాలను పట్టించుకోకుండా ప్రభుత్వాలు ఆర్థిక రంగాన్ని నిర్వహిస్తున్నాయని ఆరోపించారు. పైపై మెరుగులతో ఇక ఎంతమాత్రం ఉపయోగం ఉండదని అన్నారు. అధికార వికేంద్రీకరణ దిశగా కొత్త కార్యనిర్వహక వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలని అభిప్రాయపడ్డారు.


# భారత్‌కు జిన్‌పింగ్ రాక?..

## బ్రిక్స్ సదస్సుకు హాజరయ్యే అవకాశం!



**న్యూఢిల్లీ, జూలై 31: మీడియా టుడే**
చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ ఈ ఏడాది సెప్టెంబర్‌లో భారత్‌ను సందర్శించే అవకాశమున్నట్లు దౌత్య వర్గాలు తెలిపాయి. ఢిల్లీలో సెప్టెంబర్ 12, 13 తేదీల్లో జరగనున్న బ్రిక్స్(దీ=×జూ) శిఖరాగ్ర సదస్సుకు ఆయన హాజరయ్యే ఛాన్స్ ఉన్నట్టు తెలుస్తోంది. ఈ పర్యటన ఖరారైతే.. 2020లో గల్వాన్ లోయలో భారత్-చైనా సైన్యాల మధ్య జరిగిన ఘర్షణ అనంతరం జిన్‌పింగ్ భారత్‌కు రావడమిదే తొలిసారి కానుంది. జిన్‌పింగ్ చివరిసారిగా 2019 అక్టోబర్‌లో భారత్‌లో పర్యటించారు. ఆ తర్వాత తూర్పు లద్దాఖ్‌లోని వాస్తవాధీన రేఖ(ాూజ) వెంబడి నెలకొన్న ఉద్రిక్తతలు, గల్వాన్ ఘర్షణలతో ఇరు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ఈ నేపథ్యంలో సరిహద్దు సమస్యల పరిష్కారం కోసం సైనిక, దౌత్య స్థాయిలో పలు దఫాలుగా చర్చలు కొనసాగుతున్నాయి. చైనా అధ్యక్షుడి పర్యటనకు ముందు ఇరు దేశాల మధ్య దౌత్య చర్చలు మరింత వేగం పుంజుకునే అవకాశం ఉందని సమాచారం. ఈ మేరకు జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోబాల్ త్వరలో చైనాలో పర్యటించే అవకాశాలూ కనిపిస్తున్నాయి. అలాగే భారత్-చైనా సరిహద్దు వ్యవహారాలపై వర్కింగ్ మెకానిజం ఫర్ కన్సల్టేషన్ అండ్ కోఆర్డినేషన్(ఔవీజజ) సమావేశం కూడా జరగనున్నట్లు విశ్వసనీయ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ మేరకు సరిహద్దు వివాదంపై ప్రత్యేక ప్రతినిధుల మధ్య త్వరలో సమావేశం నిర్వహించే అవకాశముంది. సరిహద్దు సమస్యల పరిష్కారానికి కొత్త నిపుణుల బృందం, వర్కింగ్ గ్రూప్‌ను ఏర్పాటుచేయాలని ఇటీవల ఇరు దేశాలు అంగీకరించిన నేపథ్యంలో ఈ సమావేశం ప్రాధాన్యం సంతరిచుకుంది. జిన్‌పింగ్ భారత పర్యటన ఖరారైతే.. బ్రిక్స్ సదస్సు సందర్భంగా భారత్, చైనా నాయకుల మధ్య ద్వైపాక్షిక సమావేశం జరిగే అవకాశముంది. సరిహద్దు వివాదం, ప్రాంతీయ భద్రత, ద్వైపాక్షిక వాణిజ్యం, ఆర్థిక సహకారం వంటి కీలకాంశాలు చర్చకు రావచ్చు. అయితే.. జిన్‌పింగ్ భారత పర్యటనపై ఇప్పటివరకు ఇటు ఢిల్లీ గానీ, అటు బీజింగ్ గానీ ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటనా విడుదల చేయలేదు.

# బీజేపీకి షెహజాద్ పూనావాలా రాజీనామా



**న్యూఢిల్లీ, జులై 31: మీడియా టుడే**
భారతీయ జనతా పార్టీ జాతీయ అధికార ప్రతినిధి షెహజాద్ పూనావాలా పార్టీ వీడారు. తాజాగా, తన పదవికి రాజీనామా చేశారు. వ్యక్తిగత కారణాలతో షెహజాద్ బీజేపీని వీడినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. రాజీనామా నేపథ్యంలో ఆయన గురువారం తన ఎక్స్ ఖాతాలో బయో వివరాలు మార్చేశారు. 'జాతీయ అధికార ప్రతినిధి' హోదాను తొలగించారు. షెహజాద్ పూనావాలా బీజేపీ జాతీయ అధికార ప్రతినిధిగా చాలా యాక్టీవ్‌గా ఉండేవారు. బీజేపీ తరఫున తరచుగా టీవీ డిబేట్లలో పాల్గొనేవారు.

# హైడ్రా విశ్వసనీయతకు రాజ్యాంగబద్ధ పరిపాలన

## కోర్టు ఆదేశాల అమలు, సమాన న్యాయం అత్యంత అవసరం

### - న్యాయవాది వి. రవికృష్ణ




**బాపట్ల కృష్ణమోహన్,మీడియా టుడే,జూలై 31:** తెలంగాణలో చెరువులు, కుంటలు, ప్రభుత్వ భూములు, ప్రజా పార్కులు మరియు ఇతర ప్రజా ఆస్తులను రక్షించాలనే గొప్ప లక్ష్యంతో హైడ్రా న్ణ=ూూ ఏర్పాటు చేయబడిందని, ఆ లక్ష్యానికి ప్రతి చట్టాన్ని గౌరవించే పౌరుడు మద్దతు ఇవ్వాలని న్యాయవాది, సామాజిక కార్యకర్త వి. రవికృష్ణ పేర్కొన్నారు.ఇటీవల హైడ్రా వ్యవహారంపై గౌరవ తెలంగాణ హైకోర్టు చేసిన వ్యాఖ్యలు, ప్రస్తుత కమిషనర్ స్థానంలో మరో అనువైన అధికారిని నియమి ంచాలని చీఫ్ సెక్రటరీకి ఇచ్చిన ఆదేశాలు, అనంతరం హైడ్రా "సమాంతర ప్రభుత్వంలా పనిచ ేస్తుందా?" అనే ప్రశ్న లేవనెత్తడం వంటి పరిణామాలను ప్రభుత్వం అత్యంత గంభీరంగా పరిగణించాల్సిన అవసరం ఉందన్నారు.ప్రభుత్వానికి లేదా అధికారులకు ఏదైనా న్యాయస్థాన తీర్పుపై అభ్యంతరాలు ఉంటే, రాజ్యాంగం కల్పించిన చట్టబద్ధ మార్గం అప్పీల్ చేయడమే తప్ప, కోర్టు ఆదేశాలను అమలు చేయకుండా ఉండడం కాదని పేర్కొన్నారు.గత మూడు సంవత్స రాలుగా అమీన్పూర్, బీరంగూడ ప్రాంతాల్లోని పలు భారీ ఆక్రమణలపై తాను పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ, వాటిపై కూడా ఇతర ప్రాంతాల మాదిరిగానే పారదర్శకంగా, నిష్పాక్షికంగా, సమానంగా చర్యలు తీసుకోవాలని కోరారు.


**తాను ఫిర్యాదు చేసిన అంశాల్లో ముఖ్యంగా:**


(1) :శంభునికుంట చెరువు (సర్వే నం. 765)లో 22.12 ఎకరాల శికం భూమిలో సుమారు 14 ఎకరాల ఆక్రమణలు;(2) :ప్రభుత్వ సర్వే నం. 462లో మొత్తం 3 ఎకరాల్లో సుమారు 2 ఎకరాల ఆక్రమణలు;(3): సర్వే నం. 993లో 423.30 ఎకరాల్లో సుమారు 100 ఎకరాల ఆక్రమణలు;(4): సర్వే నం. 1000లో మొత్తం 3 ఎకరాల్లో సుమారు 2 ఎకరాల ఆక్రమణలు;(5): బండంకొమ్ము చెరువులో 17 ఎకరాల్లో సుమారు 10 ఎకరాల ఆక్రమణలు;(6): అమీన్పూర్ పెద్దచెరువు పూర్తి నీటిమట్టం ఖీూ మరియు బఫర్ జోన్ ప్రాంతాలకు సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయని తెలిపారు.ఈ అంశాలన్నింటిపైనా చట్టప్రకారం సమగ్ర విచారణ జరిపి, ఎవరైనా సరే ఒకే ప్రమాణంతో చర్యలు తీసుకోవాలని కోరారు.హైడ్రా నాయకత్వంపై మాట్లాడుతూ, ఇది ఐపిఎస్ IPS అధికారులపై వివర్శ కాదని స్పష్టం చేశారు. ఐపిఎస్ ఖూూ అధికారులు నేర పరిశోధన, శాంతిభద్రతల పరిరక్షణలో అత్యున్నత నైపుణ్యం కలిగిన వారేనని, అయితే హైడ్రా ప్రధాన బాధ్యతలు రెవెన్యూ పరిపాలన, భూ రికార్డులు, సర్వేలు, సాగునీటి చట్టాలు, పౌూూూ, మున్సిపల్ మరియు పట్టణాభివృద్ధి చట్టాలు, వివిధ శాఖల సమన్వయం వంటి అంశాలకు సంబంధించినవని తెలిపారు.అందువల్ల హైడ్రా కు సీనియర్ ఐఏఎస్ ఖూూ అధికారిని నియమించాలని ప్రభుత్వం పరిశీలిస్తే సంస్థ మరింత సమర్థవంతంగా పనిచేసే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. అదేవిధంగా కోర్టు ఆదేశాలను సమర్థవం తంగా అమలు చేయడానికి, అనవసర న్యాయ వివాదాల ను నివారించడానికి బలమైన న్యాయ బృందాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు."ప్రభుత్వం ప్రకటించినట్లుగా ఏ ఆక్రమణదారునినీ వదిలిపెట్ట కూడదు. అదే సమయంలో చిన్నా, పెద్దా, ప్రభావశీలులా, సాధారణ ప్రజలా అనే తేడా లేకుండా చట్టాన్ని సమానంగా అమలు చేయాలి. అదే ప్రజాస్వామ్యంలో చట్ట పరిపాల నకు నిజమైన నిదర్శనం" అని వి. రవికృష్ణ పేర్కొన్నారు. ఈ విజ్ఞప్తి తాను పూర్తిగా ప్రజా ప్రయోజన దృష్ట్యా, ప్రభుత్వం, న్యాయవ్యవస్థ మరియు ప్రభుత్వ అధికారుల పట్ల పూర్తి గౌరవంతో చేస్తున్నానని తెలిపారు.వి. రవికృష్ణ న్యాయవాది & సామాజిక కార్యకర్త

# లాల్‌దర్వాజా శ్రీ సింహవాహిని మహంకాళి ఆలయంలో

## శిఖర పూజ, ధ్వజారోహణ.. పాల్గొన్న నగర సీపీ వీసీ సజ్జనర్

**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, జూలై 31:** లాల్ దర్వాజా శ్రీ సింహవాహిని మహంకాళి దేవాలయంలో ఆషాఢ మాస బోనాల ఉత్సవాల సందర్భంగా శుక్రవారం నిర్వహించిన శిఖర పూజ, ధ్వజారోహణ కార్యక్రమాల్లో హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్, ఐపీఎస్ పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణంలో అమ్మవారికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఏటా బోనాల సందర్భంగా హైదరాబాద్ సీపీని ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ఆహ్వానించడం ఆనవాయితీగా వస్తోంది. నగర సీపీ సజ్జనర్ మాట్లాడుతూ లాల్‌దర్వాజా ఆలయ ఘనమైన చరిత్రను గుర్తు చేస్తూ.. గత 120 సంవత్సరాలుగా ఆషాఢ మాసంలో బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం సంప్రదాయంగా వస్తోందని వివరించారు. ఇప్పటికే గోల్కొండ, బల్కంపేట బోనాల ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో పూర్తయ్యాయని ఆయన తెలిపారు. లాల్‌దర్వాజా బోనాలను కూడా అదే రీతిలో విజయవంతం చేసేందుకు జీహెచ్ఎంసీ, వాటర్ వర్క్స్, విద్యుత్, ఆర్అండ్ బి తదితర శాఖలతో ఇప్పటికే సమన్వయ సమావేశాలు నిర్వహించామన్నారు. సౌత్ జోన్ పోలీసుల ఆధ్వర్యంలో అదనపు బలగాలతో భద్రతను పటిష్ట బందోబస్తు చేపట్టారు. ...ఏర్పాట్లు చేస్తున్నామని.. దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశారు. 2 వేల మంది సిబ్బందితో బందోబస్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఈవ్‌టీజింగ్, చైన్ స్నాచింగ్‌లు, జేబు దొంగతనాలు జరగకుండా క్రైమ్ విభాగం, 'షీ టీమ్స్' ద్వారా 24 గంటలూ ప్రత్యేక నిఘా ఉంచుతున్నామని వివరించారు. బోనాల ఉత్సవాలు ప్రశాంతంగా, సంతోషకరమైన వాతావరణంలో జరిగేలా భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు పోలీస్ శాఖకు సంపూర్ణ సహకారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమాల్లో అదనపు సీపీ సౌత్ రేంజ్ తఫ్సీర్ ఇక్బాల్, ఐపీఎస్, చార్మినార్ జోన్ డీసీపీ ఖరే కిరణ్ ప్రభాకర్, ఐపీఎస్,





జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ సత్యనారాయణ, ఎండో మెంట్ అసిస్టెంట్ కమిషనర్, ఫెస్టివల్ చీఫ్ ఆఫీసర్ ఈ.శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలకు ముందస్తు వ్యూహం

## విగ్రహ తయారీదారులతో నగర సీపీ సజ్జనర్ సమన్వయ సమీక్షా సమావేశం



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, జూలై 31:** రాబోయే గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా, సురక్షితంగా, పర్యావరణహితంగా నిర్వహించేందుకు హైదరాబాద్ సిటీ పోలీస్ విభాగం ముందస్తు సన్నద్ధతను వేగవంతం చేసింది. ఇప్పటికే భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులతో భేటీ అయిన ఉన్నతాధికారులు.. తాజాగా విగ్రహ తయారీదారులతో సమన్వయ సమీక్ష నిర్వహించారు. బంజారాహిల్స్‌లోని టీజీఐసీసీసీ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో గురువారం నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్, ఐపీఎస్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా నగర సీపీ సజ్జనర్ మాట్లాడుతూ... విగ్రహాల ప్రతిష్ఠాపన నుంచి శోభాయాత్ర, నిమజ్జనం వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు భద్రతా చర్యలు తీసుకోవడం అత్యంత ఆవశ్యకమని స్పష్టం చేశారు. గత ఏడాది నగర కమిషనరేట్ పరిధిలో దాదాపు 23 వేల విగ్రహాలను ప్రతిష్ఠించారని, అయితే రవాణా సమయంలో నాలుగు ప్రమాదాలు చోటుచేసుకున్నాయని గుర్తుచేసిన ఆయన, ఈసారి అటువంటి పొరపాట్లకు తావులేకుండా తయారీ దశ నుంచే పక్కా భద్రతా నిబంధనలు పాటించాలని సూచించారు. భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులతో చర్చించిన మేరకు విగ్రహాల గరిష్ఠ ఎత్తును 16 అడుగులకే పరిమితం చేయాలన్నారు.కళాకారులు సామాజిక బాధ్యతతో మట్టి విగ్రహాల వాడకాన్ని ప్రోత్సహించాలని, భక్తులు కూడా సులభంగా నిమజ్జనమయ్యే చిన్న విగ్రహాల వైపు మొగ్గు చూపేలా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. విగ్రహాల తయారీ వర్క్‌షాప్‌లలో ఎలాంటి అగ్నిప్రమాదాలు జరగకుండా ఫైర్ సేఫ్టీ చర్యలు చేపడుతూ, విద్యుత్ వైరింగ్ సురక్షితంగా ఉండేలా చూసుకోవాలని, ఆవరణలను ప్రమాదకర రసాయనాలు లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. తయారీదారులకు అవసరమైన మౌలిక వసతులను వివిధ ప్రభుత్వ విభాగాల సమన్వయంతో కల్పించేలా సిటీ పోలీస్ విభాగం చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ట్రాఫిక్ నియంత్రణ, సురక్షిత రవాణాపై దిశానిర్దేశం చేస్తూ ధూల్‌పేట్, జల్ పల్లి, మైలార్‌దేవ్‌పల్లి వంటి ప్రధాన కేంద్రాల నుంచి విగ్రహాలను నగరంలోకి సురక్షితంగా తరలించేందుకు ప్రత్యేక ఎంట్రీ, ఎగ్జిట్ మార్గాలను కేటాయిస్తున్నట్లు తెలిపారు. రద్దీ సమయాల్లో భారీ విగ్రహాల రవాణాను పూర్తిగా నివారించాలని, స్థానిక ట్రాఫిక్ పోలీసులకు ముందస్తు సమాచారం ఇచ్చి క్లియరెన్స్ పొందాలని కోరారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు రవాణా ఏర్పాట్లను ముందస్తుగా పర్యవేక్షించేందుకు వీలుగా విగ్రహాల కొనుగోలుకు సంబంధించి తయారీదారులు ఎప్పటికప్పుడు తమ బుకింగ్ వివరాలను స్థానిక లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ పోలీస్ అధికారులకు తెలియజేయాలని సూచించారు. అదేవిధంగా, విగ్రహాలను ఆయా మండపాలకు తరలించే ఆగమనం సమయం, మార్గాల గురించిన ముందస్తు సమాచారాన్ని కచ్చితంగా అందించాలని స్పష్టం చేశారు. అతిపెద్ద విగ్రహాలను తరలించే సమయంలో ఓవర్ హెడ్ విద్యుత్ తీగలు, ఫ్లైఓవర్లు, మెట్రో నిర్మాణాలకు ఎటువంటి ఆటంకం కలగకుండా పోలీసులతో ముందస్తు రవాణా ప్రణాళికను సిద్ధం చేసుకోవాలన్నారు. విగ్రహాల లోడింగ్, అన్‌లోడింగ్ కోసం ఉపయోగించే క్రేన్లు, రవాణా వాహనాలు కచ్చితంగా సర్టిఫైడ్ అయి ఉండి, అనుభవజ్ఞులైన నిపుణుల ద్వారా మాత్రమే నిర్వహించబడాలని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చట్టప్రకారం చర్యలుంటాయన్నారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు సీపీ (శాంతిభద్రతలు) తఫ్సీర్ ఇక్బాల్, ఐపీఎస్, జాయింట్ సీపీ (ట్రాఫిక్) జోయల్ డేవిస్, ఐపీఎస్, ట్రాఫిక్ డీసీపీలు శ్రీమతి కాజల్ సింగ్, రాహుల్ హెగ్డే, గోల్కొండ జోన్ డీసీపీ శ్రీ జి. రాఘవేందర్ రెడ్డి, శంషాబాద్ జోన్ డీసీపీ బి. రాజేష్‌లతో పాటు పలువురు అదనపు డీసీపీలు, ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, పోలీస్ అధికారులు, విగ్రహ తయారీదారులు పాల్గొన్నారు

# జిల్లెలగూడలో రేపు కాంగ్రెస్ నేత జి. చిన్నారెడ్డి పర్యటన

**బోనాల చెక్కుల పంపిణీతో పాటు SIR పై అవగాహన కార్యక్రమం**

**ఆగస్టు 3తో ఓటర్ల సమగ్ర ప్రత్యేక సవరణ ముగింపు -- KLR**

**బాలాపూర్ (మీడియాటుడే రిపోర్టర్ ), జూలై 31** మహేశ్వరం నియోజకవర్గంలోని GHMC జిల్లెలగూడ డివిజన్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి. చిన్నారెడ్డి శనివారం పర్యటించనున్నట్లు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి (KLR) తెలిపారు.బోనాల ఉత్సవాల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రాధాన్యం ఇస్తూ దేవాదాయ, ధర్మాదాయ శాఖ ద్వారా ఆలయాలకు నిధులు మంజూరు చేస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ నిధులకు సంబంధించిన చెక్కులను జి. చిన్నారెడ్డి చేతుల మీదుగా ఆలయ కమిటీలకు అందజేయనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా KLR మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు పరిచయం చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం బోనాల పండుగను అత్యంత ఘనంగా నిర్వహిస్తోందన్నారు.అదేవిధంగా, ఓటర్ల సమగ్ర ప్రత్యేక సవరణ (SIR) కార్యక్రమం ఆగస్టు 3తో ముగియనున్నందున, ఎన్యూమరేషన్ ఫారమ్‌లు (E.F.) నింపిన ఓటర్లు వెంటనే సంబంధిత బీఎల్ఓలకు అందజేయాలని కోరారు. ప్రతి బూత్‌లో కాంగ్రెస్ BLAలు ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు అవగాహన కల్పిస్తూ ఫారమ్‌ సేకరణ, ఆన్‌లైన్ నమోదు, మరణించిన ఓటర్ల వివరాలు, ఇతర ప్రాంతాలకు మారిన ఓటర్ల మ్యాపింగ్ వంటి ప్రక్రియలను వేగవంతంగా పూర్తి చేస్తున్నారని



తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గంలోని 542 బూత్‌లలో పనిచేస్తున్న కాంగ్రెస్ BLAలు మరింత చురుకుగా వ్యవహరించి, ప్రతి బూత్‌లో కనీసం 5 నుంచి 10 మంది కొత్త అర్హులైన ఓటర్ల పేర్లను నమోదు చేయించేలా కృషి చేయాలని లక్ష్మారెడ్డి సూచించారు.అంతేకాకుండా, గత బీఆర్ఎస్ పాలనలో నమోదైనట్లు ఆరోపిస్తున్న దొంగ ఓట్లను పూర్తిగా తొలగించేలా ఎన్నికల అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# సామిడి గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును, కిచన్నగారి లక్ష్మా రెడ్డిని కలిసిన బీఎల్ఏలు




**బాలాపూర్ (మీడియాటుడే రిపోర్టర్ ), జూలై 31 న్యూస్** తెలంగాణ రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, పరిశ్రమలు, వాణిజ్యం, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును, మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి కిచెన్నగారి లక్ష్మా రెడ్డి (KLR)లని టీపీసీసీ తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యుడు సామిడి గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రశాంతి హిల్స్ డివిజన్–58కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, బూత్ లెవల్ ఏజెంట్లు (BLA\T) మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎస్ఐఆర్ (SIR) కార్యక్రమం పురోగతి, నియోజకవర్గంలోని స్థానిక సమస్యలు, ప్రజలకు సంబంధించిన పలు అంశాలపై మంత్రికి వివరించారు. నాయకులు ప్రస్తావించిన సమస్యలను మంత్రి శ్రీధర్ బాబు శ్రద్ధగా విని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అలాగే మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి కిచన్నగారి లక్ష్మా రెడ్డి నాయకత్వంలో స్థానిక సమస్యలన్నింటినీ దశలవారీగా పరిష్కరిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు దేపా భాస్కర్ రెడ్డి, ఎలిమినేటి అమరేందర్ రెడ్డి తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# గీతంలో ఘనంగా అచీవర్స్ డే వేడుకలు

## విజేతలకు నియామక పత్రాల అందజేత




**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, జూలై 31 :** హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, ప్రాంగణ నియామకాలు, ఉన్నత విద్యలో విద్యార్థులు సాధించిన అద్భుతమైన విజయాలను గుర్తిస్తు, శుక్రవారం అచీవర్స్ డే 2026ను ఎంతో ఉత్సాహంగా జరుపుకుంది. వృత్తి మార్గదర్శక కేంద్రం (కెరీర్ గైడెన్స్ సెంటర్ -- సీజీసీ) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం, విద్యా నైపుణ్యం, పరిశ్రమకు సన్నద్ధత, విద్యార్థుల సంపూర్ణ అభివృద్ధి పట్ల విశ్వవిద్యాలయానికి ఉన్న బలమైన నిబద్ధతను ప్రతిబింబించింది. ఈ సందర్భంగా, 2026లో గ్రాడ్యుయేట్ అయ్యే బ్యాచ్ కు సంబంధించిన ప్రాంగణ నియామక ఫలితాలను గీతం ప్రకటించింది. జూలై 2026 నాటికి, ప్రాంగణ నియామకాలను ఎంచుకున్న 1,347 మంది విద్యార్థులలో 771 మంది (60 శాతం) ప్లేస్ మెంట్లు సాధించారు. విశ్వవిద్యాలయంలోని ఏడు స్కూళ్లలో 324 ప్రముఖ నియామక సంస్థల ద్వారా వెయ్యికి పైగా ఉద్యోగ ఆఫర్లు అందించారు. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ (జీఎస్బీ) 97.5 శాతం ఓవరాల్ ప్లేస్ మెంట్ రేటుతో అగ్రగామిగా నిలిచింది. ఇది అండర్ గ్రాడ్యుయేట్ స్థాయిలో వంద శాతం, పోస్టు గ్రాడ్యుయేట్ స్థాయిలో 95.8 శాతం ప్లేస్ మెంట్లను సాధించింది. గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ (జీఎస్ఏ) కూడా వంద శాతం ప్లేస్ మెంట్లను నమోదు చేసింది. స్కూల్ ఆఫ్ బిజినెస్ విద్యార్థులు 6.94 లక్షల వార్షిక ప్యాకేజీతో అత్యధిక సగటును సాధించగా, గీతం స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ 544 ఉద్యోగ ఆఫర్లతో, 443 మంది విద్యార్థుల ప్రాంగణ నియామకాలతో అగ్రస్థానంలో నిలిచింది. ఈ సీజన్ లో అత్యధికంగా 16 లక్షల రూపాయల వార్షిక జీతం ప్యాకేజీని గీతం విద్యార్థులు సాధించారు. ఈ కార్యక్రమానికి మీడియాట్యూస్ ఏసీ డైరెక్టర్ అండ్ చీఫ్ ఆపరేషన్స్ లీడర్ (టాక్) జీ.టీ. కృష్ణ చైతన్య, టీసీఎస్ (ప్రాంతీయ అధిపతి (అకడమిక్ అలయన్సెస్) రిచర్డ్ కింగ్ గౌరవ అతిథులుగా హాజరయ్యారు. సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ, నిరంతర అభ్యాసం, అవిష్కరణ, వృత్తిపరమైన నైపుణ్యాన్ని అలవర్చుకోవాలని విద్యార్థులను వారు ప్రోత్సహించారు. విజేతలకు కెరీర్ ఫుల్ ఫిల్ మెంట్ సర్టిఫికెట్లను అందజేశారు. తొలుత, స్వాగతోపన్యాసంలో గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డి.ఎస్. రావు మాట్లాడుతూ, "గీతం విద్యా ప్రమాణాలు, కెరీర్-సిద్ధత కార్యక్రమాలపై పరిశ్రమకు ఉన్న నిరంతర విశ్వాసాన్ని ఈ ఏడాది ప్లేస్ మెంట్ సీజన్ ప్రతిబింబిస్తోంది. వెయ్యికి పైగా ఉద్యోగ ఆఫర్లు, 16 లక్షల రూపాయల వార్షిక ప్యాకేజీతో, మా విద్యార్థులు పోటీతో కూడిన ప్రపంచ ఉద్యోగ మార్కెట్ లో రాణించగల తమ సామర్థ్యాన్ని మరోసారి ప్రదర్శించారు. పరిశ్రమ భాగస్వామ్యాలను బలోపేతం చేయడానికి, మా విద్యార్థులకు మరిన్ని కెరీర్ అవకాశాలను కల్పించడానికి మేము కట్టుబడి ఉన్నాం" అని అన్నారు. విజేతలైన జి.సృజన్ (సీఎస్ఈ), డి.వీణాశ్రీ (సీఎస్ఈ-ఏఐఎంఎల్), ఇ.జె.సంఘమిత్ర (ఈఈసీఈ), నిహారిక నోముల (ఎంబీఏ), పమిశెట్టి ప్రేమ్ కుమార్ (ఎమ్మెస్సీ డేటా సైన్స్) తమ ప్లేస్ మెంట్ అనుభవాలను, విజయ గాథలను పంచుకున్నారు. తల్లిదండ్రుల తరఫున జి.సృజన్ తండ్రి ఎన్.వి. శ్రీనివాస్ స్వరూప్, విశ్వవిద్యాలయ విద్యా వ్యవస్థను, కెరీర్ మార్గదర్శకత్వాన్ని ప్రశంసించారు. ఈ కార్యక్రమానికి తల్లిదండ్రులు, అధ్యాపక సభ్యులు, విభాగాధిపతులు, విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులు తదితరులు హాజరయ్యారు. వీరితో డాక్టర్ రమేష్ వడ్డి, ప్రొఫెసర్ జి.శివకుమార్, డాక్టర్ దివ్య కీర్తి గుప్తా, డాక్టర్ మోతహార్ రెజా, డాక్టర్ బందన్ కుమార్ మిశ్రా, డాక్టర్ శామ్యూల్ థరు, కెరీర్ గైడెన్స్ సెంటర్ సీనియర్ డైరెక్టర్ డాక్టర్ ఎడ్విన్ ఆంథోనీ, డైరెక్టర్ డాక్టర్ కె.మమత కూడా ఉన్నారు.

# బాలాపూర్ మండల TUWJ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



**బాలాపూర్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 31 న్యూస్** రంగారెడ్డి జిల్లా బాలాపూర్ మండల తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే) నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. మండల అధ్యక్షుడిగా కె. మహిపాల్ రెడ్డి (ఈనాడు), ప్రధాన కార్యదర్శిగా ఎస్. జయంత్ (నవ తెలంగాణ), కోశాధికారిగా పి. శ్రావణ్ (సాక్షి) ఎన్నికయ్యారు.అదేవిధంగా ఉపాధ్యక్షులు, సంయుక్త కార్యదర్శులు, సలహాదారులు సహా నూతన కార్యవర్గ సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల జర్నలిస్టు సంఘ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీకి పలువురు సీనియర్ జర్నలిస్టులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు శుభాకాంక్షలు తెలియజేస్తూ, జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, వృత్తి అభివృద్ధి కోసం సమిష్టిగా కృషి చేసి సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు.

## డాక్టర్స్ కాలనీ డివిజన్‌లో SIR కార్యక్రమంపై BLAల సమావేశం



**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 31 న్యూస్,**
మహేశ్వరం నియోజకవర్గం డాక్టర్స్ కాలనీ డివిజన్‌లో కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (SIR) కార్యక్రమంలో భాగంగా ఞూూ= గార్డెన్స్‌లో బూత్ లెవెల్ ఏజెంట్స్ (BLA) సమావేశాన్ని డివిజన్ అధ్యక్షులు నల్లెంకి ధన్‌రాజ్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి డివిజన్ ూ×= ఇంచార్జి నవారు మల్లా రెడ్డి, KLR గారి పి.ఏ రవీందర్, అలాగే డివిజన్‌కు చెందిన బూత్ లెవెల్ ఏజెంట్లు (దీూాలు) పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ూ×= కార్యక్రమాన్ని సమర్థవంతంగా, విజయవంతంగా నిర్వహించి, అర్హులైన ప్రతి ఓటరిని ఓటరు జాబితాలో నమోదు చేసేలా కృషి చేయాలని దీూాలకు పలు సూచనలు చేశారు. ప్రతి బూత్ పరిధిలో సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సమావేశంలో పిలుపునిచ్చారు.

## బాసర ట్రిపుల్ ఐటీ లో సీటు సాధించిన మంథని విద్యార్థి సిరాజ్

**మంథని, జూలై 31 (మీడియా టుడే):**



మంథని పట్టణంలోని కృష్ణవేణి హై స్కూల్ విద్యార్థి సిరాజ్ హుస్సేన్ స్పోర్ట్స్ కోటాలో ప్రతిష్టాత్మక బాసర ట్రిబుల్ ఐటీ లో సీటు సాధించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచాడు. విద్యతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరిచిన సిరాజ్ హుస్సేన్ కు ఈ అరుదైన అవకాశాన్ని అందిపుచ్చుకోవడం అభినందనీయమని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్,ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఆయనను అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో కూడా రాణించి ఉన్నత అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించింది. సిరాజ్ హుస్సేన్ విజయం ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

## మహేశ్వరం నియోజకవర్గం ప్రశాంతిహిల్స్ డివిజన్‌లో బూత్‌వారీగా BLAలతో సమావేశాలు





**బాలాపూర్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 31 న్యూస్,**
మహేశ్వరం నియోజకవర్గంలోని లి+ఌవీజ ప్రశాంతిహిల్స్ డివిజన్‌లో బూత్‌వారీగా బూత్ లెవెల్ ఏజెంట్లు (దీూాలు)లను కలిసి ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (SIR) కార్యక్రమంపైఅవగాహనకల్పించారు. ఈ కార్యక్రమంలో ఞూజఞ ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి, కిచ్చన్నగారి లక్ష్మా రెడ్డి (KLR) ఆదేశాల మేరకు, ఖూ= వ్యక్తిగత సహాయకులు (PA) రవీందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ూ×=) ప్రక్రియకు ఆగస్టు 3 చివరి తేదీ కావడంతో, అర్హులైన ప్రతి ఓటరిని నమోదు చేయడం, అవసరమైన దరఖాస్తులు, సవరణలు, మార్పులు వేగవంతంగా పూర్తి చేయాలని దీూాలకు సూచించారు. గడువు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రతి బూత్‌లో సమన్వయంతో పనిచేసి ప్రక్రియను విజయవంతం చేయాలని కోరారు.

## పట్టణ ప్రజల సమస్యలను పరిష్కరించండి"




**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 31**
మెదక్ మున్సిపల్ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలని తెలంగాణ రక్షణ సేన (౧=ూ) మెదక్ నియోజకవర్గ ఇన్‌చార్జి అజయ్ డిమాండ్ చేశారు.

**వారి ప్రధాన డిమాండ్లు:**
పట్టణంలో డ్రైనేజీ సమస్యలను వెంటనే పరిష్కరించాలివర్షాకాలంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా శాశ్వత చర్యలు చేపట్టాలి. వీధి దీపాలు పనిచేయని ప్రాంతాల్లో వెంటనే మరమ్మతులు చేయాలితాగునీటి సమస్యను పరిష్కరించాలి. దెబ్బతిన్న రహదారులు, కాలనీల్లోని అంతర్గత రోడ్లను మరమ్మతు చేయాలిపట్టణంలోని బస్తీల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి. పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు మున్సిపల్ అధికారులు బాధ్యతగా పనిచేయాలి. అజయ్ మాట్లాడుతూ, ప్రజలకు ఇబ్బందులు కలిగించే సమస్యలను అధికారులు నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే పరిష్కరించాలని, లేనిపక్షంలో పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గద్వాల మున్సిపాలిటీలో బీఆర్ఎస్ కౌన్సిలర్ల డిసెంట్



**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (జూలై 31)**
గద్వాల పురపాలికలోని మున్సిపల్ సాధారణ సమావేశంలో బీఆర్ఎస్ కౌన్సిలర్ల అసమ్మతి నిరసన తెలిపారు 3, 6, 7, 9, 11, 15, 18, 19, 22 అంశాలపై డిసెంట్ ప్రకటించిన కౌన్సిలర్లు చైర్‌పర్సన్‌కు ప్రత్యేక లేఖ అందజేసి అభ్యంతరాల నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ అంశాలపై జిల్లా కలెక్టర్ ని కలవనున్నట్లు ప్రకటించిన మున్సిపల్ భీఆర్ఎస్ కౌన్సిలర్లలు.

# “వన్ డే -- వన్ వార్డ్” కార్యక్రమం విజయవంతం

### ప్రజా సమస్యలపై అధికారులతో సమీక్ష సమావేశం - సమావేశంలో పాల్గొన్న ప్రముఖ నాయకులు



**శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ జూలై 31:**
కొండాపూర్ డివిజన్ పరిధిలోని మస్తాన్ నగర్ కాలనీలో నిర్వహించిన “వన్ డే -- వన్ వార్డ్” కార్యక్రమం ప్రజా సమస్యల పరిష్కారానికి వేదికగా నిలిచింది. ఈ కార్యక్రమంలో భాగంగా కాలనీలో నెలకొన్న పలు సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల కల్పన, పారిశుధ్యం, డ్రైనేజీ, రోడ్లు, వీధి దీపాలు, తాగునీటి సరఫరా, పార్కుల అభివృద్ధి తదితర అంశాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశానికి పిఎసి చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ , కొండాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్ , గౌరవ సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఐఏఎస్ అధికారి జి. సృజన , జోనల్ కమిషనర్ మయాంక్ సింగ్ , డిప్యూటీ కమిషనర్ బాలకృష్ణ సీఎంసీ పరిధిలోని పలు విభాగాల అధికారులు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. సమావేశంలో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి కాలనీలో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం లేకుండా, నిర్ణీత గడువులో పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం సీనియర్ నాయకులు ఎర్రగుండ్ల శ్రీనివాస్ యాదవ్, మల్లెల శ్రావణ్ యాదవ్, మల్లెల రాజు , మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఎన్నుమరేషన్ పత్రాలను పూరించి ఇస్తేనే ఎలక్ట్రోరోల్లో ఓటరుగా నమోదు

### డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలి - జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (జూలై 31)**
అర్హులైన ప్రతి ఒక్కరూ ఎన్నుమరేషన్ పత్రాలను పూరించి ఇస్తేనే ఎలక్ట్రోరోల్లో ఓటరుగా నమోదు కాబడతారని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గద్వాల పట్టణంలోని 17వ వార్డు భీమ్ నగర్, రెవెన్యూ కాలనీలకు సంబంధించి, పోలింగ్ స్టేషన్ 256 పరిధిలో బూత్ లెవెల్ అధికారులు ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) లో భాగంగా మొదట నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సంబంధిత పిఎస్ పరిధిలో ఉన్న మొత్తం ఓటర్లు, ఎన్నుమరేషన్ ఫారాలు పంపిణీ, ఓటర్ల నుంచి తిరిగి తీసుకున్న పూరించిన ఫారాల సంఖ్య, డిజిటలైజేషన్ శాతం వివరాలను అడిగారు. ఆగస్టు మూడవ తేదీలోగా డిజిటలైజేషన్ పూర్తి కావాల్సి ఉన్నందున బిఎల్ఓలు ఇంకా ఫారాలు పూరించి ఇవ్వని ఓటర్లతో తిరిగి తీసుకోవాలన్నారు. మరణించిన, డబుల్ ఓట్లు కలిగిన, చిరునామా మారిన, వలస వెళ్లిన ఓటర్ల విషయంలో నిబంధనల ప్రకారం ముందుకెళ్లాలన్నారు. ఓటర్ల జాబితాలను ఎలాంటి తప్పులు లేకుండా పారదర్శకంగా రూపొందించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఈ సందర్భంగా జిల్లా



కలెక్టర్ పేర్కొన్నారు. ఈ పర్యటనలో గద్వాల తహసిల్దార్ హరికృష్ణ, ఉప తహసిల్దార్ అజిత్, సూపర్వైజర్ తిమ్మప్ప, బిఎల్ఓ సునీతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిజెపి ‘ప్రవాస్ యోజన’ కార్యక్రమం

### ముఖ్యఅతిథిగా భాజపా జిల్లా మాజీ అధ్యక్షులు :పాశం భాస్కర్



**మీడియా టుడే వలిగొండ జూలై : 31**
భారతీయ జనతా పార్టీ చేపట్టిన ‘ప్రవాస్ యోజన’ కార్యక్రమంలో భాగంగా వలిగొండ మండలంలో 2వ రోజు పర్యటన ఉత్సాహభరితంగా సాగింది. మండలంలోని వర్కట్ పల్లి, సంగెం శక్తి కేంద్రాల పరిధిలోని బూతులలో నాయకులు విస్తృతంగా పర్యటించారు. ?ఈ కార్యక్రమానికి వలిగొండ మండలానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడు పాశం భాస్కర్ హాజరయ్యారు. వివిధ క్షేత్రాల పరివార సమూహాలను కలిశారు. విశ్వహిందూ పరిషత్, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ పూర్వ ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశమై పలు విషయాలపై చర్చించారు. శక్తి కేంద్రాల పరిధిలోని బూతులలో పర్యటించి, అక్కడ జరుగుతున్న ‘సర్’ ప్రక్రియ సరళిని నేరుగా పరిశీలించారు. వర్కట్ పల్లి, సంగెం శక్తి కేంద్రాల పరిధిలో బిజెపి మండలాధ్యక్షుడు శ్రీ బోల్ల సుదర్శన్ అధ్యక్షతన మండల పదాధికారులు, ముఖ్య నాయకులతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ ?సమావేశంలో పాశం భాస్కర్ మాట్లాడుతూ “మండలంలో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి, ఎదుగుదలకు ప్రతి ఒక్క కార్యకర్త కంకణబద్ధులై శక్తివంచన లేకుండా పనిచేయాలి. రాబోయే రోజుల్లో తెలంగాణలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయం” అని ధీమా వ్యక్తం చేశారు. ?కార్యక్రమంలో ?పరివార్ క్షేత్ర ప్రతినిధులు: సుదర్శన్ రెడ్డి, శివానంద చార్యులు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి, మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి మందుల లక్ష్మి, బిజెపి జిల్లా నాయకులు రాచకొండ కృష్ణ, తానేష, నరసింహ ?జిల్లా కార్యవర్గ సభ్యులు: మైసోళ్ళ రామ నర్సు, రాస వెంకట్ ?బూత్ అధ్యక్షులు, బివిల్ ఎలు మండలోజు రాజేశ్వర ఆచారి, కుమారస్వామి, నాగరాజు?మండల పదాధికారులు: నాగరాజు, రంజిత్ రెడ్డి, అమరేందర్, రమేష్ మాజీ వార్డ్ మెంబర్ లోడే సుజాత లింగస్వామి గౌడ్, దయాకర్, వెంకటేశం, మహేష్, స్వామి, శ్రీనివాస్, ఎర్రగోని శ్రీనివాస్, కంది బాల్ రెడ్డి, సందీప్, ఇస్తారి తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### మండల వైద్యాధికారి డాక్టర్ శిరీష

**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 31**
భారీ వర్షాల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వెల్దుర్తి మండల వైద్యాధికారి డాక్టర్ శిరీష సూచించారు. శుక్రవారం మీడియాతో మాట్లాడిన ఆమె, గ్రామాల్లో పరిశుభ్రత పాటించడం ద్వారా డెంగ్యూ, మలేరియా, వైరల్ జ్వరాలు వంటి వ్యాధులను సమర్థవంతంగా నివారించవచ్చని తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, వీధులు, కాలువలు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం 14 సంవత్సరాల లోపు బాలికలకు హెచ్‌పీవీ (ూఎ) వ్యాక్సిన్ అందిస్తున్నందున, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ (సర్వైకల్ క్యాన్సర్) నివారణ కోసం అర్హులైన ప్రతి బాలిక ఈ టీకాను తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. దోమల వ్యాప్తిని అరికట్టేందుకు ఇళ్ల పరిసరాల్లో మురుగు నీరు లేదా వర్షపు నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, నీటి నిల్వలను తొలగించడం ద్వారా వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. సీజనల్ వ్యాధుల నివారణ కోసం గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ప్రతి శుక్రవారం నిర్వహించే “డ్రై డే ఫ్రైడే” కార్యక్రమం ద్వారా ప్రజలకు దోమల నివారణపై అవగాహన కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ప్రజల సహకారంతోనే సీజనల్ వ్యాధులను సమర్థవంతంగా



నియంత్రించవచ్చని, ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటిస్తూ ఆరోగ్య శాఖ సూచనలను అనుసరించాలని మండల వైద్యాధికారి డాక్టర్ శిరీష కోరారు.

# రాయిన్‌పల్లి ప్రాజెక్ట్ కెనాల్ కూలిపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యమే

### మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్‌రెడ్డి



**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 31:**
గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మెదక్ మండలం రాయిన్‌పల్లి ప్రాజెక్టు డిస్ట్రిబ్యూషన్ కెనాల్ కూలిపోవడంతో పాటు చెరువు కట్టకు భారీ గండి పడిన ఘటనను మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మా దేవేందర్‌రెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ నిర్లక్ష్యమే ఈ పరిస్థితికి కారణమని ఆమె తీవ్రస్థాయిలో విమర్శించారు. గత ఏడాది వరదల్లో దెబ్బతిన్న కాల్వలు, చెరువులు, రహదారులకు శాశ్వత మరమ్మతులు చేయకుండా తాత్కాలిక పనులతో సరిపెట్టడం వల్లే ప్రస్తుతం డిస్ట్రిబ్యూషన్ కెనాల్ పూర్తిగా కూలిపోయిందని ఆరోపించారు. కేవలం మూడు రోజుల వర్షాలకే కాల్వ కట్ట, చెరువు కట్ట దెబ్బతినడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. రాయిన్‌పల్లి ప్రాజెక్టు డిస్ట్రిబ్యూషన్ కెనాల్ ద్వారా సుమారు 2,500 ఎకరాలకు సాగునీరు అందడంతో పాటు ఏడు గ్రామాలకు ప్రత్యక్షంగా, మరో పది గ్రామాలకు పరోక్షంగా నీటి సరఫరా జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం కాల్వ దెబ్బతినడంతో రైతుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. రెండు నెలల క్రితమే రైతులతో కలిసి కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి మరమ్మతులు చేపట్టాలని కోరినా ప్రభుత్వం, ఇరిగేషన్ అధికారులు స్పందించలేదని విమర్శించారు. ప్రస్తుతం కెనాల్ పూర్తిగా కొట్టుకుపోవడంతో చెరువు కట్టకూ పెను ముప్పు ఏర్పడిందని, కామారెడ్డి జిల్లా దంతేపల్లి వైపు నుంచి వరద ప్రవాహం పెరిగితే పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్, ఇరిగేషన్ అధికారులు, స్థానిక ఎమ్మెల్యే వెంటనే స్పందించి శాశ్వత మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏడు గ్రామాల ప్రజలు, రైతులు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి ట్రాక్టర్లు, జేసీబీల సహాయంతో స్వయంగా కట్టను పూడ్చే కార్యక్రమం చేపడతామని మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్‌రెడ్డి హెచ్చరించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో మెదక్ మండల పార్టీ అధ్యక్షుడు ఎం. అంజ గౌడ్, మాజీ ఎంపీపీ కిష్టయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, న్యాయవాది జీవన్‌రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గంగ నరేందర్, మాజీ సర్పంచ్ నాగులు, జంగం వీరస్వామి, మున్సిపల్ కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు, పార్టీ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ ఎరువులు కొనవద్దు - రైతులకు వ్యవసాయ శాఖ హెచ్చరిక

## లైసెన్స్ పొందిన డీలర్ల వద్ద నుంచే ఎరువులు కొనుగోలు చేయాలని సూచన



**హైదరాబాద్, జూలై 31:**
రాష్ట్రంలోని రంగారెడ్డి, సూర్యాపేట, కరీంనగర్, నాగర్‌కర్నూల్, వికారాబాద్ జిల్లాల్లో నకిలీ లేదా నాణ్యతలేని ణూూ ఎరువుల విక్రయాలు వెలుగులోకి రావడంతో రైతులు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ వ్యవసాయ శాఖ సూచించింది. నకిలీ ఎరువులు కొనుగోలు చేసిన పలువురు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న నేపథ్యంలో వ్యవసాయ శాఖ ప్రత్యేక హెచ్చరికలు జారీ చేసింది. నకిలీ ఎరువుల తయారీ, నిల్వ, రవాణా, విక్రయాలకు పాల్పడిన వారిపై ఖీవతీఅశ్రీఅఓవతీ (జశీత్‌తీశీశ్రీ) ాతీఎవతీ, 1985, జుంంవత్‌ఖుశ్రీ జశీఎఎశీఎత్‌అవం ాచ్‌, 1955 తదితర చట్టాల కింద కేసులు నమోదు చేసి, నిందితులను అరెస్టు చేసినట్లు తెలిపింది. నకిలీ ఎరువుల నిల్వలను స్వాధీనం చేసుకొని చట్టపరమైన చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించింది. రైతులు తప్పనిసరిగా లైసెన్స్ పొందిన ఎరువుల డీలర్ల వద్ద నుంచే ఎరువులు కొనుగోలు చేయాలని, ప్రతి కొనుగోలుకు బిల్లు తీసుకొని భద్రపరచాలని సూచించింది. ఎరువు సంచిపై తయారీదారు పేరు, తయారీ తేదీ, గడువు తేదీ, వీ్రా, నికర బరువు వంటి వివరాలను పరిశీలించాలని పేర్కొంది. చిరిగిన, తెరిచిన లేదా అనుమానాస్పద సంచులను కొనరాదని, మార్కెట్ ధర కంటే చాలా తక్కువ ధరకు ఎరువులు విక్రయిస్తామని చెప్పే వారిని నమ్మవద్దని హెచ్చరించింది. అనుమానాస్పద ఎరువుల నిల్వలు, రవాణా లేదా విక్రయాలు గమనించిన వెంటనే వ్యవసాయ విస్తరణ అధికారి (ూజూూ), మండల వ్యవసాయ అధికారి (పీూూ), జిల్లా వ్యవసాయ అధికారి (ణూూ) లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరింది. జిల్లాల్లో టాస్క్‌ఫోర్స్ బృందాలు సరిహద్దు ప్రాంతాలు, గోదాములు, రవాణా మార్గాలు, అనుమానాస్పద విక్రయ కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు మరింత ముమ్మరం చేయనున్నట్లు తెలిపింది. జిల్లా వ్యవసాయ అధికారులు పోలీసు, రెవెన్యూ శాఖలతో సమన్వయం చేసుకొని సంయుక్త తనిఖీలు నిర్వహిం చాలని, నకిలీ ఎరువుల తయారీ, నిల్వ, విక్రయాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ ఆదేశించింది. ఈ సందర్భంగా వ్యవసాయ సంచాలకులు డా. బి. గోపి, ఐఏఎస్ మాట్లాడుతూ, "రైతులు తక్కువ ధరకు ఆశపడి అనధికారిక వ్యక్తుల వద్ద నుంచి ఎరువులు కొనుగోలు చేయవద్దు. లైసెన్స్ పొందిన డీలర్ల వద్ద నుంచే ఎరువులు కొనుగోలు చేసి తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలి. అప్రమత్తతే నకిలీ ఎరువుల నుంచి రైతులను రక్షిస్తుంది" అని పేర్కొన్నారు.

# ఉద్యమ యోధుడి మృతి తీరని లోటు

**- పెద్ది సుదర్శన్ రెడ్డి సేవలు చిరస్మరణీయం**

**మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్ రెడ్డి**



**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 31:**
తెలంగాణ ఉద్యమకారుడు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మృతి తెలంగాణ సమాజానికి తీరని లోటని మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన మృతిపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో పెద్ది సుదర్శన్ రెడ్డి పోషించిన పాత్ర చిరస్మరణీయమని ఆమె అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేసిన నాయకుడిగా ఆయన ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని కొనియాడారు. పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం బీఆర్ఎస్ పార్టీతో పాటు తెలంగాణ ప్రజలకు తీరని లోటని పేర్కొన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# పెద్ది సుదర్శన్ రెడ్డి మృతి

## తెలంగాణకు తీరని లోటు - కంఠరెడ్డి తిరుపతి రెడ్డి

**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 31**



తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, ఉద్యమ యోధుడు పెద్ది సుదర్శన్ రెడ్డి మృతి తెలంగాణ సమాజానికి, బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటని బీఆర్ఎస్ జిల్లా నాయకులు కంఠరెడ్డి తిరుపతి రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో పెద్ది సుదర్శన్ రెడ్డి చేసిన పోరాటం చిరస్మరణీయమని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాజకీయ జీవితాన్ని కొనసాగించిన నాయకుడిగా ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారని కొనియాడారు. ప్రజలతో మమేకమై ఉద్యమ స్ఫూర్తిని చివరి వరకు నిలబెట్టిన నాయకుడిని కోల్పోవడం బాధాకరమని పేర్కొన్నారు. పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఆయన ఆశయాలను కొనసాగించడమే నిజమైన నివాళి అవుతుందని కంఠరెడ్డి తిరుపతి రెడ్డి పేర్కొన్నారు.

# ఎల్‌నినో ప్రభావంపై అవగాహన కల్పించాలి

**రైతులను క్షేత్రస్థాయిలో వ్యవసాయ శాఖ అధికారులు కలవాలి - ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలి**

**తెలంగాణ జలసిరి కింద ప్రతి ప్రభుత్వ కార్యాలయం ఆవరణలో ఇంకుడు గుంతల కోసం ఏర్పాట్లు చేయాలి**

**ఇందిరమ్మ ఇండ్లు వేగంగా పూర్తి చేయించాలి -ఎల్ నినో ప్రభావం, ప్రత్యామ్నాయ పంటలు, తెలంగాణ జలసిరి పనులు, ఇందిరమ్మ ఇండ్ల పురోగతి పై టెలీ కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష**

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్**
**మీడియా టుడే , జూలై 31**
ఎల్ నినో ప్రభావంపై ప్రజలు, రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఎల్ నినో ప్రభావం, ప్రత్యామ్నాయ పంటలు , తెలంగాణ జలసిరి పనులు, ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై వ్యవసాయ, ఉద్యానవన, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ, హౌసింగ్ ఏఈలు, ఎంపీడీఓలతో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శుక్రవారం ఉదయం టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలోని అన్ని మండలాల వ్యవసాయ శాఖ అధికారులతో సాగు విస్తీర్ణం, ప్రస్తుతం ఏ ఏ పంటలు వేశారో ఆరా తీశారు. అన్ని మండలాల్లో భూగర్భ జలాల పరిస్థితిపై వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహనకల్పించాలని సూచించారు. పప్పు ధాన్యాలు, కూరగాయలు, ఆయిల్ పామ్, పండ్ల తోటలు సాగు చేసేలా ప్రోత్సహించాలని తెలిపారు. వాటికి కావలసిన అన్ని విత్తనాలు, మొక్కలు వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు సంయుక్తంగా అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. ప్రణాళిక ప్రకారం రైతులకు అవగాహన సమావేశాలు మరిన్ని నిర్వహించాలని స్పష్టం చేశారు.

**ప్రతి కార్యాలయంలో ఉండాలి**

ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో తెలంగాణ జలసిరి కింద జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, రెసిడెన్షియల్, ఇతర విద్యాలయాల్లో ఇంకుడు గుంతలు తప్పనిసరిగా ఉండాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఈ మేరకు ప్రతిపాదనలు సిద్ధం చేసి.. పనులు మొదలు పెట్టాలని సూచించారు. ప్రతి గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీ పరిధిలో అన్ని భవనాలు, ఇండ్లలో ఇంకుడు గుంతలు నిర్మించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నూతన భవనాల అనుమతిలో ఇంకుడు గుంతలు ఉంటేనే పర్మిషన్ ఇవ్వాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ, ప్రైవేటు బోర్ వెల్స్ రీచార్జ్ పనులు ముమ్మరంగా చేయించాలని తెలిపారు. భూ గర్భ జలాల లభ్యత, భవిష్యత్తు అవసరాలపై రైతులకు వ్యవసాయ, గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులు సంయుక్తంగా అవగాహన కల్పించి.. ప్రోత్సహించాలని సూచించారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా పంట కుంటలు (పామ్ పాండ్), ఊట కుంట (పర్కొలేషన్ ట్యాంక్) పూర్తి చేయాలని ఆదేశించారు. వాన నీటిని సంరక్షిస్తే భవిష్యత్ లో ఎంతో మేలు చేకూరుతుందని భూగర్భ జలాలు వృద్ధి చెందుతాయని తెలిపారు.

**లక్ష్యాలను సాధించేలా చర్యలు చేపట్టాలి**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని హౌసింగ్ అధికారులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లాలో మొదటి దశలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల ప్రస్తుత పరిస్థితి, ప్రారంభమైన నిర్మాణాలు, పూర్తయిన ఇండ్ల వివరాలను



మండలాల వారీగా అధికారులను అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు. రెండో దశలో ఇందిరమ్మ ఇళ్ల ప్రక్రియ, లబ్ధిదారుల ఎంపిక, అర్హత కలిగిన లబ్ధిదారుల వివరాలను ఆరా తీశారు. ఇండ్ల నిర్మాణాల కోసం లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం, నిర్మాణ సామగ్రి అందుబాటులో పెట్టడం తదితర అంశాలపై అవగాహన కల్పిస్తూ. సహకారం అందించాలని సూచించారు. ప్రతి ఇంటి నిర్మాణం వివరాలు ఆన్లైన్ లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. టెలీ కాన్ఫరెన్స్ లో హౌసింగ్ పీడీ వెంకట మాధవరావు, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా పంచాయతీ అధికారి జయశీల అధికారులు ఉన్నారు

# ప్రతి హోటల్ రోడ్డు భద్రతా కేంద్రంగా మారాలి

## మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు




**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 30**
రోడ్డు ప్రమాదాల నివారణలో జాతీయ రహదారుల వెంట ఉన్న ధాబాలు, హోటళ్లు, రెస్టారెంట్ల యాజమాన్యం కీలక భాగస్వాములు కావాలని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో హైవే వెంబడి ఉన్న హోటళ్లు, ధాబాలు, రెస్టారెంట్ల యాజమానులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే గోల్డెన్ అవర్‌లో స్పందించి 100, 112 లేదా 108కు సమాచారం అందించి క్షతగాత్రులను సమీప ఆసుపత్రికి తరలిస్తే అనేక ప్రాణాలను కాపాడవచ్చని ఎస్పీ తెలిపారు. హోటల్ సిబ్బందికి ప్రథమ చికిత్స (ఖీఱతీర ాఱం), సీపీఆర్ (జూ=)పై అవగాహన కల్పించి అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించేలా శిక్షణ ఇవ్వాలని సూచించారు. జిల్లాలో సుమారు 255 కిలోమీటర్ల మేర ఏడు జాతీయ రహదారులు ఉన్నాయని, ఈ మార్గాల్లో భారీ సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయని పేర్కొన్నారు. భారీ వాహనాల డ్రైవర్లు గంటల తరబడి విశ్రాంతి లేకుండా వాహనాలు నడపడం వల్ల అలసటతో ప్రమాదాలకు గురవుతున్నారని, అలసిపోయిన డ్రైవర్లను గుర్తించి కొంతసేపు విశ్రాంతి తీసుకునేలా హోటల్ యాజమాన్యం ప్రోత్సహించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం రాహత్ (ాావీ =ూనాూ) పథకం కింద రోడ్డు ప్రమాద బాధితులకు రూ. 1.5 లక్షల వరకు నగదు రహిత వైద్య చికిత్స అందుబాటులో ఉందని తెలిపారు. అలాగే గోల్డెన్ అవర్‌లో ప్రమాద బాధితులను ఆసుపత్రికి చేర్చి ప్రాణాలు కాపాడేందుకు సహకరించిన వారికి రాహ్‌వీర్ (ఝష్త్ర-ఎవవతీ) పథకం కింద రూ. 25 వేల నగదు ప్రోత్సాహకం అందజేస్తారని వివరించారు. ప్రమాద బాధితులకు సహాయం చేసిన వారిని గుడ్ సమారిటన్ మార్గదర్శకాల ప్రకారం చట్టపరంగా రక్షిస్తారని స్పష్టం చేశారు. హైవే వెంబడి ఉన్న ప్రతి హోటల్, ధాబాలో తగిన పార్కింగ్ సౌకర్యం కల్పించాలని, వాహనాలను క్రమపద్ధతిలో పార్కింగ్ చేయించేందుకు ప్రత్యేక సిబ్బందిని నియమించాలని ఎస్పీ సూచించారు. అలాగే ప్రతి హోటల్‌లో కనీసం నాలుగు సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి, అవి నిరంతరం పనిచేసేలా చూడాలని ఆదేశించారు. మహిళల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని, మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ కార్యకలాపాలు, అనుమానాస్పద వ్యక్తుల సంచారంపై అప్రమత్తంగా ఉండాలని హోటల్ యాజమాన్యానికి సూచించారు. అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. "ప్రతి హోటల్ ఒక రోడ్డు భద్రతా కేంద్రంగా మారాలి. అలసటతో ఉన్న డ్రైవర్లను విశ్రాంతి తీసుకునేలా ప్రోత్సహించడం, ప్రమాద బాధితులను గోల్డెన్ అవర్‌లో ఆసుపత్రికి తరలించడం, మహిళల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వడం, మాదకద్రవ్యాలు, అక్రమ కార్యకలాపాల నియంత్రణలో పోలీసులకు సహకరించడం ద్వారా అనేక విలువైన ప్రాణాలను కాపాడవచ్చు" అని ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, డీఎస్పీలు, ఎక్సైజ్ అధికారులు, ఏఎంవీఐ, సీఐలు మరియు జిల్లాలోని హైవే వెంబడి ఉన్న హోటళ్లు, ధాబాలు, రెస్టారెంట్ల యాజమానులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేయాలని ధర్నా

**-10 వేల కోట్లు విద్యార్థుల ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి**

**జీవో నెంబర్ 9 ఆర్ఆర్ యాక్ట్ ను రద్దు చేయాలి**

**-విద్యార్థుల స్కాలర్షిప్ల మీద రాజ్యసభ ఎంపీ ఆర్ కృష్ణన్న మీద చేసిన వ్యాఖ్యలు వెంటనే సీఎం రేవంత్ రెడ్డి వెనక్కి తీసుకోవాలి**

**-ప్రభుత్వ నాయకులు కమిషన్లు రావనే విద్యార్థుల స్కాలర్షిప్లు ఇవ్వట్లేదు**

**-పల్లగొర్ల మోదీరాందేవ్**



**మీడియా టుడే యాదాద్రి భువనగిరి జూలై 31**
:యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ కేంద్రంలోవిద్యార్థులకు రావలసిన 10వేల కోట్ల ఫీజు బకాయిలు విడుదల చేయాలని జీవో నెంబర్ 9 ను ఆర్ఆర్ యాక్ట్ రద్దు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలో చేసిన వ్యాఖ్యలు వెనక్కితీసుకోవాలని వేల మంది విద్యార్థులతో భువనగిరిలో మహా ధర్నా రోడ్లన్నీ విద్యార్థులతో నిండిపోయాయి వందలాది మంది పోలీసులు,విద్యార్థి నాయకులు బస్సుల పైకెక్కి నినాదాలు తదినంతరం శాంతియుతంగా ధర్నా ముగించారు, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్, మాట్లాడుతూ విద్యార్థులకు రావలసిన 10 వేలకోట్ల స్కాలర్షిప్ ఫీజు బకాయిలు ఇవ్వకుండా పేద విద్యార్థులను విద్యకు దూరం చేస్తుంది ఈ ప్రభుత్వం, విద్యార్థులకు వ్యతిరేకంగా తెచ్చిన జీవో నెంబర్ 9 ను ఆర్ఆర్ యాక్ట్ రద్దు చేయాలి,పూర్తి ఫీజులను ప్రభుత్వమే భరించాలి పాత పద్ధతిలోనే విద్యార్థులకు బకాయిలు చెల్లించాలి విద్యాశాఖ మంత్రిని నియమించి వెంటనే విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి విద్యార్థుల స్కాలర్షిప్ల మీద రాజ్యసభ ఎంపీ ఆర్ కృష్ణన్న మీద చేసిన వ్యాఖ్యలు సీఎం రేవంత్ రెడ్డి వెనక్కి తీసుకోవాలి మూసి సుందరీకరణ ఫోర్త్ సిటీకి లక్షల కోట్లు ఉంటాయి గాని విద్యార్థులకు ఇవ్వడానికి ప్రభుత్వం దగ్గర డబ్బులు ఉండయా, ప్రభుత్వం స్కాలర్షిప్లు ఇవ్వక విద్యార్థులు అయోమయానికి గురవుతున్నారు, కాలేజ్ యజమాన్యాలు ఫీజులు కడితేనే సర్టిఫికెట్లు ఇస్తామని విద్యార్థులను వేధిస్తున్న ఈ ప్రభుత్వానికి ఏమాత్రం పట్టించుకోవడం లేదు రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా సమస్యలను పూర్తిగా విస్మరించింది అన్నారు. ఇంజనీరింగ్ ఎంబీఏ ఎంసీఏ చదివే విద్యార్థులకు పూర్తి ఫీజు ప్రభుత్వమే భరించాలి సంక్షేమ హాస్టల్లకు సొంతభవనాలు నిర్మించాలి అప్లై చేసుకున్న ప్రతి ఒక్కరికి ఓవర్సీస్ స్కాలర్షిప్ ఇవ్వాలి మెస్ చార్జీలు పెంచాలి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో పెట్టిన విద్యార్థులకు 5 లక్షల భరోసా కార్డు ఇవ్వాలి 100 రోజుల్లోనే విద్యార్థుల సమస్యలు పరిష్కరిస్తామని అధికారంలోకి వచ్చాక విద్యార్థుల చావులపై పేలాలు ఏరుకుంటుంది ప్రభుత్వం 100 రోజుల్లో రాజీవ్ గాంధీ ఇంద్రగాంధీ విగ్రహాలు తప్ప రాష్ట్రంలో ఎలాంటి మార్పు లేదు హాస్టలకు సొంత భవనాలులేవు ఉన్న అద్దె కొంపలకు బెచ్చులూడి విద్యార్థులు చనిపోయే ప్రమాదం ఉన్న ఈ ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తుంది ఆర్ కృష్ణన్న కొట్లాడి విద్యార్థుల కోసం పూర్తి ఫీజులను ప్రభుత్వమే భరించే విధంగా పెట్టిస్తే ఆ జీవోను తుంగలోకి తొక్కి ఈ ప్రభుత్వం ట్రస్ట్ బ్యాంక్ పెడతామని బెదిరిస్తుంది ఇక ఊరుకునే ప్రసక్తే లేదు ఈ ప్రభుత్వం వెంటనే విద్యార్థుల ఫీజు బకాయిలను విడుదల చేయాలి పెంచిన ఫీజులన్నీ ప్రభుత్వమే భరించాలి ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయాలి విద్యారంగానికి నిధులు కేటాయించాలని లేనియెడల పెద్ద ఎత్తున ఎంపీ ఆర్ కృష్ణన్న ఆధ్వర్యంలో ధర్నాలు రాస్తారోకోలు బస్సులు దానాలు చేసి ప్రభుత్వని అట్టుడికిస్తామని హెచ్చరిస్తున్నాం. ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్,బీసీ సంఘం నాయకులు పల్లపు దుర్గయ్య, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సాయిలు,విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల అనిల్,చిల్లర యశ్వంత్,జినుకల జస్వంత్,అరుణ్,ప్రవీణ్,శివ,లవ్దే రామ్ చరణ్ నాయక్ లింగస్వామి, శ్రీకాంత్, హరీష్, దామోదర్, ప్రశాంత్, లోకేష్,మానస, సంతోష,శైలజ ,విగ్నేశ్వరిమౌనిక ,సాత్విక,తదితరులు పాల్గొన్నారు.

# కూరెల్ల రైతు వేదికలో ఎల్‌నినో ప్రభావం తట్టుకునే పంటలపై అవగాహన

**మీడియా టుడే, జూలై31/ఆలేరు ఆర్సీ:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం కూరెళ్ల గ్రామంలో శుక్రవారం రోజు రైతు వేదిక వద్ద ఎల్ నినో ప్రభావం ప్రభావాన్ని తట్టుకునే మెట్ట పంటలు కంది పెసర ఆముదం జొన్నలు సజ్జలు కూరగాయలు ఆయిల్ ఫామ్ మొదలగు ప్రత్యామ్నాయ పంటలను వేసుకోవాల్సిందిగా రైతులకు అవగాహన కలిపించి మెట్టపంటలు వేసుకోవాలని కోరడం జరిగింది. ఈ సమావేశానికి మండల హార్టికల్చర్ ఆఫీసర్ స్రవంతి, గ్రామ ఉప సర్పంచ్, పిఎసిఎస్ డైరెక్టర్,ప్రజా ప్రతినిధులు, ఏఈఓ క్రాంతి కుమార్,ఆయిల్ ఫామ్ ఫీల్డ్ ఆఫీసర్, రైతులు పాల్గొన్నారు.

# హరితహారం కార్యక్రమంలో భాగంగా పాలడుగు గ్రామంలో మొక్కల పంపిణీ

**రామాలయ ప్రాంగణంలో మొక్కల నాటిన సర్పంచ్ అంతటి భగవంతు**

**మీడియా టుడే, జూలై31/ఆలేరు ఆర్సీ:**



యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలం పాలడుగు గ్రామం తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన హరితహారం కార్యక్రమంలో భాగంగా పాలడుగు గ్రామంలో గ్రామ సర్పంచ్ అంతటి భగవంతు ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గ్రామంలోని శ్రీ రామాలయం ప్రాంగణంలో మొక్కలు నాటి పచ్చదనం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఏఈ శివకుమార్,గ్రామ కార్యదర్శి వంగూరు నరేష్, బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్, గ్రామ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# తుర్కపల్లి మండలంలోని ప్రభుత్వ విద్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ

## కలెక్టర్ అనురాగ్ జయంతి



**మీడియా టుడే, జూలై31/ఆలేరు ఆర్సీ:**
విద్యార్థుల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని , విద్యార్థులకు మంచి రుచి కరమై పోషకాహారం అందించాలని , నాణ్యమైన విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండలం రాంపూర్ తండాలోని ప్రభుత్వ కస్తూర్బా గాంధీ బాలికల కళాశాల (కేజీబీవీ), పీఎం శ్రీ మోడల్ స్కూల్ & కాలేజీ, మండల ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా కేజీబీవీని సందర్శించిన కలెక్టర్, పాఠశాలలో మొత్తం ఎంత మంది విద్యార్థుల ఉన్నారని , గత విద్యా సంవత్సరంతో పోలిస్తే ఈ ఏడాది అడ్మిషన్లు పెరిగాయా అనే వివరాలను అడిగి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ఎంత మంది ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్నరని, వారంతా క్రమం తప్పకుండా విధులకు హాజరవుతున్నారా అనే అంశాలపై ఆరా తీశారు. అనంతరం కలెక్టర్ కిచెన్, స్టోర్‌రూమ్‌లను పరిశీలించారు. వంటచేసే గది పరిశుభ్రంగా ఉంచాలన్నారు.కూరగాయలను పరిశీలించారు,తాజాగా ఉన్న కూరగాయలనే వాడాలన్నారు. గుడ్లు, వంటనూనె ప్యాకెట్ల గడువు తేదీలను పరిశీలించి, నాణ్యమైన ఆహార పదార్థాలనే వినియోగించాలని సూచించారు. కలెక్టర్ విద్యార్థులతో మాట్లడుతూ ప్రతి రోజు మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నారా, ఈ వారంలో చికెన్ పెట్టడం జరిగిందా అని,భోజనం రుచికరంగా ఉంటుందా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఆర్‌బీఎస్‌కే (=దీూఖ) బృందం ఈ విద్యా సంవత్సరంలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించిరా అని అడిగి తెలుసుకున్నారు.రక్తహీనతతో బాధపడుతున్న విద్యార్థినీల వివరాలను అడిగి తెలుసుకున్నారు.వారితో నేరుగా మాట్లాడి ఐరన్ అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. అటువంటి విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. తదుపరి పీఎం శ్రీ మోడల్ స్కూల్ & కాలేజీని సందర్శించిన కలెక్టర్, విద్యార్థుల సంఖ్య, హాస్టల్, విద్యా భవనాల నిర్వహణను పరిశీలించారు. మరుగుదొడ్లు ప్రతిరోజూ శుభ్రం చేస్తున్నారా, తగినంత నీటి సరఫరా ఉందా అని అడిగి తెలుసుకున్నారు. ఈ విద్యా సంవత్సరంలో ఆర్‌బీఎస్‌కే బృందం ఆరోగ్య పరీక్షలు నిర్వహించలేదని తెలుసుకుని వెంటనే ఆరోగ్య పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు. కేజీబీవీ, మోడల్ స్కూల్ & కాలేజీలలో 14 సంవత్సరాల లోపు బాలికలకు హెచ్‌పీవీ (ూ్ూఎ) వ్యాక్సిన్‌పై విస్తృత అవగాహన కల్పించి, అర్హులైన ప్రతి బాలికకు 100 శాతం టీకా అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారిని(డీఈఓ) ఆదేశించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారుల హాజరు,పోషకాహార కార్యక్రమాలను పరిశీలించారు. సామ్ (ూూవీ), మామ్ (హీూవీ) కేటగిరీల్లో ఉన్న చిన్నారుల వివరాలను అడిగి తెలుసుకుని,మామ్ పిల్లలకు అందిస్తున్న ప్రత్యేక పోషకాహారం గురించి ఆరా తీశారు.చిన్నారులకు బోధిస్తున్న ప్రీ-స్కూల్‌కార్యకలాపాలు,ఆటవస్తువులు, బాలామృతం ప్లస్, పాలప్యాకెట్ల గడువు తేదీలను పరిశీలించి నాణ్యతపై రాజీ పడొద్దని సూచించారు.చివరిగా మండల ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థుల సంఖ్య, ఈ విద్యా సంవత్సరంలో కొత్తగా చేరిన విద్యార్థుల వివరాలు, గ్రామంలో పాఠశాల వయస్సు పిల్లల సంఖ్యపై ఆరా తీశారు. ప్రతి అర్హ బాలుడు ప్రభుత్వ పాఠశాలలో చేరేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, నాణ్యమైన విద్యతో పాటు పరిశుభ్రమైన వాతావరణం, సురక్షిత తాగునీరు, పారిశుద్ధ్య సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి బిక్షపతి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణ కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

**అసాంఘిక కార్యకలపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు**

**స్వీయారక్షణార్థం గ్రామాల్లో సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి**

**సరైన పత్రాలు లేని 39 ద్విచక్ర వాహనాలు గుర్తింపు - వేములవాడ డీఎస్పీ శ్రీనివాసులు**

**రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్**
**మీడియా టుడే , జూలై 31**
జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశాల మేరకు శుక్రవారం రోజు ఉదయం వేములవాడ డీఎస్పీ ఆధ్వర్యంలో కొనరవుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని గొల్లపల్లి గ్రామం మరియు కమ్మరి పేట తండాలల్లో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు .ఈసందర్భంగా సరైన పత్రాలు, నంబర్ ప్లేట్లు లేని 39 ద్విచక్ర వాహనాలను గుర్తించి, సంబంధిత యజమానులు అవసరమైన పత్రాలు సమర్పించి వాహనాలను తీసుకెళ్లాలని సూచించారు.నేరాల నియంత్రణలో భాగంగా పోలీసులు అనుమానిత వ్యక్తులను (సస్పెక్ట్స్) తనిఖీ చేసి, వారి ప్రస్తుత కదలికలు, స్థితిగతులపై ఆరా తీశారు. ప్రజల రక్షణతో పాటు వారికి భద్రతాభావం (Sense of Security) కల్పించడం, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డిఎస్పీ శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రాంతాల్లోకి కొత్తగా వచ్చే వ్యక్తులు లేదా నేరస్తులు షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయాలు కూడా గుర్తించే అవకాశం ఉంటుందన్నారు .అలాగే స్వీయ రక్షణ కోసం కాలనీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ఈ విషయంలో పోలీస్ శాఖ పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. భద్రతా పరమైన అంశాల్లో మరియు నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. కాలనిలలో ఎవరైనా అనుమానాస్పదంగా తిరుగుతూ కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. యువత అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు తమ పిల్లలను చదువుపై దృష్టి పెట్టేలా ప్రోత్సహించాలని సూచించారు. గంజాయి అక్రమ రవాణా, నిల్వ, సరఫరా వంటి అంశాలపై ఎవరైనా సమాచారం ఉంటే పోలీసులకు




తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు.ఎవరైనా ప్రజా జీవనానికి భంగం కలిగించిన, చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడిన చట్టపరమైన కఠినమైన చర్యలు తప్పవని డిఎస్పీ హెచ్చరించారు ఈకార్యక్రమంలో చందుర్తి సర్కిల్ సిఐ రవీందర్, ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి, రమేష్, మోతిలాల్, సిబ్బంది పాల్గొన్నారు

# కామ్రేడ్ పూణెం లింగన్న 7వ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన

## సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ జిల్లా నాయకులు, జమ్మిచేడు కార్తీక్



గద్వాల జిల్లా మీడియా టుడే
ప్రతినిధి జి నాగరాజు (జూలై 31)

గద్వాల జిల్లా కేంద్రంలోని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయంలో కామ్రేడ్, పూణెం లింగన్నకు నివాళులర్పించారు ఈ సందర్భంగా జమ్మిచెడు కార్తీక్ మాట్లాడుతూ. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ నాయకులు కామ్రేడ్, పుణ్యం లింగన్న ఈ దేశంలో పేద గిరిజన దళితుల పక్షాన పని చేసినటువంటి ఒక గొప్ప నాయకుడు అని అన్నారు సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ దళ కమాండర్ గా గుండాల ఏరియాలో పనిచేసినటువంటి గొప్ప నాయకుడు ఎన్నో ఆట్లు పోట్లు అనుభవించు జైలు జీవితం గడిపినటువంటి మహోన్నత వ్యక్తి అని కొనియాడారు లింగన్నను 31 వ తేదీ 2019,లో 400 మంది బలగాలు పంది గుట్టను ముట్టడించి విశ్రాంతి తీసుకున్నటువంటి దళం మీద దాడి చేసి లింగన్నను చిత్ర హింసలు పెట్టి అతి దారుణంగా కాల్చి చంపడం జరిగిందనీ గుర్తు చేశారు లింగన్న ను చంపి ఈ రాజ్యం ఏమి ఆనందం పొందింది లింగన్న లేనీ లోటు ఇయ్యాల విప్లవోద్యమంలో పేద మధ్య తరగతి ప్రజలకు కనబడుతుందన్నారు పేదల పక్షాన పని చేసినటువంటి గొప్ప నాయకుడు లింగన్న మరణంతో పతిష్టంగా విప్లవ ఉద్యమం ముందుకు తీసుకుపోయేందుకు విప్లవ శ్రేణిలో న్యూడెమోక్రసీ వైపు వెళ్లడం జరిగిందన్నారు భవిష్యత్తులో అనేక విప్లవ సంస్థలు ఆలోచించి ఒక బలమైన విప్లవశక్తిగా ఏర్పడి ఈ భారత దేశంలో విజయవంతం అయ్యేవరకు ఐక్యంగా ఉండి పోరాడాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బీరెల్లి దానయ్య, ఉత్తనూర్ మార్కు, రమేష్, యువరాజ్, పవన్, తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ

**ప్రతిపాదిత కొత్త కేంద్రాలను పరిశీలించిన ఎన్నికల నమోదు అధికారి, ఆర్డీవో కృష్ణవేణి**




**ములుగు జిల్లా ములుగు మండలం**
**జులై31(మీడియా టుడే)**
భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్--2026 కార్యక్రమంలో భాగంగా పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా అమలు చేయాలని ఎన్నికల నమోదు అధికారి, ఆర్డీవో కె. కృష్ణవేణి అధికారులను ఆదేశించారు.స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్--2026 కార్యక్రమంలో భాగంగా జిల్లాలో పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు.శుక్రవారం ములుగు మండలంలోని చింతకుంట, జగ్గన్నగూడెం గ్రామాల్లో ప్రతిపాదిత కొత్త పోలింగ్ కేంద్రాలను ఎన్నికల నమోదు అధికారి ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రతిపాదిత పోలింగ్ కేంద్రాలుగా గుర్తించిన భవనాల స్థితిగతులు, ఓటర్లకు సులభంగా చేరుకునే వీలుందా లేదా, తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, వేచి ఉండేందుకు తగిన స్థలం, దివ్యాంగులు, వృద్ధులు సులభంగా ఓటు హక్కు వినియోగించుకునేందుకు ర్యాంపుల ఏర్పాటు వంటి మౌలిక సదుపాయాలను ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే పోలింగ్ కేంద్రాల పరిధి, ఓటర్ల సంఖ్య, గ్రామాల భౌగోళిక పరిస్థితులు, ఓటర్ల ప్రయాణ దూరం తగ్గేలా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణలో ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని, ప్రతి ఓటరుకు సౌకర్యవంతమైన, పారదర్శకమైన, సులభమైన ఓటింగ్ వాతావరణం కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రతిపాదిత కేంద్రాల్లో ఉన్న లోపాలను వెంటనే గుర్తించి, ఎన్నికలకు ముందే అన్ని మౌలిక వసతులు పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం గ్రామస్థులతో మాట్లాడిన ఎన్నికల నమోదు అధికారి, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలింగ్ కేంద్రాల ఏర్పాటు చేపడుతున్నామని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో ప్రజల సహకారం ఎంతో అవసరమని, అధికారులు, సిబ్బంది సమన్వయంతో ఎన్నికల సంఘం లక్ష్యాలను విజయవంతంగా అమలు చేయాలని పేర్కొన్నారు.ఈ పరిశీలన కార్యక్రమంలో ములుగు తహసీల్దార్ ఎన్. విజయ భాస్కర్, బూత్ లెవల్ అధికారులు, రెవెన్యూ శాఖ సిబ్బంది, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కొలనుపాకలో పూర్తిగా మద్యపానం, అక్రమ ఇసుక రవాణాను నిషేధించాలని తీర్మానం



**మీడియా టుడే, జూలై31/ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో పూర్తిగా మద్యపానం,అక్రమ ఇసుక రవాణాను నిషేధించాలని తీర్మానం చేసిన కాపీలను సర్పంచ్ బెదరబోయిన యాకమ్మ వెంకటేష్ మరియు ఉప సర్పంచ్ గొట్టం విజయేందర్ రెడ్డి, పాలకవర్గం, అఖిలపక్షం ఆధ్వర్యంలో సి ఐ యాలాద్రి, ఎక్సైజ్ సీఐ దీపిక, డిప్యూటీ తాసిల్దార్ ఉపేందర్ లకు తీర్మానం కాపీలను అందజేయడం జరిగిందని అన్నారు.

# తిమ్మాపురం-సర్వపల్లి రోడ్డులో కంపచెట్ల తొలగించి గుంతలమయమైన రోడ్డును మట్టితో పూడ్చే కార్యక్రమం

**ప్రారంభించిన సర్పంచ్ కొసన లక్ష్మికిష్టయ్య**



**మీడియా టుడే, జూలై31/ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామంలో శుక్రవారం రోజు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో తిమ్మాపురం నుంచి సర్వపల్లి రోడ్డుకు ఇరువైపులా ఉన్న కంపచెట్లను తొలగించి గుంతలమయమైన మట్టిరోడ్డుకు మట్టిని తరలించి గుంతలు పూడ్చటం జరుగుతుంది. ఈసందర్భంగా సర్పంచ్ కొసన లక్ష్మికిష్టయ్య మాట్లాడుతూ ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ల సహకారంతో ఈ కార్యక్రమం చేపట్టినామని అన్నారు. ప్రజల శ్రేయస్సు కోసం పాటుపడుతున్న ప్రజాప్రభుత్వంలో గ్రామ అభివృద్ధి పనులలో భాగంగా సీసీ రోడ్ల నిర్మాణం, మహిళా బిల్డింగ్ నిర్మాణం,ఇంకుడు గుంతల నిర్మాణం, ఫారంపాండ్,నీటినిల్వకుంటలు,పండ్ల తోటల పెంపకం, వనమాహోత్సవం కార్యక్రమాలు నిర్వహిస్తూ ఎల్ నినో ప్రభావం వల్ల వ్యవసాయ దారులు నష్టపోకుండా నీటిని ఎద్దడిని తట్టుకోగల పంటలైన ఆరుతడి పంటలపైన అవగాహన కల్పిస్తున్నది ప్రజా ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొసన లక్ష్మికిష్టయ్య, ఉపసర్పంచు బట్టు మహేష్, వార్డుమెంబర్లు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలి

## మండల వ్యవసాయాధికారి మాధవి లత



**మీడియా టుడే, జూలై31/ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా మొటకొండూర్ మండలం చందేపల్లి గ్రామంలో వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలపై రైతులు అవగాహన పెంచుకోనీ వాటిని ఎంచుకోవాలని మండల వ్యవసాయాధికారి మాధవి లత అన్నారు. శుక్రవారం చందేపల్లి గ్రామ పంచాయతి కార్యాలయంలో నిర్వహించిన రైతు అవగాహన సమావేశంలో మాట్లాడారు. కంది, జొన్న, పెసర, ప్రొద్దుతిరుగుడు, నువ్వులు వంటి ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసే దిశగా రైతులు ఆసక్తి చూపాలన్నారు. తక్కువ నీరులో రైతులు తమ పొలాన్ని ఏమాత్రం ఖాళీగా ఉంచకుండా మెట్ట పంటలు వేసు కొని రైతు భరోసాని పొందాలన్నారు. కందులు, జొన్నలు, పెసర్లు, మినుములు మొక్కజొను, ప్రొద్దు తిరుగుడు, వేరుశనగ విత్తనాలు మండలంలో అందుబాటులో ఉంచామన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొట్ల నగేష్, ఉప సర్పంచ్ ఏనుగు అంజి రెడ్డి, ,పంచాయతీ కార్యదర్శి శశి, ఏఈఓ మౌనిక, రైతులు,తదితరులు పాల్గోన్నారు.

# పోలీస్ స్టేషన్‌లో ఏసీపీ వర్ధన్నపేట వార్షిక తనిఖీ



**జనగామ జిల్లా కొడకండ్ల**
**మీడియాటుడే జూలై 31:**
వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని జనగామ జిల్లా,కొడకండ్ల పోలీస్ స్టేషన్‌లో వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య వార్షిక తనిఖీ నిర్వహించారు. తనిఖీలో భాగంగా పోలీసు సిబ్బందితో పరేడ్ నిర్వహించి వారి టర్నౌట్‌ను పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణ, కేసులకు సంబంధించిన వాహనాలను తనిఖీ చేసి, పోలీసు సిబ్బంది కిట్‌లను పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌లో నిర్వహిస్తున్న రికార్డులు, వివిధ రిజిస్టర్లు, కేసు డైరీ (సీడీ) ఫైళ్లను క్షుణ్ణంగా పరిశీలించి, వాటి నిర్వహణపై అవసరమైన సూచనలు చేశారు. నేరాల నియంత్రణ, నేరాల ఛేదన, శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలు అందించడంపై పోలీసు సిబ్బందికి మార్గనిర్దేశం చేశారు. విధి నిర్వహణలో క్రమశిక్షణ, బాధ్యత, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి సి ఐ జానకిరామ్ రెడ్డి,స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్. ఐ చింత రాజు లు సిబ్బంది పాల్గొన్నారు.


# పెద్ది సుదర్శన్ రెడ్డి చిత్రపటానికి ఘన నివాళులు



**జనగామ జిల్లా కొడకండ్ల మీడియా టుడే జూలై31:**
కొడకండ్ల మండల కేంద్రంలోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద దివంగత మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి చిత్రపటానికి బిఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు సిందే రామోజీ ఆధ్వర్యంలో పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పెద్ది సుదర్శన్ రెడ్డి తెలంగాణ ఉద్యమంలోనూ, ప్రజాసేవలోనూ చెరగని ముద్ర వేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. ప్రజల కష్టసుఖాల్లో అండగా నిలిచిన ఆయన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన ఆశయాల సాధన కోసం బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు నిరంతరం కృషి చేస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు పలువురు ప్రజలు పాల్గొని పెద్ది సుదర్శన్ రెడ్డి కి ఘనంగా నివాళులర్పించారు.

## వీధి కుక్కల బెడద విద్యార్థుల్లో భయం భయం

**మీడియా టుడే నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (జూలై 31):**



నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మున్సిపాలిటీ పరిధిలోని టీచర్స్ కాలనీ గంగాభవాని వీధిలో న్యూ ఎక్సలెంట్ స్కూలుకు వెళ్లే విద్యార్థులు వీధి కుక్కల బెడదతో భయాందోళనకు గురవుతున్నారు. రోడ్డుపై వెళ్లేందుకు చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ కమిషనర్ మురళి స్పందించి చర్యలు తీసుకోవాలని పాఠశాల యజమాన్యం కూడా శ్రద్ధ వహించాలని కోరుతున్నారు.

## ఎంపిపిఎస్ కొడకండ్లలో ప్రీ-ప్రైమరీ విద్యార్థులకు అభ్యాస దీపికల పంపిణీ



**జనగామ జిల్లా కొడకండ్ల మీడియాటుడే , జూలై 31:**
మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, కొడకండ్లలో ప్రీ-ప్రైమరీ విద్యార్థులకు ప్రభుత్వం అందించిన "అభ్యాస దీపికలు" శుక్రవారం రోజు గ్రామ సర్పంచ్ దూలం మమత చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, చిన్నారుల విద్యాభ్యాసానికి బలమైన పునాది ప్రీ-ప్రైమరీ దశలోనే ఏర్పడుతుందని, ప్రభుత్వం అందిస్తున్న అభ్యాస దీపికలను సమర్థవంతంగా వినియోగించుకొని పిల్లల అభ్యాస నైపుణ్యాలను పెంపొందించాలని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు దోర్నం ప్రభాకర్ మాట్లాడుతూ, అభ్యాస దీపికల ద్వారా చిన్నారుల్లో భాషా, గణిత, సృజనాత్మక నైపుణ్యాలు మెరుగుపడతాయని, విద్యార్థులు ఆనందదాయకంగా నేర్చుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు వంశీకృష్ణ అరుణ్ కుమార్, ఉపాధ్యాయులు ఉమేష్, వేణు, వెంకటయ్య, కవిత, ప్రీ-ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్ మౌనిక, సుమలత, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా నిర్వహించబడగా, విద్యార్థులకు అభ్యాస దీపికలు అందజేసి వారి విద్యాభ్యాసానికి శుభారంభం పలికారు.

## PRTU TS చిలుకూరు మండల సర్వసభ సమావేశం తేజ టాలెంట్ స్కూల్ కోదాడలో నిర్వహించారు

**చిలుకూరు :-జులై 31(మీడియా టుడే )**



ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి తీగల నరేష్ , పంచాయతీరాజ్ మాస పత్రిక సంపాదక వర్గ సభ్యులు పప్పుల వీరబాబు , రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ వైస్ చైర్మన్ బొలికొండ కోటయ్య మరియు సంఘ పెద్దలు పాల్గొన్నారు. 2026-2028 సంవత్సరమునకు నూతన కార్యవర్గంగా ఏకగ్రీవంగా ఎన్నిక కాబడిన మండల శాఖ గౌరవ అధ్యక్షులు మాగి గురవయ్య కి, అధ్యక్షులు భూక్యా సైదా కి, ప్రధాన కార్యదర్శి రామినేని విజయ్ భాస్కర్ కి, అసోసియేట్ అధ్యక్షులు కీలి శెట్టి నాగేశ్వరరావు కి,మహిళా అసోసియేట్ అధ్యక్షులు అందే భవాని కి, ఉపాధ్యక్షులు కందరబోయిన నరసింహారావుకి, మహిళా ఉపాధ్యక్షులు వనజకి,కార్యదర్శి చాంద్ పాషా కి, మహిళా కార్యదర్శి పళ్ళ అరుణ కి ఈ రెండు సంవత్సరాల పదవీకాలంలో చక్కటి పనితీరు కనబరిచి మంచి పేరు తెచ్చుకుంటూ మండలములో సంఘాన్ని ఉన్నత స్థితికి చేర్చాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని జిల్లా బాధ్యులు మరియు మండల బాధ్యులు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## ఎస్ఐఆర్ పై పట్టణ ఓటర్ల నిరాశక్తత




**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 31):**
ఎస్ ఐ ఆర్ దరఖాస్తుల సమర్పణకు పట్టణ ఓటర్లు ఆసక్తి చూపడం లేదు. గడువు మరో మూడు రోజులు మాత్రమే ఉండగా మెనీ ఓటర్ల వద్దే ఫారాలు నిలిచిపోయాయి. జిల్లాలో నాగర్ కర్నూల్ లో 35,536 కు గాను 25,381 కల్వకుర్తిలో 25,580 కు 19,382 అచ్చంపేటలో 22, 694 కు 15,178, కొల్లాపూర్ లో 19, 679కు 14,900, డిజిటలైజ్ అయ్యాయి. వేలాది ఫారాలు పెండింగ్లో ఉండటంతో ఓటర్ల సంఖ్య తగ్గే అవకాశం ఉంది.

## రేషన్ కార్డు ఈకే వైసి గడువు పెంపు

**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 31):**




రేషన్ కార్డుల లబ్ధిదారులకు ప్రభుత్వం ఊరట కల్పించింది. జూలై 31 తో ముగియనున్న ఈ కేవైసీ గడువును ఆగస్టు 31 వరకు పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా లోని మహబూబ్నగర్, వనపర్తి, నారాయణపేట, గద్వాల, నాగర్ కర్నూల్,జిల్లాల లో 1,024 లక్షల ఆహార భద్రత, 68 వేల అంత్యోదయ కార్డులు వచ్చే నెల 31 లోపుగా ఈ కేవైసీ పూర్తి చేయాలని అధికారులు రేషన్ కార్డు డీలర్లకు సూచించారు

# గోదావరి పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### అధికారులు ముందస్తు చర్యలతో సన్నద్ధంగా ఉండాలి - జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు



**ములుగు జిల్లా జులై31(మీడియా టుడే)**
ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరి నదిలో వరద నీటితో నీటిమట్టం వేగంగా పెరుగుతున్నందున అధికారులు పూర్తి అప్రమత్తంగా ఉండాలని, ప్రజలు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గోదావరి పరివాహక ప్రాంతాల్లోని ప్రజలు చేపల వేట, ఈత వంటి కార్యకలాపాల కోసం నదులు, వాగులు, చెరువుల వద్దకు వెళ్లవద్దని, అత్యవసర పరిస్థితులు మినహా రానున్న రెండు, మూడు రోజుల పాటు బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ప్రజలకు ఏవైనా సమస్యలు ఎదురైతే జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నంబర్ 1800-425-7109కు సమాచారం అందించాలని సూచించారు. 24/7 టోల్ ఫ్రీ నెంబర్ ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఫిర్యాదు అందిన వెంటనే సంబంధిత అధికారులు స్పందించి తక్షణ చర్యలు చేపడతారని పేర్కొన్నారు. మండల, జిల్లా, గ్రామ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి సహాయక చర్యలు చేపడుతున్నారని తెలిపారు. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాల కారణంగా గోదావరి నదిలో నీటిమట్టం వేగంగా పెరుగుతున్నందున అధికారులు పూర్తి అప్రమత్తంగా ఉండాలని, ప్రజలు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. శుక్రవారం మధ్యాహ్నం 2 గంటల సమయానికి రామన్నగూడెం వద్ద గోదావరి నీటిమట్టం 75.47 అడుగులు (16.97 మీటర్లు) నమోదైంది. మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయి 73.32 అడుగులు (14.82 మీటర్లు), రెండో ప్రమాద హెచ్చరిక స్థాయి 74.32 అడుగులు (15.82 మీటర్లు) కాగా, ప్రస్తుతం గోదావరి నీటిమట్టం రెండో ప్రమాద హెచ్చరిక స్థాయిని దాటి ప్రవహిస్తోంది. మూడో ప్రమాద హెచ్చరిక స్థాయి 75.82 అడుగులు (17.32 మీటర్లు) కాగా, ప్రస్తుతం ఆ స్థాయికి అత్యంత చేరువలో ఉంది. ప్రస్తుతం ఉన్న ప్రవాహ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని గోదావరి పరివాహక ప్రాంతాల్లోని కన్నాయిగూడెం, ఏటూరునాగారం, మంగపేట, వాజేడు, వెంకటాపురం మండలాల అధికారులు ప్రత్యేక అప్రమత్తతతో వ్యవహరించాలని కలెక్టర్ ఆదేశించారు. తుపాకులగూడెంలోని సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు మధ్యాహ్నం 2 గంటల వరకు 14,03,500 క్యూసెక్కుల వరద నీరు చేరుతుండగా, అంతే పరిమాణంలో నీటిని స్పిల్‌వే గేట్ల ద్వారా దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం బ్యారేజీ ఫ్రీ ఫ్లో పరిస్థితిలో ఉందని తెలిపారు. గోదావరి నీటిమట్టం పెరగడంతో జంపన్నవాగు, ఇతర వాగులు, లోతట్టు ప్రాంతాల్లో బ్యాక్‌వాటర్ ప్రభావం ఏర్పడే అవకాశం ఉన్నందున గతంలో ముంపునకు గురైన గ్రామాలు, ఆవాసాలు, ప్రమాదకర ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గతంలో గుర్తించిన పునరావాస కేంద్రాలను పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలని, అవసరమైతే ప్రజలను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉంచాలని సూచించారు. పునరావాస కేంద్రాల్లో తాగునీరు, ఆహారం, విద్యుత్, వైద్య సేవలు, ఇతర మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. గ్రామాల ప్రజాప్రతినిధులు, సర్పంచులు, స్థానిక నాయకులతో సమన్వయం చేసుకొని గ్రామాల్లో టామ్‌టామ్ ద్వారా ప్రజలను అప్రమత్తం చేయాలని, రాత్రి వేళల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. రెవెన్యూ, పోలీసు, నీటిపారుదల, పంచాయతీరాజ్, వైద్య, విద్యుత్ తదితర శాఖల అధికారులు తమ ప్రధాన కార్యాలయాల్లో అందుబాటులో ఉంటూ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. గోదావరి పరివాహక ప్రాంతాల్లోని ప్రజలు అధికారులు జారీ చేసే సూచనలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు.

# జూరాల ప్రాజెక్ట్‌ను పరిశీలించిన జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు

**వరద పరిస్థితులపై అప్రమత్తంగా ఉండాలి.. ప్రజల భద్రతే పోలీసుల ప్రథమ కర్తవ్యం**

**కర్ణాటక నుంచి జూరాలకు భారీగా వస్తున్న వరద నీరు.. 24 గేట్ల ద్వారా నీటి విడుదల**



**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (జూలై 31)**
జోగులాంబ గద్వాల జిల్లా: వర్షాలు, వరదల నేపథ్యంలో ఎలాంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్ శాఖ అన్ని ముందస్తు చర్యలు చేపడుతోందని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు తెలిపారు. జిల్లా ఎస్పీ శ్రీ టి. శ్రీనివాసరావు, అదనపు ఎస్పీ కె. శంకర్, గద్వాల డీఎస్పీ వై. మొగిలయ్యతో కలిసి జూరాల ప్రాజెక్ట్‌ను సందర్శించారు. కృష్ణా నదికి కర్ణాటక రాష్ట్రం నుంచి వస్తున్న వరద ప్రవాహాన్ని, ప్రాజెక్ట్‌లోని నీటి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ డిపార్ట్‌మెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేశ్వరరావు ప్రస్తుత వరద ప్రవాహం, ఇన్‌ఫ్లో, అవుట్‌ఫ్లో, ఎత్తిన గేట్లు, భవిష్యత్‌లో ఏర్పడే పరిస్థితులపై ఎస్పీకి వివరించారు. ప్రస్తుతం జూరాల ప్రాజెక్ట్‌కు సుమారు 1,30,000 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా, 1,15,515 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రాజెక్ట్‌లో 64 గేట్ల ఉండగా, ప్రస్తుతం 24 గేట్లను ఎత్తి నీటిని విడుదల చేస్తునట్లు వివరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, కృష్ణా నదికి వచ్చే వరదలు, భారీ వర్షాల కారణంగా ఎలాంటి విపత్తు ఎదురైనా పోలీస్ శాఖ తక్షణమే స్పందించి ప్రజలను రక్షించేందుకు సిద్ధంగా ఉందన్నారు. కర్ణాటక నుంచి వరద ప్రవాహం మరింత పెరిగిన పక్షంలో జిల్లాలోని ఆరు గ్రామాలు ప్రభావితమయ్యే అవకాశం ఉన్నందున, ఆయా గ్రామాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులకు సూచించారు. వరదలు, భారీ వర్షాల సమయంలో ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. అవసరమైన సందర్భాల్లో ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు, ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిపార్ట్‌మెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేశ్వరరావు, అదనపు ఎస్పీ కె.శంకర్, గద్వాల డీఎస్పీ వై. మొగిలయ్య, ఏఈలు సుదర్శన్, సిద్దయ్య, కిషోర్ కుమార్, గద్వాల రూరల్ ఎస్ఐ సీహెచ్. శ్రీకాంత్, ధరూర్ ఎస్ఐ నందికర్ తదితరులు పాల్గొన్నారు.

# యువశక్తే బీఆర్ఎస్‌కు బలం

### ప్రజా సేవలో యువత ముందుండాలి కంఠరెడ్డి తిరుపతిరెడ్డి



**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 31:**
బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి యువతే ప్రధాన శక్తి అని, ప్రజా సేవే యువ నాయకుల లక్ష్యంగా ఉండాలని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు కంఠరెడ్డి తిరుపతిరెడ్డి అన్నారు. మెదక్ జిల్లా నిజాంపేట్ మండల బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు మావురం రాజు జన్మదిన వేడుకలను హైదరాబాద్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కంఠరెడ్డి తిరుపతిరెడ్డి మావురం రాజుతో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో సన్మానించి పార్టీ కోసం ఆయన అందిస్తున్న సేవలను అభినందించారు.( గ్రామస్థాయిలో పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో, ప్రజా సమస్యల పరిష్కారంలో మావురం రాజు చురుకైన పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. యువశక్తి చైతన్యంతోనే సమాజంలో సానుకూల మార్పులు సాధ్యమవుతాయని పేర్కొంటూ, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాల్లో ముందుండాలని యువతకు సూచించారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేసే వారికి భవిష్యత్తులో మరిన్ని అవకాశాలు లభిస్తాయని, మావురం రాజు పార్టీకి, ప్రజలకు మరింత విశిష్ట సేవలు అందించాలని ఆకాంక్షించారు. పార్టీ శ్రేణులంతా ఐక్యంగా కృషి చేస్తే బీఆర్ఎస్ మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. అనంతరం పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మావురం రాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ పీఏసీఎస్ చైర్మన్ పప్పుల బాపురెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కసిరెడ్డి మాణిక్యరెడ్డి, ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ బాలాగౌడ్, పాపన్నపేట్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు కొత్తూరి శ్రీనివాస్, బీఆర్ఎస్వీ నియోజకవర్గ నాయకుడు గంజి నవీన్, రాజక్‌పల్లి సర్పంచ్ కనకరాజు, నాయకులు సాంగు స్వామి, రవి , మోహన్‌రెడ్డి, నరేందర్, మధవత్ రాజు, వార్డు సభ్యుడు పంపర నాగేష్, నాస్కల్ ఏలం యాదవ్, బన్నీ, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి జోలికొస్తే రాష్ట్రవ్యాప్త పోరాటమే

**ఏఐటీయూసీ--సీపీఐ - భారీ ధర్నా - రాస్తారోకో**

**పీకేఓసీ--2 బ్లాక్ సింగరేణికే... లేదంటే మహా ఉద్యమం**




**మణుగూరు,జూలై 31(మీడియా టుడే):**
పీకేఓసీ--2 డీప్‌సైడ్ బొగ్గు బ్లాక్‌ను సింగరేణికే కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ, సీపీఐ ఆధ్వర్యంలో బండారుగూడెం సీపీఐ కార్యాలయం చౌరస్తాలో భారీ ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. వేలాది మంది కార్మికులు, ప్రజలు పాల్గొని "సేవ్ సింగరేణి -- సేవ్ మణుగూరు" నినాదాలతో నిరసన వ్యక్తం చేశారు. ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య మాట్లాడుతూ, "సింగరేణి భవిష్యత్తే మణుగూరు భవిష్యత్తు" అని స్పష్టం చేశారు. పీకేఓసీ--2 డీప్‌సైడ్ బ్లాక్‌ను జెన్‌కోకు కేటాయించే ప్రయత్నం సింగరేణిని బలహీనపరిచే కుట్రేనని ఆరోపించారు. ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ మాట్లాడుతూ, సింగరేణికి రావాల్సిన రూ.56 వేల కోట్ల బకాయిలను చెల్లించకుండా, బొగ్గు బ్లాకులను ఇతర సంస్థలకు అప్పగించడం ప్రభుత్వాల ద్వంద్వ వైఖరికి నిదర్శనమన్నారు. అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య మాట్లాడుతూ, మణుగూరు ఉనికి, వేలాది కుటుంబాల జీవనాధారం, తెలంగాణ ఆర్థిక ప్రయోజనాలకు సంబంధించిన ఈ అంశాన్ని ఏఐటీయూసీ ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టదన్నారు. మణుగూరును కాపాడాలంటే సింగరేణిని కాపాడాల్సిందే. బొగ్గు బ్లాకులు సింగరేణికే దక్కాల్సిందే అని స్పష్టం చేశారు. ధర్నాను భగ్నం చేసేందుకు నాయకులను అరెస్టు చేయడం ప్రజాస్వామ్యాన్ని అణగదొక్కడమేనని మండిపడ్డారు. అరెస్టులతో ఉద్యమాలు ఆగవు... పోరాటాలు మరింత ఉధృతమవుతాయి అని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని జెన్‌కో టెండర్ ప్రక్రియ నుంచి తప్పుకునేలా చర్యలు తీసుకుని పీకేఓసీ--2 డీప్‌సైడ్ బ్లాక్‌ను సింగరేణికే కేటాయించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో లి"చలో హైదరాబాద్"లితో రాష్ట్రవ్యాప్తంగా మహా ఉద్యమాన్ని చేపడతామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర, జిల్లా నాయకులు, సీపీఐ నాయకులు, కార్మికులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి వై. రాంగోపాల్, వైస్ ప్రెసిడెంట్ మల్లెల రామనరసయ్య, అసిస్టెంట్ కార్యదర్శి మేకల ఈశ్వరరావు, సీపీఐ నాయకులు మున్నా లక్ష్మీకుమారి, జంగం మోహన్‌రావు, జక్కుల రాజబాబు, దుగ్యాల సుధాకర్‌తో పాటు కార్మికులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మెదక్ జిల్లాలో ఆగస్టు 1 నుంచి పోలీస్ యాక్ట్ అమలు

### నిరసనలకు ముందస్తు అనుమతి తప్పనిసరి




**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 31:** మెదక్ జిల్లా శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా ఆగస్టు 1 నుంచి ఆగస్టు 31 వరకు జిల్లా వ్యాప్తంగా పోలీస్ యాక్ట్--1861లోని సెక్షన్ 30, 30(ఎ) అమలులో ఉంటుందని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో, ఈ కాలంలో పోలీసుల ముందస్తు అనుమతి లేకుండా ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, బహిరంగ సభలు, సమావేశాలు నిర్వహించడం నిషేధమని ఎస్పీ స్పష్టం చేశారు. ప్రజా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించే చట్టవ్యతిరేక చర్యలు, శాంతిభద్రతలకు భంగం కలిగించే ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు. శాంతిభద్రతల నిర్వహణకు విఘాతం కలిగించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పోలీసు శాఖ చేపడుతున్న చర్యలకు సహకరించాలని ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు.

## దళిత వార్డు కౌన్సిలర్లకు నిర్లక్ష్యమా..?

### నిధుల కేటాయింపులో వివక్ష జరుగుతోందని

### 26వ వార్డు కౌన్సిలర్ దీపక్ కుమార్ ఆరోపణ



**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 31:** దళిత వార్డు కౌన్సిలర్ల పట్ల మున్సిపల్ పాలకవర్గం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, తమ వార్డులకు తగిన అభివృద్ధి నిధులు కేటాయించడం లేదని 26వ వార్డు కౌన్సిలర్ మ్యాదరి దీపక్ కుమార్ ఆరోపించారు. మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతూ, ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధులకు తగిన గౌరవం, ప్రాధాన్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ట్యాక్స్ వసూళ్ల విషయంలో అధికారులు అత్యుత్సాహం చూపుతున్నప్పటికీ, అభివృద్ధి పనుల విషయంలో అదే స్థాయిలో స్పందించడం లేదని విమర్శించారు. తన వార్డులోని సమస్యలను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఆశించిన స్థాయిలో చర్యలు తీసుకోలేదని ఆయన పేర్కొన్నారు. దళిత వార్డులకు సమాన న్యాయం జరిగేలా నిధులు కేటాయించి, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను తక్షణమే ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

## విద్యార్థులు చట్టాల పట్ల అవగాహన పొందాలి

### -సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ దంతూరి సత్తయ్య

### -జెడ్పీహెచ్ఎస్ కొమ్మాయిగూడెం లో అవగాహన సదస్సు




**మీడియా టుడే యాదాద్రి భువనగిరి జూలై31:** విద్యార్థులు చట్టాల పట్ల అవగాహన పొంది ఉండాలని సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ దంతూరి సత్తయ్య అన్నారు. రామన్నపేట మండల పరిధిలోని కొమ్మాయిగూడెం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మండల న్యాయ సేవ అధికార సంస్థ రామన్నపేట ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ దంతూరి సత్తయ్య, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ సుక్క శ్రావణ్ కుమార్, ప్యానల్ అడ్వకెట్ కూనూరు శ్రీనివాస్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు బాల కార్మిక చట్టాలు, బాల్య వివాహాలు, పోక్సో చట్టం, ప్రాథమిక విధులు, బాలల రక్షణ, బాలల హక్కులు, సేఫ్ టచ్ -- అన్‌సేఫ్ టచ్ తదితర అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. బాలల భద్రత, హక్కుల పరిరక్షణ, విద్య ప్రాధాన్యత మరియు చట్టాలపై అవగాహన కలిగి ఉండడం ప్రతి విద్యార్థి బాధ్యత అని వివరించారు. ఈ కార్యక్రమంలో లీగల్ టీమ్ సభ్యులు బత్తుల గణేష్, అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్ సభ్యుడు కానుగంటి శ్రీశైలం, ప్రధానోపాధ్యాయులు, పాఠశాల చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి సఫియా బేగం, అధ్యాపక బృందం, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## 1950 నంబర్‌కు SMS పంపి ఓటు నమోదు వివరాలు తెలుసుకోండి

### జిల్లా ఎన్నికల అధికారి ప్రతిమా సింగ్



**మెదక్ జిల్లా మీడియా టుడేజూలై 31:** ఓటరు నమోదు వివరాలను తెలుసుకోవడం ఇప్పుడు మరింత సులభమైందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో, ఓటర్లు తమ జుజ× (జూ×జ) నంబర్‌ను టైప్ చేసి 1950 నంబర్‌కు ూమీూ పంపడం ద్వారా ఓటరు నమోదు వివరాలను నేరుగా తమ మొబైల్ ఫోన్‌లో సందేశంగా పొందవచ్చని వెల్లడించారు. ప్రత్యేక ఓటరు నమోదు (ూ×=) ప్రక్రియ ఆగస్టు 3తో ముగియనున్నందున, కేవలం మూడు రోజుల సమయం మాత్రమే మిగిలి ఉందని తెలిపారు. అందువల్ల ప్రతి ఓటరు ఈ సౌకర్యాన్ని వినియోగించుకుని తమ ఓటరు వివరాలను వెంటనే ధృవీకరించుకోవాలని సూచించారు. అవసరమైతే ఓటరు నమోదు, సవరణలు లేదా ఇతర మార్పులను గడువు తేదీలోపు పూర్తి చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ప్రజలు తమ ఓటు హక్కు విలువను గుర్తించి, ప్రతి ఎన్నికలో బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.

## మూతపడిన పాఠశాలను తెరవాలని వినతి




**మీడియా టుడే నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (జూలై 31):** నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండలం లింగటం తండాలో ప్రభుత్వ పాఠశాల మూడేళ్లుగా మూతపడింది పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపించలేక తల్లిదండ్రులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొందరు విద్యార్థులు ప్రాథమిక విద్యకు దూరమవుతున్నారని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే పాఠశాలలను పునః ప్రారంభించారని విద్యాశాఖ అధికారులను విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

### కురుమ కార్పొరేషన్ ఏర్పాటుపై కీలక చర్చ



**మీడియా టుడే, జూలై31/ఆలేరు ఆర్సీ:** హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, కురుమ సంఘం రాష్ట్ర చైర్మన్, మాజీ ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శాలువాతో ఘనంగా సన్మానం చేసి, కురుమ సామాజిక వర్గానికి సంబంధించిన పలు అంశాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా రాష్ట్రంలో కురుమ కార్పొరేషన్ ఏర్పాటు అంశాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లగా ఆగస్టు 15వ తేదీలోపు కురుమ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చినట్లు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య తెలిపారు. ఈ నిర్ణయం కురుమ సామాజిక వర్గం ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న ఆకాంక్షకు నెరవేర్పుగా నిలుస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ పట్ల కురుమ సమాజంలో ఆనందం వ్యక్తమవుతోందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా యావత్ కురుమ కులస్తుల తరఫున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, కురుమ సంఘం రాష్ట్ర చైర్మన్ ఎగ్గే మల్లేశం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కురుమల సంక్షేమం, సామాజిక–ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, కార్పొరేషన్ ఏర్పాటు ద్వారా ఆ వర్గానికి మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేరువయ్యే అవకాశం ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఆదివాసీ చిన్నారులకు అఖండ యూనివర్సల్ వెల్ఫేర్ ట్రస్ట్ చేయూత

### - 43 మంది చిన్నారులకు దుస్తుల పంపిణీ

**పినపాక,జూలై 31(మీడియా టుడే):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం బోటిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని విప్పల గుంపు ఆదివాసీ గ్రామంలో అఖండ యూనివర్సల్ వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన 43 మంది ఆదివాసీ చిన్నారులకు కొత్త దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ, మారుమూల ఆదివాసీ గ్రామాల్లో నివసించే చిన్నారులకు అవసరమైన సహాయం అందించడం తమ సంస్థ ప్రధాన లక్ష్యమని తెలిపారు. సమాజంలోని ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చేయూత అందిస్తూ, విద్య, ఆరోగ్యం, సంక్షేమ రంగాల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. గ్రామ పెద్దలు ట్రస్ట్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు మారుమూల గ్రామాల ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అఖండ యూనివర్సల్ వెల్ఫేర్ ట్రస్ట్ సభ్యులు కట్ల నరేష్, నాని బాబు, కే. నాగేశ్వరరావు, ఆకుల వెంకటేష్, సైదా నాయుడు, కొత్తగూడెం మాజీ సర్పంచ్ సుధాకర్, గ్రామ పెద్దలు ఈశ్వరయ్య, నరసయ్య, మడకం రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన మండల ప్రజలు

### ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి: ఏఎంసి చైర్ పర్సన్ తిరుపతమ్మ సుధీర్.




**నడిగూడెం, జూలై 31(మీడియా టుడే)-:** నడిగూడెం మండలానికి కేటాయించిన బస్సు సౌకర్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ కోరారు. కోదాడ డిపో నుండి నడిగూడెం మండలానికి బస్సు సౌకర్యం కల్పించడం పట్ల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపేందుకు నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ అధ్యక్షతన శుక్రవారం నడిగూడెం మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మంత్రి ఉత్తమ్ దంపతుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల ప్రజలు ఎన్నో ఏళ్లుగా బస్సు సౌకర్యం కోసం ఎదురుచూసి ప్రజల ఇబ్బందులు పడ్డారు. ప్రజల ఇబ్బందుల దృష్టిలో ఉంచుకొని బస్సు సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించి నడిగూడెం మండలానికి బస్సు సౌకర్యం కల్పించారని బస్సు సౌకర్యాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కోదాడ నుండి నడిగూడెం మీదుగా మోతే వరకు బస్సు సౌకర్యం ఉన్నట్లు తెలిపారు. ఆర్టీసీ ప్రయాణం సురక్షితమని బస్సు వచ్చే గ్రామ ప్రజలు బస్సు సౌకర్యాన్ని ఉపయోగించు కోవాలన్నారు .బస్సు సౌకర్యం కల్పించడం పట్ల ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి కి మండల ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నడిగూడెం నుండి మోతే వరకు బస్సులో ప్రయాణం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు భూత్కూరి వెంకటరెడ్డి, వేల్పుల సోమయ్య, కంభంపాటి సరితా చైతన్య, ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు, వార్డు సభ్యులు దున్నా లింగయ్య, బాణాల సతీష్ కుమార్, కాసాని మాదవి గోపీనాథ్, కాంగ్రెస్‌పార్టీ నాయకులు బాణాల నాగరాజ్, చిల్లంచర్లసత్యనారాయణ ,గుండు విజయ రామారావ ,పుట్ట చంద్రయ్య, పాతకోట్ల రాము,, షేక్ మౌలానా, యలక శ్రీనివాస్ రెడ్డి, పల్లపు గోపాల్, అక్రమ్, వీరాచారి, దుర్గా, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్ట్ 10న నిర్వహించే “జైల్ భరో” కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

### సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు యస్. వీరయ్య పిలుపు

**మీడియా టుడే, జూలై31/ఆలేరు ఆర్సీ:** ?క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వ ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలపై , బిజేపి అవలంబిస్తున్న కార్పొరేట్ అనుకూల విధానాలను నిరసిస్తూ సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు), అఖిల భారత కిసాన్ సభ (ఎఐకెఎస్), అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం (ఎఐఎడబ్ల్యుయు)ల పిలుపు మేరకు 2026 ఆగస్టు 10న నిర్వహించనున్న దేశ వ్యాప్త”జైల్ భరో”కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు యస్. వీరయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం రోజు స్థానిక దుంపల మల్లారెడ్డి ట్రస్ట్ భవనంలో జైల్ బరో కరపత్రాన్ని సిఐటియు, రైతు, వ్యకాస సంఘాల నాయకులతో కలిసి ఆవిష్కరించడం జరిగింది. ?ఈ సందర్భంగా యస్. వీరయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్ల అమలుకు నోటిపై చేస్తూ, కార్మికులు సుదీర్ఘ పోరాటాలతో సాధించుకున్న హక్కులను కాలరాసిందని, రోజువారీ పని గంటలను 8 నుండి 12 గంటలకు పెంచడం, ‘హైర్ ఽ ఫైర్’ విధానాలు తీసుకురావడం, కనీస వేతనాలు, సామాజిక భద్రతను పక్కనబెట్టడాన్ని తీవ్రంగా నిరసించారు. 4 లేబర్ కోడ్లను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ?విదేశీ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల వల్ల దేశీయ వ్యవసాయోత్పత్తుల ధరలు పడిపోయి రైతులు దివాళా తీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సు చేసిన విధంగా పంటల వ్యయంపై 50 శాతం కలిపి మద్దతు ధరలు ఇవ్వాలని, రుణవిమోచన చట్టం చేయాలని డిమాండ్ చేశారు. 2005 మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి, దాని బడ్జెట్‌ను తగ్గించే కుట్రలను అడ్డుకోవాలని సూచించారు. విబి జి రామ్ జి పథకాన్ని రద్దు చేసి పాత ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సవరణ బిల్లు-2025ను ఉపసంహరించుకోవాలని, ఉచిత విద్యుత్ రద్దు కుట్రలను నిలిపివేయాలని, అలాగే ఆహార భద్రతా చట్టంలో పేదలకు నాణ్యమైన బియ్యం కోత విధింపు చర్యలను విరమించుకోవాలని స్పష్టం చేశారు. ?దేశ స్వాతంత్ర్యం కోసం సాగిన ‘క్విట్ ఇండియా’ ఉద్యమ స్ఫూర్తితో, కార్పొరేట్ పెట్టుబడిదారులు మరియు మతోన్మాదులకు వ్యతిరేకంగా కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, ప్రజలు ఏకమై పోరాడాలని ఆయన కోరారు. ఆగస్టు 10న జరిగే జైల్ భరో ఆందోళనల్లో వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ?ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు యం డి జహంగీర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జల్లెల పెంటయ్య, కొండమడుగు నరసింహ, ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ, సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, కల్లూరి మల్లేశం, రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్, ప్రజా సంఘాల జిల్లా ఆఫీస్ బేరర్స్ దాసరి పాండు, బూరుగు కృష్ణారెడ్డి, గుంటోజు శ్రీనివాసచారి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడ్య రాజు, తదితరులు పాల్గొన్నారు.




## బీజేపీ మెదక్ జిల్లా మైనారిటీ మోర్చా నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 31** భారతీయ జనతా పార్టీ (బీజేపీ) మెదక్ జిల్లా మైనారిటీ మోర్చా నూతన జిల్లా కార్యవర్గాన్ని శుక్రవారం మెదక్ జిల్లా కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా మైనారిటీ మోర్చా అధ్యక్షుడు గ్యన్ సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు పార్టీ కండువాలు కప్పి బాధ్యతలు అప్పగించి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ బలోపేతంతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో మైనారిటీ మోర్చా నాయకులు చురుకైన పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.

**నూతన కార్యవర్గం:**
అధ్యక్షుడు: గ్యన్ సింగ్జిల్లా ప్రధాన కార్యదర్శులు: నిరుడి లాజర్, సయ్యద్ గౌస్ పాషాఉపాధ్యక్షులు: కరమ్ సింగ్, షేక్ మొహమ్మద్, ఎండీ ఖలీల్కార్యదర్శులు: ఎండీ నవబొద్దీన్, అజయ్ సింగ్కోశాధికారి: పర్వేజ్జిల్లా కార్యవర్గ సభ్యులు: సర్వన్ సింగ్, అమర్ సింగ్ ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈర్ల రంజిత్ రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు వడ్ల జనార్ధన్, పట్టణ అధ్యక్షుడు నాయిని ప్రసాద్, పాపన్నపేట మండల అధ్యక్షుడు సంతోష్ చారి, జిల్లా నాయకులు లోకేష్, మధు, రాజు, శ్రీనివాస్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇరవై వేల పోలీస్ ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇవ్వాలి

### జిల్లా ఉపాధ్యక్షులు యండి. సలీం,పట్టణ అధ్యక్షులు ఎం. సుందరయ్య



**మీడియా టుడే, జూలై31/ఆలేరు ఆర్సీ:**
రాష్ట్రంలో పోలీసు ఉద్యోగాల నోటిఫికేషన్‌పై నిరుద్యోగుల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతున్నదని డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు యండి. సలీం, పట్టణ అధ్యక్షులు మద్దేబోయిన సుందరయ్య తెలిపారు. శుక్రవారం భువనగిరి పట్టణం బంజారహిల్స్ కాలనీలో డివైఎఫ్ఐ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించిన అనంతరం వారు మాట్లాడుతూ తక్షణమే ప్రభుత్వం ఈ నోటిఫికేషన్‌ను వెనకి తీసుకోవాలని, కానిస్టేబుల్, ఎస్ఐ అభ్యర్థులందరికీ నష్టం జరుగకుండా వయోపరిమితిని పెంచాలని డిమాండ్ చేశారు. పూర్తిస్థాయి నోటిఫికేషన్ వేంటనే విడుదల చేయాలని, లేకుంటే డివైఎఫ్ఐ ఆద్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వడంలో పూర్తిగా విఫలమైందని అనేక మంది యువత ఉద్యోగాలు లేక తీవ్ర మానసిక, ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైన జాబ్ క్యాలండర్ ప్రకారం నోటిఫీకేషన్లు ఇచ్చి ఉద్యోగాలు కల్పించాలని కోరారు. వీరితోపాటు డివైఎఫ్ఐ పట్టణ నాయకులు ఖరీమ్, అమాన్ అలీ, శివ, సాయి తదితరులు పాల్గొన్నారు.

## సుదీర్ఘకాలం పోలీస్ శాఖలో సేవాలందించడం అభినందనియం

### ఉద్యోగ విరమణ పొందుతున్న అదనపు ఎస్పీ(అడ్మిన్) చంద్రయ్య కి ఘన సన్మానం



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాప్ రిపోర్టర్**
**మీడియా టుడే , జూలై 31**
జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) దురుముట్ల చంద్రయ్య ఉద్యోగ విరమణ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు,సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈకార్యక్రమానికి జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ముఖ్య అతిథిగా హాజరై అదనపు ఎస్పీ చంద్రయ్యను ఘనంగా సన్మానించి ,శుభాకాంక్షలు తెలిపారు .ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ. ..పోలీస్ శాఖలో అదనపు ఎస్పీ చంద్రయ్య ఎన్నో సంవత్సరాల పాటు అంకితభావంతో, నిజాయితీతో, క్రమశిక్షణతో సేవలందించారని కొనియాడారు. తన విధి నిర్వహణలో సమర్థత, బాధ్యతాయుతమైన వ్యవహారశైలి, సహోద్యోగులతో సత్సంబంధాలు కలిగి శాఖకు మంచి గుర్తింపు తీసుకువచ్చారని పేర్కొన్నారు ఉద్యోగ విరమణ అనేది సేవా జీవితానికి ముగింపు మాత్రమేనని, సమాజ సేవకు కాదని ఎస్పీ అన్నారు. పదవీ విరమణ అనంతరం కూడా ఆరోగ్యంగా, ఆనందంగా కుటుంబ సభ్యులతో కలిసి సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈసందర్భంగా సహచర అధికారులు, పోలీస్ సిబ్బంది చంద్రయ్య తో తమ అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ, ఆయన సేవలను ప్రశంసించారు.అనంతరం పుష్పగుచ్చాలు అందించి, శాలువాతో సత్కరించి, జ్ఞాపికను బహూకరించి ఘనంగా వీడ్కోలు పలికారు.

**అదనపు ఎస్పీ చంద్రయ్య పోలీస్ శాఖ ప్రస్థానం.**
అదనపు ఎస్పీ చంద్రయ్య 1991 సంవత్సరంలో ఎస్.ఐ గా పోలీస్ శాఖలో చేరి శిక్షణ అనంతరం ఎస్.ఐ తొలిసారిగా కొత్తగూడ పోలీస్ స్టేషన్ వరంగల్ లో భాధ్యతలు చేపట్టి, వరంగల్ లో పలు పోలీస్ స్టేషన్ లలో విధులు నిర్వహించారు.అనంతరం 2007 సంవత్సరం లో ఇన్స్పెక్టర్ గా పదవి బాధ్యతలు స్వీకరించి ఇన్స్పెక్టర్ గా వరంగల్, ఆదిలాబాద్, ఖమ్మం జిల్లాలో తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో పని చేసారు.2017 సంవత్సరం లో డిఎస్పీ గా పదవి బాధ్యతలు స్వీకరించి రామగుండం కమిషనరేట్ లో క్రైమ్ ఏ.సి.పి గా హన్మకొండ, సైబరాబాద్ లలో ఏసీపీ క్యాడర్ లో ముఖ్య బాధ్యతలు అందించారు. అనంతరం కరీంనగర్ పోలీస్ ట్రేనింగ్ కళాశాలలో పనిచేసే సమయంలో 2021 సంవత్సరంలో అదనపు ఎస్పీగా పదోన్నతి పొంది రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు ఎస్పీ గా బాధ్యతలు స్వీకరించి నాలుగున్నర సంవత్సరాలుగా జిల్లాలో విశిష్ట సేవలు అందించి నేడు గౌరవప్రదంగా ఉద్యోగ విరమణ పొందారు. రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ శాఖలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను సేవ పథకం, ఉత్తమ సేవ పథకాలతో అందించడం జరిగింది.35 సంవత్సరాల సుదీర్ఘ సేవలను గుర్తించి భారత ప్రభుత్వం ప్రెసిడెంట్ పోలీస్ మెడల్ ఫర్ మెరిటోరియస్ సర్వీస్ మెడల్ తో సత్కరించింది.ఈ కార్యక్రమం లో డిఎస్పీ లు, సి.ఐ లు, ఆర్.ఐ లు, ఎస్.ఐ లు, ఏ. ఓ, కార్యాలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బాధితులకు రక్షణ భద్రత కల్పించడం పోలీసుల ప్రాథమిక విధి

### ఎసిపి రవికుమార్-బెల్లంపల్లి



**మందమరి, జులై 31,మీడియ టుడే.**
బాధితులకు రక్షణ, భద్రత కల్పించటమే పోలీసుల విధి అని బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్ తెలిపారు.వార్షిక తనిఖీలలో భాగంగా శుక్రవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల జోన్, బెల్లంపల్లి సబ్‌డివిజన్‌లోని మందమర్రి పోలీస్ స్టేషన్‌ను బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్ తనిఖీ చేశారు.స్టేషన్ పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించిన ఆయన, స్టేషన్‌లోని వివిధ రకాల కీలక రికార్డులు, శాంతిభద్రతల నిర్వహణకు సంబంధించిన ఫైళ్లను తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేశారు.ఫిర్యాదులు,కేసులను పెండింగ్‌లో ఉంచకుండా సకాలంలో పరిష్కరించాలని, సీసీటీఎన్ఎస్‌లో నమోదులు ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని సూచించారు. కోర్టులతో సమన్వయంతో పనిచేసి ఎక్కువ కేసుల్లో శిక్షలు అమలయ్యేలా కృషి చేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా సిబ్బందితో వ్యక్తిగతంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు రక్షణ, భద్రత కల్పించడం పోలీసుల ప్రాథమిక విధి,బాధ్యత అని పేర్కొన్నారు.సిబ్బంది విధులను నిరంతరం పర్యవేక్షిస్తూ,వారు సమర్థవంతంగా పనిచేసేలా వారి నైపుణ్యాలను పెంపొందించాలని సూచించారు. క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ప్రజలతో మమేకమై నేరాల నివారణకు కృషి చేయాలని అన్నారు.ఈ తనిఖీలో మందమర్రి సీఐ పి. రమేష్, మందమర్రి ఎస్ఐ నరేష్, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## వర్షాకాలంలో అప్రమత్తంగా ఉండాలి

### గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు ముమ్మరం చేయాలి -మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

**మీడియా టుడే నాగర్ కర్నూల్**
**జిల్లా ప్రతినిధి (జూలై 31):**
వర్షాకాలంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు ముమ్మరం చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సూచించారు. శుక్రవారం నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ఎంపీడీవో అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి టిపిసిసి ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ హాజరై వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి పారిశుధ్య నిర్వహణ అధికారుల బాధ్యత పై కీలక ఆదేశాలు జారీ చేశారు. వర్షాకాలం సందర్భంగా గ్రామాల్లో వైరల్ ఫీవర్ లు ప్రబలే ప్రమాదం ఉందని పిచ్చి మొక్కలను తొలగించి, బ్లీచింగ్ పౌడర్ చల్లి, డ్రైనేజీల శుభ్రత, వంటి చర్యలు గ్రామ సర్పంచులు నీతి నిజాయితీతో చేపట్టాలని సూచించారు. గ్రామాల్లో ఏదైనా సమస్య ఎదురైతే సంబంధిత అధికారుల దృష్టికి లేదా వీలైతే తన దృష్టికి తేవాలని కోరారు. గ్రామానికి సర్పంచే ప్రధాన బాధ్యుడని ఆయన పరిధిలో 27 ప్రభుత్వ శాఖలు పనిచేస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆయా శాఖల విధులు పంచాయతీరాజ్ చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మంచి పనులు చేసే సమయంలో కొన్ని ఇబ్బందులు ఎదురైనా వాటిని సహనంతో ఎదుర్కోవాలని సర్పంచ్లకు సూచించారు. కార్యదర్శులు పనితీరు మెరుగుపడాలని, అధికారుల తీరుపై స్పందించిన ఎమ్మెల్యే కార్యదర్శులలో సుమారు 60 శాతం మంది బాగా పనిచేస్తుండగా 20% మంది నిర్లక్ష్యం వహిస్తున్నారని మరో 20 శాతం మంది గ్రామాలకు వెళ్లకుండానే విధులు నిర్వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి గ్రామపంచాయతీలో మూమెంట్ రిజిస్టర్ అమలు చేయాలని, కార్యదర్శి హాజరు కాకపోతే గలి హాజరుగా నమోదు చేసి కలెక్టర్కు రాతపూర్వకంగా ఫిర్యాదు చేయాలని ఆదేశించారు. మండలంలో మొత్తం 37 మంది కార్యదర్శులు ఉండగా ఇద్దరు సెలవుల్లో ఉన్నారని, ముగ్గురు గైర్హాజరైనట్లు గుర్తించామని తెలిపారు. వారికి సోకాజ్ నోటీసులు జారీ చేయాలని అధికారులు ఆదేశించారు. అలాగే సర్పంచులు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని నిర్లక్ష్యం చేస్తే చెక్ పవర్ రద్దు అయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. గ్రామాల్లో ఉపాధి హామీ పనులలో కూలీల సంఖ్య పెంచాలని టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, పనితీరులో అనేక లోపాలు ఉన్నాయని నిర్లక్ష్యంగా




వ్యవహరించే వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మొదటి సర్వసభ్య సమావేశంలోనే ప్రజాప్రతినిధులకు ఎజెండా అందించకపోవడం శోచనీయమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ప్రత్యేక అధికారి ఆర్డిఓ యాదగిరి, డిఆర్డిఏ పిడి ఓబులేష్, ఎంపీడీవో రవీంద్రరావు, తాసిల్దార్ సైదులు, పంచాయతీరాజ్ డిఇ చంద్రకళ, ఇన్చార్జి విద్యుత్ ఆంజనేయులు, డిఎల్పిఓ వెంకటప్రసాద్,సర్పంచులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## తెలుగు సాహితివనం కథ పురస్కారం అందుకున్న రత్నజానకి

**మందమర్రి, జులై 31,మీడియాటుడే.**



మందమరి పట్టణానికి చెందిన సుతుకు రత్న జానకి తెలుగు సాహితి వనం కథ పురస్కారం అందుకుంది.హైదరాబాద్ రవీంద్రభారతిలో తెలుగు సాహితివనం కథా పురస్కారం అందుకున్న సొత్తుకు రత్నజానకి ని శాలువతో సత్కరించిన మందమర్రి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి పుష్కరాలు అందుకుని మందమర్రి పట్టణానికి గర్వ కారణం అయ్యారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మంద తిరుమల్ రెడ్డి, ఎస్సి సెల్ మంచిర్యాల జిల్లా చైర్మన్ పైడిమల్ల నర్సింగ్, ఎర్ర రాజు, ఎండీ ఇషాక్, రాకం సంతోష్, రచర్ల గణేష్, ఎండీ జావిద్ ఖాన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ జిల్లాలో షీ టీం చర్యలు ముమ్మరం

### 9 మందిపై ఈ-పెట్టీ కేసులు నమోదు



**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 31:**
మహిళలు, బాలికల భద్రతకు మెదక్ జిల్లా పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు తెలిపారు. మహిళలపై వేధింపులు, ఈవ్‌టీజింగ్, అసభ్య ప్రవర్తన, సైబర్ వేధింపుల నివారణకు షీ టీం నిరంతరం నిఘా కొనసాగిస్తోందని పేర్కొన్నారు.జూలై నెలలో షీ టీం నిర్వహించిన ప్రత్యేక తనిఖీలు, నిఘా చర్యల్లో 77 మందిని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని కౌన్సెలింగ్ నిర్వహించినట్లు ఎస్పీ వెల్లడించారు. నిబంధనలు ఉల్లంఘించిన 9 మందిపై ఈ-పెట్టీ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.మహిళలు, బాలికల్లో చట్టాలపై అవగాహన పెంపొందించేందుకు జిల్లా వ్యాప్తంగా 46 అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు చెప్పారు. విద్యాసంస్థలు, ప్రజా ప్రదేశాల్లో నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో మహిళల భద్రత, అత్యవసర సేవలు, షీ టీం సేవలు, సైబర్ నేరాల నివారణపై అవగాహన కల్పించినట్లు వివరించారు.మహిళలు, బాలికలు ఎలాంటి వేధింపులకు గురైనా భయపడకుండా వెంటనే షీ టీం లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని ఎస్పీ సూచించారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచడంతో పాటు బాధితులకు తక్షణ సహాయం అందించి, నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.మహిళలు, బాలికల భద్రతకు ప్రజల సహకారం ఎంతో అవసరమని, ఎక్కడైనా వేధింపుల సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు. షీ టీం ద్వారా నిఘా, అవగాహన కార్యక్రమాలు, చట్టపరమైన చర్యలు నిరంతరం కొనసాగుతాయని ఆయన తెలిపారు.

## ఇందు గార్డెన్ నిర్మాణం అక్రమం అని కోర్ట్ తీర్పు.

**మందమర్రి, జులై 31,మీడియా టుడే.**



మందమర్రి మండలంలోని ఇందు గార్డెన్ వివాదాస్పద భూమి కేసులో ఉట్నూరు ట్రైబల్ కోర్టు కీలక తీర్పు వెలువరించింది.ఏజెన్సీ భూభాగంలో 1/70 యాక్టుకు వ్యతిరేకంగా, తప్పుడు సాదా బైనామా పత్రాలతో ఇందు గార్డెన్ ఫంక్షన్ హాల్‌ను అక్రమంగా నిర్మించినట్లు కోర్టు స్పష్టం చేసింది.రాజ్యాంగబద్ధమైన చట్టాలకు వ్యతిరేకంగా నిర్మించిన ఈ కట్టడంపై హిందూ గార్డెన్ యాజమాన్యం వేసిన అప్పీల్‌ను ఉట్నూరు ట్రైబల్ కోర్టు తిరస్కరించింది.గతంలో స్ డీ సీ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను యథాతథంగా అమలు చేయాలని మందమర్రి తహసీల్దార్ సతీష్ కుమార్ కు ఆదేశాలు జారీ చేసింది.గిరిజన హక్కుల కోసం గత పదేళ్లుగా ఆదివాసీలు చేస్తున్న సుదీర్ఘ పోరాటానికి న్యాయస్థానంలో విజయం దక్కింది.ఈ పోరాటంలో అండగా నిలిచిన గిరిజన, గిరిజనేతర నాయకులకు, ప్రజలకు నాయకపోడు సంఘం,ఆదివాసీ నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మెదక్ జిల్లాకు అండర్-19 ఎస్‌జీఎఫ్ఐ జిల్లా సెక్రటరీని వెంటనే నియమించాలి


### డీఐఈఓకు వినతి

**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 31**
మెదక్ జిల్లాకు అండర్-19 ఎస్‌జీఎఫ్ఐ (రాష్ట్రశీశ్రీ +ఖఎవం ఖీవనవతీ్‌ఆశీఱ శీట ×అఅఱఖు) జిల్లా సెక్రటరీని తక్షణమే నియమించాలని కోరుతూ తెలంగాణ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ అసోసియేషన్ నాయకులు శుక్రవారం జిల్లా విద్యాశాఖ అధికారి (డీఐఈఓ)కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర పునర్విభజన అనంతరం సిద్ధిపేట, సంగారెడ్డి జిల్లాల్లో అండర్-19 ఎస్‌జీఎఫ్ఐ జిల్లా సెక్రటరీలను నియమించి క్రీడా కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ, మెదక్ జిల్లాలో ఇప్పటివరకు సెక్రటరీని నియమించకపోవడం వల్ల క్రీడా కార్యకలాపాల నిర్వహణలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు.ఎస్‌జీఎఫ్ఐ నిబంధనల ప్రకారం అర్హత కలిగిన ప్రభుత్వ ఫిజికల్ డైరెక్టర్ లేదా ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయుడిని మెదక్ జిల్లా అండర్-19 ఎస్‌జీఎఫ్ఐ సెక్రటరీగా వెంటనే నియమించాలని కోరారు. విద్యార్థుల క్రీడా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ అంశంపై జిల్లా విద్యాశాఖ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరాజు, జిల్లా కార్యదర్శి మధు, రాష్ట్ర కార్యదర్శి మాధవరెడ్డి, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు విజయ్




కృష్ణ, గజేంద్రుల నర్సింలు, బసవరాజ్, కృష్ణ, శోభ, శృతి, గీతతో పాటు పలువురు ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**అమీన్ పూర్ ప్రతినిధి, మీడియా టుడే, జూలై 31 :**
అమీన్ పూర్ డివిజన్ పరిధిలోని కిష్టారెడ్డిపేట గ్రామంలో గల శ్రీశ్రీశ్రీ ఏడుపాయల దుర్గమ్మ తల్లి దేవాలయంలో శుక్రవారం నిర్వహించిన కళ్యాణ మహోత్సవం, బోనాల కార్యక్రమంలో పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్ పూర్ మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి,సీనియర్ నాయకులు సత్యనారాయణ, శ్రీనివాస్, దర్శన్, కుమ్మరి శాలివాహన సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఊర పండుగా ఏర్పాట్లపై సిపి సాయి చైతన్య క్షేత్రస్థాయి పర్యటన



**వీడియో టుడే ప్రతి రెడ్డి నిజామాబాద్ జిల్లా జూలై 31 :** నిజామాబాద్ నగరంలో ఆదివారం నిర్వహించనున్న ఊర పండుగకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేస్తున్నామని సీపీ సాయి చైతన్య పేర్కొన్నారు. నగరంలో ఆదివారం నిర్వహించనున్న ఊర పండుగకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నగరంలోని శుక్రవారం దేవతామూర్తులు తయారుచేసే ప్రాంతాలను, రహదారులను ఆయన పరిశీలించారు. సీపీ సాయిచైతన్య ఊర పండుగకు సంబంధించి దేవతామూర్తులు తయారవుతున్న కొండెంగ హన్మాండ్లు ఆలయం వద్ద తనిఖీలు నిర్వహించారు. అనంతరం అక్కడినుంచి గోల్హన్మాన్, సిర్నాపల్లి గడి తదితర ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఖిల్లా చౌరస్తా నుంచి దేవతామూర్తులు ఊరేగింపు సందర్భంగా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఖిల్లా చౌరస్తా నుంచి లక్ష్మీ మెడికల్, పులాంగ్, మహాలక్ష్మి నగర్ దుబ్బ ప్రాంతాల్లోను పోలీసు బందోబస్తు ఉంటుందన్నారు. ప్రజలు సైతం పోలీసులకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో సర్వ సమాజ్ కమిటీ ప్రతినిధి రామర్తి గంగాధర్, కార్పొరేటర్ మహేందర్, రామడుగు బాలకిషన్, నరేష్, సీఐలు సతీష్, శ్రీనివాస్ రాజ్, వన్ టౌన్ ఎస్ హెచ్ ఓ రఘుపతి, ఎస్సై యాదగిరి, సీసీఎస్ సీఐ, ఎస్బీ, ఇంటెలిజెన్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ శాఖా గ్రంథాలయ పని వేళలు పెంచాలి

**ప్రజాప్రతినిధులు, అధికారుల స్పందన కోసం నిరుద్యోగుల విజ్ఞప్తి.**




**సూర్యాపేట జిల్లా మీడియా టుడే, స్టాఫ్ రిపోర్టర్: జూలై 31.** హుజూర్ నగర్ పట్టణంలోని శాఖా గ్రంథాలయాన్ని సెలవులు, శుక్రవారం అనే పరిమితులు లేకుండా ప్రతిరోజూ 12 నుండి 14 గంటల పాటు తెరిచి ఉంచాలని నిరుద్యోగులు, పోటీ పరీక్షల అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు. రూ. 86 లక్షల ప్రజాధనంతో నిర్మించిన ఈ గ్రంథాలయం ప్రస్తుతం పరిమిత వేళల్లో మాత్రమే పనిచేస్తుండటంతో విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రభుత్వ లైబ్రరీ వేళలు తక్కువగా ఉండటం వల్ల తప్పనిసరి పరిస్థితుల్లో ప్రైవేటు స్టడీ సెంటర్లను ఆశ్రయించాల్సి వస్తోందని, లేదా ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని నిరుద్యోగ అభ్యర్థులు వాపోతున్నారు. దీనివల్ల తమపై తీవ్ర ఆర్థిక భారం పడటమే కాకుండా విలువైన సమయం కూడా వృథా అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.లిఈ సందర్భంగా విద్యార్థులు మరో ముఖ్యమైన విషయాన్ని స్పష్టం చేశారు: "గ్రంథాలయంలోని పుస్తకాలకు సంబంధించి మాకు ఎలాంటి బుక్స్ ఇవ్వకున్నా పర్వాలేదు, మా పుస్తకాలను మేమే తెచ్చుకుంటాం. లైబ్రరీ బుక్స్ అన్నీ భద్రంగా లాకర్‌లో పెట్టి రూమ్ తాళం వేసినా మాకేమీ అభ్యంతరం లేదు. మాకు కేవలం ప్రశాంతంగా చదువుకోవడానికి స్టడీ హాల్ (రీడింగ్ స్పేస్) మాత్రమే కేటాయించి, ఎక్కువ సమయం అందుబాటులో ఉంచండి" అని వేడుకుంటున్నా అధికారులు పట్టించుకోవడం లేదని నిరుద్యోగులు వాపోతున్నారు.లిస్థానిక ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, యువత ఆవేదనను అర్థం చేసుకోవాలని అభ్యర్థులు కోరుతున్నారు. తెలంగాణ భవిష్యత్తు అయిన యువత బంగారు బాటలు వేసుకునేందుకు ప్రజాప్రతినిధులు తమవంతు సహకారాన్ని అందించి, హుజూర్ నగర్ శాఖా గ్రంథాలయ వేళలను 12 నుండి 14 గంటలకు పెంచేలా చర్యలు తీసుకోవాలని హుజూర్ నగర్ ప్రాంత ప్రజాప్రతినిధులను, అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# నేడు అంబేద్కర్ మనవడు ఖమ్మం రాక

**-వెలుగుమట్ల ఇండ్లు కూల్చివేతకు నిరసనగా నేడు ఖమ్మంలో ర్యాలీ**

**-అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళన -విలేఖరుల సమావేశంలో**

**బీసీ ఎస్సీ, ఎస్టీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి పాడకండి రాంబాబు**




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి** వెలుగుమట్ల లో నిరుపేదల ఇండ్లు కూల్చివేతకు నిరసనగా నేడు ఖమ్మంలో పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ నిర్వహించనున్నట్లు బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి పొడకండి రాంబాబు తెలిపారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. వెలుగుమట్ల పేద ప్రజల ఇల్లు కూల్చడం దుర్మార్గపు చర్యను ఖండిస్తూ బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ విశారదన్ మహరాజ్ నేతృత్వంలో మహా ధర్నా అమర నిరాహార దీక్షల ఫలితంగా వెలుగుమట్లలోనే ప్రభుత్వం 311 మందికి ఇళ్ల స్థలాలు ఇవ్వడం మిగతా 500 మందికి ఆయా కారణాల చేత వారికి ఇవ్వకపోవడం దారుణం అని ఉన్నారు. మిగిలిన వారికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సుదీర్ఘ పోరాట ఫలితంగా వారికి కూడా ఇస్తామని ముందుకు రావడంమే కానీ వెలుగుమటలు కాకుండా వేరే ప్రాంతంలో ఇవ్వటాన్ని నిరసిస్తూ వెలుగుమట్లలోనే వారికి కూడా ఇల్లు ఇవ్వాలని ఆగస్టు ఒకటి మధ్యాహ్నం 12 గంటలకు జడ్పీ సెంటర్ వరకు వెలుగుమట్ల బాధితులతో భారీ నిరసన ర్యాలీని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చర్యల వల్ల గుడిసె వాసులకు తీరని అన్యాయం చేశారని ఆరోపించారు. నేడు ఖమ్మంలో జరిగే నిరసన ర్యాలీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మనవడు భీమ్రావు యశ్వంత్ అంబేద్కర్, మాజీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్, బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ విశారదన్ మహరాజ్ ఎందరో ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరు కానున్నట్లు తెలిపారు. ప్రజాతంత్ర అభ్యుదయ మానవతావాదులు హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.బాధితురాలు సుమలత మాట్లాడుతూ ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే వెలుగుమట్లలో ఇల్లు ప్రకటించకపోతే రాహుల్ గాంధీ ఇల్లు ముట్టడి చేస్తామని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో కేతవరపు కృష్ణారావు , వెలుగుమట్ల బాధితులు వట్టే ఉదయ్, ఎండీ అమిత్, మట్ట నవ్య, మౌనిక, పోలూరి రాము, శివరాత్రి కృష్ణ, బుజ్జి నరసింహారావు, హసీనా, డి. రాము, వేముల కోటేశ్వరరావు, ఖదీర్ పాషా తదిరులు పాల్గొన్నారు.

# భద్రాచలం వద్ద రెండో ప్రమాద హెచ్చరిక

**- క్షేత్రస్థాయిలో వరద పరిస్థితులను పరిశీలించిన కలెక్టర్ అంకిత్, ఎస్పీ రోహిత్ రాజు**

**- ప్రజల భద్రతే ప్రాధాన్యం.. అధికారులు అప్రమత్తంగా ఉండాలి -- కలెక్టర్**



**భద్రాచలం,జూలై 31(మీడియా టుడే):** భద్రాచలం వద్ద గోదావరి నది నీటిమట్టం 48 అడుగులకు చేరుకుని రెండో ప్రమాద హెచ్చరిక జారీ అయిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ శుక్రవారం క్షేత్రస్థాయిలో వరద పరిస్థితులను పరిశీలించారు. వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించి అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.మొదట విస్తా కాంప్లెక్స్ స్లూయిస్ వద్ద వరద నీటి పారుదల పరిస్థితిని పరిశీలించిన కలెక్టర్, మోటార్ల పనితీరుపై ఇరిగేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. వరద నీరు వేగంగా బయటకు వెళ్లేలా మోటార్లను నిరంతరం నిర్వహించాలని, ఎలాంటి సాంకేతిక లోపాలు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అనంతరం గోదావరి కరకట్టపై నుంచి వరద ఉధృతిని, స్నాన ఘాట్ల పరిస్థితిని పరిశీలించారు. గోదావరిలోకి ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజలను అనుమతించవద్దని, ప్రమాద ప్రాంతాల్లో నిరంతర నిఘా కొనసాగిస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలని పోలీసు, రెవెన్యూ అధికారులను ఆదేశించారు.కూనవరం--భద్రాచలం ప్రధాన రహదారిపై వరద నీటి ప్రభావాన్ని కూడా పరిశీలించిన అధికారులు, రహదారుల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. రాకపోకలకు అంతరాయం కలిగే అవకాశం ఉన్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

**53 అడుగులకు చేరితే మూడో ప్రమాద హెచ్చరిక.**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరిలో వరద ప్రవాహం వేగంగా పెరుగుతోందన్నారు. ప్రస్తుతం భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 48 అడుగులకు చేరుకోవడంతో రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం 11,44,645 క్యూసెక్కుల వరద నీరు దిగువకు ప్రవహిస్తోందని, నీటిమట్టం 53 అడుగులకు చేరితే మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేయనున్నట్లు వెల్లడించారు.లోతట్టు ప్రాంతాల పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ప్రజలను ముందుగానే అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించిన కలెక్టర్, అవసరమైతే ఆలస్యం చేయకుండా పునరావాస కేంద్రాలకు తరలించేలా అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉంచామని తెలిపారు. పునరావాస కేంద్రాల్లో తాగునీరు, ఆహారం, విద్యుత్, పారిశుధ్యం, వైద్య సేవలు, మహిళలు, చిన్నారులు, వృద్ధులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని సంబంధిత శాఖలకు ఆదేశించారు.రెవెన్యూ, పోలీసు, ఇరిగేషన్, పంచాయతీరాజ్, మున్సిపల్, వైద్య, విద్యుత్ తదితర శాఖలు సమన్వయంతో పనిచేస్తూ వరద ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. జిల్లా యంత్రాంగం పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తోందని, ఎన్‌డీఆర్ఎఫ్ (చీణ=ఖీ), ఎస్‌డీఆర్ఎఫ్ (ూణ=ఖీ), డీఆర్ఎఫ్ (ణ=ఖీ) బృందాలు పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు.ప్రజల సహాయార్థం భద్రాచలం ఫ్లడ్ కంట్రోల్ రూమ్ 24 గంటల పాటు పనిచేస్తోందని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో 08744-241950 ఫోన్ నంబర్ లేదా 9392919743 వాట్సాప్ నంబర్ ద్వారా సమాచారం అందించాలని సూచించారు. వదంతులను నమ్మకుండా అధికారిక సమాచారాన్నే విశ్వసించాలని, అధికారులు ఇచ్చే సూచనలను తప్పనిసరిగా పాటించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.సెల్ఫీలు, వీడియోల కోసం వరద ప్రాంతాలకు వెళ్లొద్దు: ఎస్పీ రోహిత్ రాజు.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ, గోదావరి వరద ఉధృతి అధికంగా ఉన్నందున ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ గోదావరిలోకి దిగరాదని, సెల్ఫీలు, వీడియోల కోసం ప్రమాద ప్రాంతాలకు వెళ్లి ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టుకోవద్దని హెచ్చరించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే ఫ్లడ్ కంట్రోల్ రూమ్ లేదా 100 నంబర్‌కు సమాచారం అందించి పోలీసు సహాయం పొందాలని సూచించారు. జిల్లా పోలీసు యంత్రాంగం ఇతర శాఖలతో సమన్వయంతో ప్రజల భద్రతకు అవసరమైన అన్ని చర్యలు చేపడుతోందని తెలిపారు.ఈ పర్యటనలో ఇరిగేషన్ ఎస్ఈ మహేశ్వరరావు, దేవస్థానం ఈవో దామోదర్‌రావు, భద్రాచలం తహసీల్దార్ రామకృష్ణ, మిషన్ భగీరథ ఈఈ తిరుమలేష్, ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, డీఆర్ఎఫ్ బృందాల అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పోలీస్ కానిస్టేబుల్ రిక్రూట్ మెంట్‌లో జిల్లా నిరుద్యోగులకు అన్యాయం ఏఐవైఎఫ్




**మీడియా టుడే, జూలై31/ఆలేరు ఆర్సీ:** అఖిలభారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ ఆత్మకూరు(ఎం)మండల నిర్మాణ మహాసభ శుక్రవారం రోజు అల్లంశెట్టి వెంకటేష్ అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎల్లంకి మహేష్ పేరబోయిన మహేందర్ మాట్లాడుతూ ఈనెల 29వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినటువంటి పోలీసు రిక్రూట్మెంట్ నోటిఫికేషన్ లో కోడ్ నెంబర్ 21 సివిల్ కానిస్టేబుల్ మరియు కోడ్ నెంబర్ 22 ఏఆర్ కానిస్టేబుల్ జాబితాలో యాదాద్రి భువనగిరి జిల్లా లేకపోవడంవల్ల జిల్లాకు సంబంధించిన నిరుద్యోగుల్లో ఆందోళన మొదలైంది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 2021 డిసెంబర్ 317 జీవో ప్రకారం యాదాద్రి భువనగిరి జిల్లా, రాచకొండ పరిధిలో నల్గొండ సూర్యాపేట ఇతర జిల్లాలకు చెందిన పలువురు కానిస్టేబుళ్లు యాదాద్రి జిల్లాలో విధులకు కేటాయించబడ్డారు. ఈ కేటాయింపు పారదర్శకంగా జరగలేదన్నారు. అనంతరం ప్రభుత్వం పోలీస్ వ్యవస్థను పునర్వ్యవస్థీకరించి యాదాద్రి భువనగిరి జిల్లాను రాచకొండ కమిషనరేట్ పరిధి నుండి వేరు చేసినప్పటికీ ఇతర జిల్లాలకు చెందిన కానిస్టేబుల్లను వారు సంబంధిత స్థానిక కేడర్లకు బదిలీ చేయకపోవడం వల్ల నల్లగొండ సూర్యాపేట జిల్లాలో గణనీయమైన ఖాళీలు ఏర్పడ్డాయి కానీ యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన నిరుద్యోగులకు అన్యాయం జరిగిందన్నారు. వెంటనే ఇతర జిల్లాల నుంచి వచ్చిన కానిస్టేబుళ్లను సంబంధిత స్థానిక కేడర్లకు బదిలీ చేసి వాస్తవిక ఖాళీలను గుర్తించి నోటిఫికేషన్ వెయ్యాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 8 9 10 తేదీలలో యాదగిరిగుట్టలో జరిగే అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ రాష్ట్ర 3వ మహాసభలు, యువజన ప్రదర్శనను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా ఎండి అంజద్, ఉపాధ్యక్షులుగా భాష బోయిన నరేందర్, ప్రధాన కార్యదర్శిగా అల్లంశెట్టి వెంకటేష్,సహాయ కార్యదర్శిగా శ్రీరామోజు నవీన్, తాళ్లపల్లి కోశాధికారిగా మద్రిపల్లి సతీష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ మహాసభలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు,మండల కార్యదర్శి మారుపాక వెంకటేష్, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి నహీం, సిపిఐ పట్టణ కార్యదర్శి మజ్జిగ నరసయ్య, దామోదర్ రెడ్డి, సోహేల్, మల్లేష్, గణేష్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# 40 ఏళ్ల సేవకు ఘన వీడ్కోలు

**- ఉద్యోగానికి విరమణ... ఉద్యమానికి కాదు: వై. రాంగోపాల్**




**మణుగూరు ,జూలై 31(మీడియా టుడే):** సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) మణుగూరు బ్రాంచ్ కార్యదర్శి కామ్రేడ్ వై. రాంగోపాల్ 40 సంవత్సరాల 2 నెలల సుదీర్ఘ సేవ అనంతరం ఉద్యోగ విరమణ చేయగా, పీకేఓసీ--2లో ఆయనకు ఘన సన్మాన సభ నిర్వహించారు. బదిలీ కోల్ పిలర్‌గా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించి ఓవర్‌మెన్‌గా పదోన్నతి పొందిన ఆయన, ఏఐటీయూసీలో సాధారణ కార్యకర్తగా మొదలై ఫిట్ సెక్రటరీ, అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి, బ్రాంచ్ కార్యదర్శి, సెంట్రల్ సెక్రటరీ, ఇండియన్ మైన్స్ వర్కర్స్ ఫెడరేషన్ (×వీఔఖీ) సభ్యుడిగా పలు బాధ్యతలు నిర్వహించారు. అవినీతి, పక్షపాతం లేని కార్మిక నాయకుడిగా మణుగూరు డివిజన్‌లో ప్రత్యేక గుర్తింపు పొందారు.ఉద్యోగ విరమణ సందర్భంగా ఏఐటీయూసీ బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఏఐటీయూసీ జెండాలతో, డీజే వాయిద్యాల మధ్య కార్యకర్తలు, కార్మికులు, కాంట్రాక్టు కార్మికులు పాల్గొని పీకేఓసీ--2 వరకు భారీ ప్రదర్శన చేపట్టారు. అనంతరం వై. రాంగోపాల్, విమల దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాంగోపాల్ మాట్లాడుతూ, తనపై చూపిన ప్రేమ, ఆప్యాయతకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. "ఉద్యోగానికి మాత్రమే విరమణ... కార్మిక ఉద్యమానికి కాదు. కార్మికుల కోసం ఎప్పటికీ అందుబాటులో ఉంటాను" అని స్పష్టం చేశారు.సన్మాన కార్యక్రమంలో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా, ఏఐటీయూసీ--ఎస్‌సీడబ్ల్యూయూ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య, సెంట్రల్ కార్యదర్శి వీరస్వామి, పీకేఓసీ ప్రాజెక్టు అధికారి బస్వోజు శ్రీనివాసాచారి, సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు, కార్మికులు, కాంట్రాక్టు కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని రాంగోపాల్‌కు ఘనంగా వీడ్కోలు పలికారు.

# ఉధమ్ సింగ్ వర్ధంతి



**మందమర్రి, జులై 31,మీడియాటుడే.** భారత స్వాతంత్ర్య సమరయోధుడు ఉధమ్ సింగ్ వర్ధంతిని మందమర్రి పట్టణంలోని మాజీ ఆర్మీ జవాన్ ప్రస్తుత ఎస్ అండ్ పిసి ఉద్యోగి రాజేష్ పివ్ హాల్, రాణి పివ్ హాల్ దంపతులు శుక్రవారం తన నివాసంలో ఉధమ్ సింగ్ వర్ధంతిని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాజేష్ పివ్ హాల్, రాణి పివ్ హాల్ దంపతులు మాట్లాడుతూ..ఉధమ్ సింగ్ భారతదేశానికి చెందిన ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు ఉధమ్ సింగ్ జలియన్‌వాలా బాగ్ హత్యాకాండకు ప్రతీకారంగా లండన్‌లో మైఖేల్ ఓ డయ్యర్‌ను హతమార్చి అమరుడయ్యారు.డిసెంబర్ 26, 1899న పంజాబ్ రాష్ట్రం సంగ్రూర్ జిల్లా సునమ్ నగరంలో జన్మించారు. (అసలు పేరు షేర్ సింగ్).చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోవడంతో అమృత్‌సర్‌లోని ఖల్సా అనాథాశ్రమంలో పెరిగారు. అక్కడ సిక్కు ఆచారాల ప్రకారం ఉధమ్ సింగ్ అని పేరు పెట్టారు. భగత్ సింగ్ భావాల ద్వారా తీవ్రంగా ప్రభావితమై గదర్ పార్టీలో చేరి స్వాతంత్ర్య పోరాటం లో పాలుపంచుకున్నారు. జలియన్‌వాలా బాగ్ ప్రతీకారం ఏప్రిల్ 13, 1919లో అమృత్‌సర్‌లో జరిగిన జలియన్‌వాలా బాగ్ దారుణ మారణకాండను ఉధమ్ సింగ్ స్వయంగా చూశారు. దీనికి ప్రధాన కారకుడైన పంజాబ్ మాజీ లెఫ్టినెంట్ గవర్నర్ మైఖేల్ ఓ డయ్యర్‌ను అంతం చేయాలని శపథం చేశారు.21 సంవత్సరాల పాటు ప్రణాళిక వేసి, మార్చి 13, 1940న లండన్‌లోని కాక్స్టన్ హాల్‌లో సమావేశం జరుగుతుండగా మైఖేల్ ఓ డయ్యర్‌ను కాల్చి చంపారు.పేరు మార్పు, మరణశిక్ష విచారణ సమయంలో తన పేరును రామ్ మొహమ్మద్ సింగ్ ఆజాద్ అని ప్రకటించుకున్నారు. ఇది భారతదేశంలోని ప్రధాన మతాల ఐక్యతను, దేశభక్తిని సూచిస్తుంది. బ్రిటిష్ ప్రభుత్వం ఆయనకు మరణశిక్ష జూలై 31, 1940న లండన్‌లోని పెంటన్‌విల్లే జైలులో ఉరితీశారన్నారు. ఇలాంటి స్వాతంత్ర్య సమరయోధుల జీవిత చరిత్రను మనం ఆదర్శంగా తీసుకొని భావితరాలకు తెలియజేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి. రఫీ సంఖ్యా శంకర్, జార్జ్ అశోక్, పురుషోత్తం సదానందం, కే. ఆనంద్, కె. రియాన్సిక, తదితరులు పాల్గొన్నారు.

## వేతన శ్రేణి (Pay Scale) కోసం BGRAM G ఉద్యోగుల పెన్‌డౌన్ ఢ షట్‌డౌన్ నిరసన



**నేరేడుచర్ల మీడియా టుడే, రిపోర్టర్: జూలై 31.**
VBGRAM G కింద పనిచేస్తున్న ఉద్యోగులకు తగిన వేతన శ్రేణి (Pay Scale) మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ, రాష్ట్ర VBGRAM G JAC ఇచ్చిన పిలుపు మేరకు ఈ రోజు నుంచి ఉద్యోగులు పెన్‌డౌన్ మరియు షట్‌డౌన్ నిరసన కార్యక్రమాన్ని చేపడుతున్నారు. VBGRAM + కార్యక్రమాల అమలులో ఉద్యోగులు కీలక పాత్ర పోషిస్తూ, గ్రామీణాభివృద్ధి మరియు ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో నిరంతరం సేవలందిస్తు న్నప్పటికీ, తమకు తగిన వేతన శ్రేణి లేకపోవడం వల్ల ఉద్యోగులు ఆర్థికంగా, సామాజికంగా ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని వారు తెలిపారు. ప్రభుత్వం వెంటనే VBGRAM G ఉద్యోగుల న్యాయమైన డిమాండ్‌ను పరిశీలించి, తగిన ్రాఖు౧ ాఝ్రశ్రీవ మంజూరు చేయాలని ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం తమ సమస్యను పరిష్కరించే వరకు శాంతియుతంగా తమ నిరసన కార్యక్రమాలను కొనసాగిస్తామని జీూజ నాయకులు మరియు ఉద్యోగులు స్పష్టం చేశారు. మా సేవలకు గుర్తింపు కావాలి… మా హక్కుగా Pay Scalవ కావాలి.

## రక్తదానం, మరొకరికి ప్రాణదానం

### డి ఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ దగ్గుపాటి బాబురావులి



హుజూర్ నగర్ ఓ హాస్పిటల్ లో మహిళకు ా పాజిటివ్ రక్తం అత్యవసరంగా కావాలని డి ఎస్ ఆర్ ట్రస్ట్ ను సంప్రదించగా తక్షణమే స్పందించి ట్రస్ట్ చైర్మన్ దగ్గుపాటి బాబురావు వెంటనే స్పందించి బ్లడ్ ఫోన్ చేసి రామ్ శెట్టి ఉపేందర్ నాయుడు చెమటముతో వెంటనే వెళ్లి రక్త దానం చేయడం జరిగింది ఉపేందర్ అన్న ఇప్పటికి 29వ సారి రక్తదానం చేయడం జరిగింది. ఈసందర్భంగా ట్రస్ట్ చైర్మన్ దగ్గుపాటి బాబురావు మాట్లాడుతూ రక్తం అవసరం వున్నా ప్రతి ఒక్కరికి డిఎస్ఆర్ ట్రస్ట్ అన్ని వేళలా అందుబాటులో ఉంటుంది అని తెలుపుతూ, ప్రతి ఒక్కరు మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయాలనీ అన్నారు.

## ఆగస్టు 3 లోపు ప్రతి ఓటరు గణన ఫారాన్ని సమర్పించేలా రాజకీయ పార్టీలు సహకరించాలి

**-జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**-గణన ఫారాలు సమర్పించని వారి పేర్లు ముసాయిదా ఓటరు జాబితా నుంచి తొలగించబడే అవకాశం**

**-=బూత్ స్థాయి ఏజెంట్లు క్షేత్రస్థాయిలో బూత్ స్థాయి అధికారులకు సహకరించాలి**




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో ప్రతి ఓటరు గణన ఫారాన్ని ఆగస్టు 3 లోపు తప్పనిసరిగా సమర్పించేలా రాజకీయ పార్టీలు చురుకుగా సహకరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పిలుపునిచ్చారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ జిల్లాలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం సమర్థవంతంగా కొనసాగుతోందన్నారు. 31,967 మంది మృతి చెందిన ఓటర్లు, 10,060 డబుల్ ఎంట్రీలు, 94 వేల మంది శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు మారిన ఓటర్లుగా గుర్తించినట్లు చెప్పారు. ఇంకా సుమారు 31 వేల మంది ఓటర్లు గణన ప్రక్రియకు స్పందించడం లేదని, వీరిలో అధిక సంఖ్యలో ఖమ్మం నగరానికి చెందిన వారు ఉన్నారని తెలిపారు. గణన ఫారాలు పూరించి ఇవ్వని పక్షంలో సంబంధిత ఓటర్ల పేర్లు ముసాయిదా ఓటరు జాబితా నుంచి తొలగించబడే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఒకవేళ పేరు ముసాయిదా జాబితాలో లేకపోతే అనంతరం అవసరమైన ధృవపత్రాలతో ఫారం-6 ద్వారా తిరిగి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఎన్నికల నమోదు అధికారులు రాజకీయ పార్టీలకు అవసరమైన సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందిస్తున్నారని, రాజకీయ పార్టీలు కూడా తమ కార్యకర్తలు, మద్దతుదారులను చైతన్యపరచి గడువులోగా గణన ఫారాలు సమర్పించేలా చూడాలని కోరారు. శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు మారిన ఓటర్లు ఆయా ప్రాంతాల్లో ఓటరుగా నమోదు అయ్యారా లేదా అనే విషయాన్ని కూడా రాజకీయ పార్టీలు తమ స్థాయిలో నిర్ధారించాలని సూచించారు. జిల్లాలో అందిన సుమారు 10 లక్షల గణన ఫారాల్లో 42 వేల మంది ఓటర్ల మ్యాపింగ్ పూర్తి కాలేదని, వారికి భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన 11 గుర్తింపు పత్రాల్లో ఏదో ఒకటి సమర్పించేందుకు నోటీసులు జారీ చేయనున్నట్లు తెలిపారు. ధృవీకరణ పత్రం అవసరమైన వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే జారీ చేస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని మొత్తం 1,460 పోలింగ్ కేంద్రాల్లో 677 కేంద్రాల్లో 100 శాతం గణన ఫారాల డిజిటలైజేషన్ పూర్తయిందని, మరో 544 కేంద్రాల్లో 95 శాతం, 158 కేంద్రాల్లో 90 శాతం డిజిటలైజేషన్ పూర్తయిందని తెలిపారు. మిగిలిన పోలింగ్ కేంద్రాల్లో కూడా 100 శాతం డిజిటలైజేషన్ పూర్తి చేసేందుకు అధికారులు కృషి చేస్తున్నారని తెలిపారు. బూత్ స్థాయి ఏజెంట్లు (బీఎల్ఏలు) క్షేత్ర స్థాయిలో బూత్ స్థాయి అధికారులకు (బీఎల్వోలు) సహకరించి ప్రతి ఓటరు సరైన వివరాలతో గణన ఫారం సమర్పించేలా చూడాలని సూచించారు. ఆగస్టు 3 గణన ఫారాల సమర్పణకు చివరి తేదీ అని, ఆగస్టు 10న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురిస్తామని తెలిపారు. సెప్టెంబర్ 9 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాలను స్వీకరించి, అక్టోబర్ 8 నాటికి వాటిని పరిష్కరించి, అక్టోబర్ 12, 2026న తుది ఓటరు జాబితాను ప్రచురిస్తామని వెల్లడించారు. ఈ సమావేశంలో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ పారస్ కుమార్, డీఆర్వో సి. హెచ్. రామ్మూర్తి, ఖమ్మం ఆర్డీఓ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి డి. సౌజన్య, బీఆర్ఎస్ ప్రతినిధులు రమేష్, వేణుగోపాల్, వెంకటరావు, బీజేపీ ప్రతినిధి రాజేష్, టీడీపీ ప్రతినిధి కృష్ణప్రసాద్, బీఎస్పీ ప్రతినిధి రామయ్య, ఆప్ ప్రతినిధి సుబ్బారావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పౌరహక్కుల దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న డివిఎంసి సభ్యులు దాసరి తిరుమలేష్



**మీడియా టుడే, జూలై31/ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలం రాగిభావి గ్రామంలో ఆర్.ఐ ఇంద్రకుమార్ ఆధ్వర్యంలో జరిగిన పౌరహక్కుల దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా ఎస్సి ఎస్టీ విజిలెన్స్ అండ్ మనిటరింగ్ కమిటీ సభ్యులు దాసరి తిరుమలేష్. కార్యక్రమంలో వారు మాట్లాడుతూ గ్రామంలో అన్ని కులాలు సమానమేనని కుల వివక్షత అనే పదమే రాకుండా ఊరంతా కలసి మెలసి ఉండాలని గ్రామంలోని దళిత కాలనీ లలో సుమారుగా 40 సంవత్సరాల క్రితం నిర్మించుకున్న ఇంటిపై నుండి సుమారుగా 5,6 సంవత్సరాల క్రితం కాలనిలో ఉన్న విద్యుత్ సమస్యను పరిష్కరించడం కోసం ఈ ఇంటిపైనుండి విద్యుత్ వైర్లు తీశారు కానీ తీగల కింద ఇల్లు నిర్మించుకోలేదని వెంటనే సంబందిత అధికారులు అట్టి వైర్లు తొలగించాలని కోరుతూ గత ప్రభుత్వం ఇక్కడ దళితులకు మూడేకరాల భూమి పంపిణి చేశారని అట్టి భూములకు నిత్యం దారి సమస్యలతో దళిత రైతులు ఇబ్బంది పడుతున్నారని రెవిన్యూ అధికారులు వెంటనే హద్దులు తేల్చి సమస్య పరిష్కరం చెయ్యాలని కోరారు. ఈ భూములకు ఎస్సి కార్పొరేషన్ ద్వారా బోర్లు వేయించారు కానీ విద్యుత్ లైన్ తీయించి నీటిని అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా ఎస్సి కార్పొరేషన్ ఈడీని సమావేశంలోనే ఫోన్ చేసి కోరడం జరిగింది. జిల్లాలో బెస్ట్ అవైలబుల్ స్కీమ్ ద్వారా ప్రైవేట్ స్కూల్లల్లో చదివే విద్యార్థులకు ప్రభుత్వం నుండి బకాయిలు రాకపోవడంతో బలవంతంగా మొదటి క్లాస్ వాళ్ళను మాత్రమే తీసుకున్నారని ఐదవ తరగతి విద్యార్థులకు జిల్లా యంత్రాంగం ఇప్పటి వరకు దరఖాస్తులు తీసుకొని డ్రా తియ్యకపోవడంతో ఆ పిల్లలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని వెంటనే అట్టి సమస్యను ప్రభుత్వం జిల్లా కలెక్టర్ పరిష్కరించాలని కోరారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న దాసరి తిరుమలేష్ ని మరియు గ్రామ సర్పంచ్ మరియు ఇతర అధికారులను శాలువాలతో సత్కారించిన రాంపాక కర్ణాకర్ మరియు గ్రామస్తులు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శ్రీవాణి చంద్రశేఖర్ రెడ్డి, డిఈ రామావత్ మంగులాల్, పంచాయతీ రాజ్ ఏఈ దేగవత్ శివ, పంచాయతీ సెక్రెటరీ గజ్జి చంద్రశేఖర్, జీపీఓ ప్రవీణ్, ఏఎన్ఎం పార్వతి, ఆశావర్కర్ నవ్య, అంగన్‌వాడీ టీచర్ స్వప్న, రేషన్ డీలర్ వెంకటరెడ్డి, వార్డు సభ్యులు ఎలుగు యాదిరెడ్డి, కరుణాకర్, నర్సింగరావు, అన్నపూర్ణ, పూజ ఉపేందర్ గ్రామస్తులు చంద్ర శేఖర్ రెడ్డి, రాంపాక మల్లేష్, బండారి యాదయ్య, చంద్రయ్య, అమృతరెడ్డి, సాలమ్మ, వెంకటమ్మ, స్వాతి, అనూష, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణతో పూర్తిగా ఉనికి కోల్పోయిన మాల సామాజిక వర్గం

### తెలంగాణలో ఆంధ్రాలో వెంటిలేటర్ పై ఉన్న మాల సామాజిక వర్గం

**మహబూబ్నగర్ మీడియా టుడే ప్రతినిధి:**
స్థానిక ప్రెస్ క్లబ్ నిర్వహించిన మీడియా సమావేశంలో మాల మహానాడు నాయకులు ఆర్ఎస్ రత్నాకర్ మాట్లాడుతూ రాజకీయ పార్టీలపై విమర్శలు చేశారు. నమ్ముకున్న కాంగ్రెస్ పార్టీఏ గొంతు కోసింది ఎస్సీ వర్గీకరణ పేరుతో దళితుల పై దేశవ్యాప్తశీగా రాజకీయ కుట్ర!!. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పార్లమెంట్లో చట్టం చేసేంతవరకు నిరంతరం శాంతియుత పోరాటం కొనసాగుతుంది. అసలు ఈ ఎస్సీ వర్గీకరణను శాంపుల్ గా పంజాబ్ హర్యానాలో మొట్టమొదటిగా ఈ దేశంలో చేసింది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే, వర్గీకరణ కు బీజం కాంగ్రెస్ పార్టీ వేస్తే దీన్ని దేశం మొత్తం చేశాడు మన మోడీ సాబ్, నిజానికి ఎస్సీ రిజర్వేషన్ వల్ల వందలో 1-2 కి బెనిఫిట్ జరుగుతోంది, ఇది కూడా అధికారిక లెక్క కాదు, ఈ వందలో యిద్దరికిచ్చే ఈ ఫలాలను, సమన్యాయం, సామాజిక న్యాయం పేరుతో దేశవ్యాప్తంగా ఎస్సీ లిస్టులో ఉన్న 1108 ఎస్సీ కులాలకు ఎలా పంచుతారు మోడీ గారు? అలాగే ఈ రెండు సీట్లను తెలుగు రాష్ట్రాల్లో 59 ఎస్సీ కులాలకు చంద్రబాబు, రేవంత్ రెడ్డి ఎలా పంచుతారు? ఇది దళితుల ఐక్యతపై కుట్ర కాదా అని ప్రశ్నిస్తూ ఉన్నాను, సామాజిక న్యాయం దళితులకు ఇచ్చే రిజర్వేషన్లలో మాత్రమేనా ఈ దేశ సంపదలో అక్కర్లేదా? మోడీ చంద్రబాబు రేవంత్ రెడ్డి క్యాబినెట్లో మంత్రి పదవుల విషయంలో సామాజిక న్యాయం అక్కర్లేదా? మాల వర్గం పై కుట్ర చేస్తుంటే , ఎస్సీ వర్గీకరణ చట్టాలు అయిపోయినవి కదా, ఇక చేసేదేముందని అనుకోకండి మిత్రులారా, ప్రజల తలుచుకుంటే ఏ చట్టాలైన ప్రభుత్వాలు ప్రజాస్వామ్యంలో వెనక్కి తీసుకోవాల్సిందే, తెలుగు రాష్ట్రాల్లో అన్ని రాజకీయ పార్టీలు మాల సామాజిక వర్గాన్ని టార్గెట్ చేసి తొక్కేస్తా ఉంటే మాల ప్రజా ప్రతినిధులు నోరు మెదపకపోవడం, ఘోరం అన్యాయం, చెంచా గిరికి అలవాటు పడ్డ మాల నాయకులు రాజకీయ పార్టీలకు విశ్వాసంగా ఉన్నారే తప్ప జాతి పట్ల విశ్వాసంగా లేరన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలి, తెలుగు రాష్ట్రాల్లో ఏ నాడు ఎదుర్కొనటువంటి గడ్డు పరిస్థితిని మాల సామాజిక వర్గం ఈరోజు ఎదుర్కొంటూ ఉంది, పూర్తిగా తెలుగు రాష్ట్రాల్లో




మన కులం తన ఉనికిని కోల్పోఇంది , శాంతియుత పోరాటానికి సిద్ధం కండి మిత్రులారా అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీరం సతీష్ కుమార్, తలారి రాజన్న, ఎడ్ల కృష్ణయ్య, కానుగడ్డ యాదయ్య కాశయ్య, భైరం పల్లి నారాయణ, బోగరి విజయ్ కుమార్, అనిమల్ల నరహరి నానీ, చిన్నా తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ రాష్ట్ర స్థాయి సమీక్ష సమావేశం

### -పాల్గొన్న ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజండ్ల సాయికుమార్

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి**
యువజన కాంగ్రెస్ సంస్థను క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడం, భవిష్యత్తు కార్యా చర ణను రూపొందించడం లక్ష్యంగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డిఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజండ్ల సాయికుమార్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వేజండ్ల సాయికుమార్ మాట్లాడుతూ, యువజన కాంగ్రెస్ సంస్థను గ్రామ స్థాయి వరకు మరింత బలోపేతం చేయడానికి ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయంతో



పనిచేయాలని పిలుపునిచ్చారు. యువత సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. సమావేశంలో సంస్థాగత బలోపేతానికి సంబంధించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రతి నెల 1వ తేదీ నుండి 10వ తేదీ వరకు అసెంబ్లీ స్థాయి సమీక్ష సమావేశాలు, 20వ తేదీ నుండి 30వ తేదీ వరకు జిల్లా స్థాయి సమీక్ష సమావేశాలు నిర్వహించాలని, నిర్వహించిన ప్రతి సమావేశాన్ని 'విత్- ఐవై సి' యాప్‌లో తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాలని నిర్ణయించారు. అదేవిధంగా పట్టణ ప్రాంతాల్లో యువజన కాంగ్రెస్ కార్యకలాపాలను విస్తరించడం, సర్ అంశంపై కార్యాచరణ చేపట్టడం, అలాగే ఆగస్టు నెలాఖరు నాటికి గ్రామ స్థాయి వరకు అన్ని యువజన కాంగ్రెస్ కమిటీలను పూర్తి చేయడం లక్ష్యంగా రాష్ట్ర కమిటీ నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర నాయకత్వం నిర్దేశించిన లక్ష్యాలను విజయవంతంగా అమలు చేసి, యువజన కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయడానికి ఖమ్మం జిల్లా నుంచి పూర్తి స్థాయిలో కృషి చేస్తామని వేజండ్ల సాయికుమార్ తెలిపారు.

## ఇస్మాయిల్ ఆశయాలను ముందుకు తీసుకెళ్ళాలి

**మీడియా టుడే, జూలై31/ఆలేరు ఆర్సీ:**
ఎండి ఇస్మాయిల్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి. కామ్రేడ్ ఎండి ఇస్మాయిల్ అడ్వకేట్ మూడవ వర్ధంతి స్మారక సభ సందర్భంగా సిపిఐ ఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ అధ్యక్షతన స్మారక సభ నిర్వహించడం జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య హాజరై మాట్లాడుతూ కామ్రేడ్ ఇస్మాయిల్ పేదరికం నుండి వచ్చి ఎస్ఎఫ్ఐ స్టూడెంట్ ఆర్గనైజేషన్ లో ఆకర్షితులై సిపిఎం పార్టీలో పనిచేస్తూ అంచలంచలుగా ఐలు జిల్లా కార్యదర్శిగా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా గుర్తింపు తెచ్చుకున్నాడు. న్యాయ వృత్తిని ఎంచుకొని పేద ప్రజలకు న్యాయం చేయాలని ఉద్దేశంతో కోర్టులో నిరుపేదలకు గాని పార్టీ సంబంధించిన కేసులు గాని వాదించేవాడు. ముఖ్యంగా భువనగిరి పట్టణంలో ఎస్ఎఫ్ఐ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లడంలో తన వంతు పాత్ర నిర్వహించారు. గురువుగా సంగు నరేంద్రతో మరియు గద్దె నరసింహ, సంగు రవీందర్, ఉదయగిరి శ్రీనివాసుతో కలిసి ఉద్యమ ఎదుగుదలకు ముఖ్యపాత్ర వహించారు. నిలబడిందంటే భువనగిరి పట్టణంలో సిపిఎం పార్టీ లాయర్ గా కొత్త బుచ్చిరెడ్డి సలహాలు తీసుకొని ముందుకెళ్లేవారు ఇస్మాయిల్ ను ఆదర్శంగా తీసుకొని నేటి యువత, యువతులు ముందుకెళ్లాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి ఎం డి జహంగీర్ జిల్లా సెక్రటేరియట్ సభ్యులు కొండమడుగు నరసింహ బట్టుపల్లి అనురాధ మాటూరి బాలరాజ్ జల్లెల పెంటయ్య బురుగు కృష్ణారెడ్డి దాసరి పాండు కల్లూరు మల్లేష్ గుండేటి శ్రీనివాస్ చారి పట్టణ సెక్రటేరియట్ సభ్యుడు వనం రాజు ఇస్మాయిల్ కుమారుడు ఎండి నేహాల్ కమిటీ సభ్యులు వల్దాస్ అంజయ్య, చింతల శివ, రాహుల్,





లలిత, ప్రజా సంఘాల నాయకులు దయ్యాల నరసింహ, పల్లెర్ల అంజయ్య, జయరాములు, ఈర్ల ముత్యాలు, లౌడియా రాజు, అన్నం పట్ల కృష్ణ, ఏదునూరి మల్లేష్, కొత్త లక్ష్మయ్య, నరాల నరసింహ పాల్గొన్నారు.

## రేషన్ కార్డుదారులకు గుడ్ న్యూస్


### 3 నెలల బియ్యం ఒకేసారి పంపిణీ..!!

**ములుగు జిల్లా జులై31(మీడియా టుడే)**



రేషన్ కార్డు లబ్ధిదారుల విషయంలో రాబోయే వర్షాల వల్ల దృష్ట్యా ఒకేసారి మూడు నెలల సరిపడా రేషన్ బియ్యం లబ్ధిదారులకు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆగస్టు , సెప్టెంబర్ మరియు అక్టోబర్ 2026 ఈ మూడు నెలలకు సంబంధించిన బియ్యం ఆగస్టు నెలలోనే పంపిణీ జరిగేలా చూడాలని , జులై చివరి వారంలోనే వర్షాల వల్ల రాబోయే రోజుల్లో వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ఈ నేపథ్యంలో రాబోయే వర్షాలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకుంది. బిదేశవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్రంలోనే రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నారు. ఒక్కో లబ్ధిదారుడికి నెలకు 6 కిలోల చొప్పున సన్నబియ్యం తెలంగాణ ప్రభుత్వం పంపిణీ చేస్తోంది. ములుగు జిల్లాలో దాదాపు 1 లక్ష 3 వేలకి పైగా కార్డులు ఉన్నాయి. ఒకేసారి మూడు నెలలకు సరిపడ కోటా 5,514 మీం బియ్యం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినదని, తగు ఏర్పాట్లు చేసినామని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి సయ్యద్ షా ఫైసల్ హుస్సైని తెలియపరిచినారు. బిఒకేసారి మూడు నెలలకు సంబంధించి ఒక్కో కార్డుదారుడు 3 సార్లు వేలి ముద్ర (థంబ్) వేయాల్సి ఉందని, దీనికి తోడు సర్వర్ సమస్యలు రాకుండా తగు చర్య లు తీసుకుంటున్నామనిజిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి తెలియపరిచినారు.

## ప్రజా సమస్యలను పరిష్కరించాలని అచ్చంపేట ఎమ్మెల్యేకి వినతి



**మీడియా టుడే నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (జులై 31):**
నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండల పరిధిలోని మార్లపాడ్ తండా గ్రామానికి సంబంధించిన ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ శుక్రవారం అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ కి మార్లపాట్ తండా సర్పంచ్ రామావత్ జ్యోతి భాస్కర్ మరియు ఉపసర్పంచ్ బుజ్జి చందు కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. గ్రామ ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, తక్షణ చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేని వినతిలో కోరారు.

# జవులా(బి) గ్రామంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ధ్వంసం

తానూర్ మండలం జవులా (బి) గ్రామంలో దొంగలు హల్‌చల్ చేశారు. గురువారం రాత్రి విద్యుత్ సరఫరా నిలిచిపోయిన సమయాన్ని ఆసరాగా చేసుకుని, రైతు మహాదేవ్ పొలంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను దొంగలు ధ్వంసం చేశారు. అందులోని విలువైన కాపర్ వైర్లను అపహరించుకెళ్లారు.?శుక్రవారం ఉదయం పొలానికి వెళ్లిన రైతు, మోటార్ ఆన్ చేయడానికి ప్రయత్నించగా ట్రాన్స్‌ఫార్మర్ ధ్వంసమై ఉండటాన్ని గమనించి తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. పంట పొలాలకు నీరందించే సమయంలో ఇలా జరగడంతో రైతు ఆందోళన చెందుతున్నారు. బాధితుడు వెంటనే అధికారులకు, పోలీసులకు సమాచారం అందించారు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

## ఉప్పల్ ప్రెస్ క్లబ్ డైరీ-2026ను తెలంగాణ రక్షణ సేన ఉప్పల్ ఇన్‌చార్జ్ శ్రామన్ దేవ్‌కు అందజేత



**ఉప్పల్, జూలై 31 (మీడియా టుడే ప్రతినిధి):** ఉప్పల్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో రూపొందించిన డైరీ--2026ను నూతనంగా తెలంగాణ రక్షణ సేన ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా నియమితులైన పంజిరాయ్ శ్రామన్ దేవ్కు ప్రెస్ క్లబ్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వడ్డేపల్లి కిషోర్, ప్రధాన కార్యదర్శి ఆనంద్ నరసింహారెడ్డి, ఉపాధ్యక్షులు ఇడపాక సురేష్, బోడ ప్రవీణ్, యాదగిరి గౌడ్, ప్రతినిధులు మోజో రమేష్, యాకూబ్ పాషా, వెంకట్తో పాటు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రామన్ దేవ్ మాట్లాడుతూ, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ సమాజానికి సేవ చేస్తున్న పాత్రికేయుల సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ఉప్పల్ ప్రెస్ క్లబ్ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ క్లబ్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

## వట్టిపల్లి పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తుల వితరణ: దాతల ఉదారతకు అభినందనలు




**జగదేవ్‌పూర్, జూలై 31 ( మీడియా టూడే):** జగదేవ్‌పూర్ మండలం వట్టిపల్లి గ్రామ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్థానిక దాతలు ఉచితంగా క్రీడా దుస్తులను అందజేశారు. వట్టిపల్లి గ్రామ వాస్తవ్యులైన విశ్రాంత ప్రధానోపాధ్యాయులు తాదూరి నరసింహారెడ్డి, ములుగు విశ్రాంత మండల విద్యాశాఖాధికారి తాదూరి రాంరెడ్డి, అమెరికాలో సాంకేతిక నిపుణులుగా పనిచేస్తున్న తాదూరి నరేష్ రెడ్డి గార్లు సంయుక్తంగా ఈ వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. తాదూరి నరసింహారెడ్డి గారి ధర్మపత్ని స్వర్గీయ జయశ్రీ గారి జ్ఞాపకార్థం వారు విద్యార్థులకు ఈ దుస్తులను బహుకరించి తమ ఉదారతను చాటుకున్నారు.

**ముందుకు నడిపించిన విద్యా కమిటీ చైర్మన్:**
ఈ వితరణ కార్యక్రమానికి "బాలవికాస విద్యా కమిటీ" చైర్మన్ శ్రీ తాదూరి వెంకటరామిరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. పాఠశాల విద్యార్థుల అవసరాలను దాతల దృష్టికి తీసుకెళ్లి, వారి ద్వారా ఈ క్రీడా దుస్తులను ఇప్పించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. చైర్మన్ చూపిన ఈ చొరవ పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**పాఠశాల బృందం కృతజ్ఞతలు:**
విద్యార్థుల క్రీడా నైపుణ్యాలను ప్రోత్సహించడానికి మరియు పాఠశాల అభివృద్ధికి తోడ్పడిన దాతల కుటుంబ సభ్యులకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి డి. సరోజ, ఉపాధ్యాయ బృందం హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులపై ప్రేమాభిమానాలతో ఈ సాయం అందించడం ఎంతో అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విజయ భాస్కర్‌రెడ్డి, పరుషరాములు, బాలనర్సింహారెడ్డి, మల్లయ్య, బాపురెడ్డి, రవి రాజు తదితరులు పాల్గొని దాతలను ఘనంగా అభినందించారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలి

**హెచ్.ఆర్. మోహన్**

**ఆగస్టు 3లోగా ఎన్యూమరేషన్ ఫారమ్‌లు సమర్పించాలని విజ్ఞప్తి**

**ప్రతి ఓటరు తన ఓటు హక్కును పరిరక్షించుకోవాలని పిలుపు**



**ఉప్పల్, జూలై 31 ( మీడియా టుడే ప్రతినిధి):** ఆగస్టు 3 వరకు కొనసాగనున్న ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమాన్ని ఉప్పల్ నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) దళిత విభాగం అధికార ప్రతినిధి హెచ్.ఆర్. మోహన్ విజ్ఞప్తి చేశారు. ప్రతి ఓటరు తన ఓటు హక్కును పరిరక్షించుకునేందుకు ఎన్యూమరేషన్ ఫారమ్‌ను తప్పనిసరిగా సమర్పించాలని, అలాగే అవసరమైతే క్లెయిమ్‌లు, అభ్యంతరాలకు సంబంధించిన దరఖాస్తులను కూడా గడువు ముగియకముందే అందజేయాలని ఆయన కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, దానిని పరిరక్షించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు, ముఖ్యంగా నాచారం ప్రాంత ప్రజలతో పాటు ఉప్పల్ నియోజకవర్గంలోని ప్రతి అర్హ ఓటరు సకాలంలో ఎన్యూమరేషన్ ఫారమ్‌ను సమర్పించి తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని హెచ్.ఆర్. మోహన్ పిలుపునిచ్చారు.

# తెలంగాణ రాష్ట్ర సేన ఉప్పల్ ఇన్‌చార్జిగా పంజిరాయ్ శ్రామన్ దేవ్

**కీలక బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్ఠానం**

**పార్టీ బలోపేతానికి క్షేత్రస్థాయిలో పనిచేయాలని నాయకుల ఆకాంక్ష**

**ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం.. నిబద్ధతతో పనిచేస్తానన్న శ్రామన్ దేవ్**



**ఉప్పల్, జూలై 31 (మీడియా టుడే ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర సేన ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జిగా పంజిరాయ్ శ్రామన్ దేవ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో పలువురు పార్టీ నాయకులు ఆయనను అభినందించి, నూతన బాధ్యతల్లో విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు ఈగ సంతోష్ కుమార్ ముదిరాజ్ మాట్లాడుతూ, పార్టీ అధిష్ఠానం శ్రామన్ దేవ్‌కు కీలక బాధ్యతలు అప్పగించడం అభినందనీయమన్నారు. ఆయన నాయకత్వంలో ఉప్పల్ నియోజకవర్గంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఒడేరా సంఘం రాష్ట్ర నాయకుడు ఉరుసు బాలకృష్ణ, టీఆర్ఎస్ ఉప్పల్ సీనియర్ నాయకులు కృష్ణా నాయక్, రంగ శేఖర్ గౌడ్, సంఘీ శ్రీనివాస్, కాయ శంకర్, కటారి సతీష్ తదితరులు మాట్లాడుతూ పార్టీ విస్తరణకు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. నూతన ఇన్‌చార్జ్ పంజిరాయ్ శ్రామన్ దేవ్ మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన తెలంగాణ రాష్ట్ర సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ బాధ్యతను ప్రజాసేవకు లభించిన అవకాశంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. ఉప్పల్ నియోజకవర్గంలో పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అని, వారి సహకారంతో పార్టీ ఆశయాలను ప్రతి ఇంటికీ చేరవేసి సంస్థ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని పంజిరాయ్ శ్రామన్ దేవ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# డివిజనల్ పరిపాలన అధికారి సేవలు చిరస్మరణీయం

**జిల్లా కలెక్టర్ బోర్డ్‌డే హేమంత్ సహదేవరావు**



**ములుగు కలెక్టరేట్ జులై31(మీడియా టుడే)** డివిజనల్ పరిపాలన అధికారిగా అల్లోజు రమాదేవి అందించిన సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ బోర్డ్‌డే హేమంత్ సహదేవరావు అన్నారు. శుక్రవారం ములుగు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో డివిజనల్ పరిపాలన అధికారి అల్లోజు రమాదేవి పదవీ విరమణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బోర్డ్‌డే హేమంత్ సహదేవరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ సేవలో డివిజనల్ పరిపాలన అధికారి అల్లోజు రమాదేవి అంకితభావంతో, క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ సహచర ఉద్యోగులకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఉద్యోగ జీవితంలో అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన డివిజనల్ పరిపాలన అధికారి అల్లోజు రమాదేవి మాట్లాడుతూ, ఉద్యోగ జీవితంలో తనకు సహకరించిన అధికారులు, సహచర ఉద్యోగులు, సిబ్బంది ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగిగా ప్రజలకు సేవ చేసే అవకాశం లభించడం ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు. విధి నిర్వహణలో ఎదురైన సవాళ్లను అధికారుల మార్గదర్శకత్వం, సహచర ఉద్యోగుల సహకారంతో అధిగమించగలిగానని తెలిపారు. తనపై ప్రేమాభిమానాలు చూపి పదవీ విరమణ కార్యక్రమాన్ని నిర్వహించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ బోర్డ్‌డే హేమంత్ సహదేవరావు అల్లోజు రమాదేవిని శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణవేణి, ఏవో అల్లం రాజ్ కుమార్, మహేష్ బాబు, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రామంతాపూర్ యువకుడు అదృశ్యం.. మిస్సింగ్ కేసు నమోదు

**మానసిక ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న యువకుడు**

**ఆచూకీ తెలిపిన వారికి పోలీసుల విజ్ఞప్తి**



**ఉప్పల్, జూలై 31 (మీడియా టుడే ప్రతినిధి):** ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రామంతాపూర్ వెంకటరెడ్డి నగర్‌కు చెందిన గోకుల యశ్వంత్ (29) అదృశ్యమైన ఘటనపై పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. కేసు నం. 1005/2026గా నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గోకుల నర్సింగ్‌రావు ఫిర్యాదు మేరకు, మానసిక ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన కుమారుడు గోకుల యశ్వంత్ ఈ నెల 25వ తేదీ మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో ఇంట్లో ఎవరికీ చెప్పకుండా వెళ్లిపోయాడు. అనంతరం కుటుంబ సభ్యులు బంధువులు, పరిసర ప్రాంతాల్లో గాలించినప్పటికీ అతడి ఆచూకీ లభించలేదు. దీంతో ఉప్పల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. యశ్వంత్ గుర్తింపు వివరాలు: ఎత్తు 5 అడుగుల 11 అంగుళాలు, నలుపు రంగు చర్మం, గుండ్రటి ముఖం, తెలుగు మాట్లాడగలడు. బయటకు వెళ్లే సమయంలో నలుపు రంగు చెక్స్ షర్ట్, తెలుపు రంగు ప్యాంట్ ధరించి ఉన్నాడు. యశ్వంత్ ఆచూకీ తెలిసిన వారు ఉప్పల్ పోలీస్ స్టేషన్ను 8712662697 లేదా 8712664295 నంబర్లలో సంప్రదించాలని పోలీసులు కోరారు.

# ఉపాధ్యాయుల అంతర్జాతీయ ఎక్స్పోజర్ విజిట్ (ఫేస్11) ఎంపిక షెడ్యూల్ విడుదల

**జిల్లా విద్యాధికారి**



**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూలై 31):** ఉపాధ్యాయుల అంతర్జాతీయ ఎక్స్‌పోజర్ విజిట్ ( ఫేజ్-××) ఎంపికకు షెడ్యూల్ విడుదలపాఠశాల విద్యాశాఖ, తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించనున్న టీచర్ ఇంటర్నేషనల్ ఎక్స్‌పోజర్ విజిట్ ఉ ఎడ్యుకేషనల్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రాము ( ఫేజ్-××) కొరకు నాగర్‌కర్నూల్ జిల్లా నుండి 06 మంది ఉత్తమ ఉపాధ్యాయులు/ ప్రధానోపా ాధ్యాయులు /ప్రిన్సిపాల్‌లను ఎంపిక చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ ఉ చైర్మన్, సమగ్ర శిక్ష, నాగర్‌కర్నూల్ ఆదేశాల మేరకు జిల్లా విద్యాశాఖ అధికారి ఉ ఎక్స్-అఫీషియో జిల్లా ప్రాజెక్టు అధికారి, సమగ్ర శిక్ష, నాగర్‌కర్నూలు తెలిపారు. ఈ ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల మేరకు జిల్లా స్థాయి నిపుణుల కమిటీ ద్వారా నిర్వహించబడుతుంది .ఎంపికలో ాప్కాల్.సంర్వక్రమంతేదీ1దరఖాస్తుల్వకరణ31.07.2026 నుండి 04.08.2026 వరకుదరఖాస్తుల పరిశీలనమరియుధృవీకరణ05.08.20263తుదిఎంపిక06.08.2026అర్హులైన అభ్యర్థులుప్రభుత్వ, జిల్లా పరిషత్, టీజీఎంఎస్ (టీజీమ్స్), టీఆర్ఈఐఎస్ (ట్రేస్) పాఠశాలలలో పనిచేస్తున్న అర్హత కలిగిన ప్రధానో పాధ్యాయులు, ప్రిన్సిపాల్‌లు, స్కూల్ అసిస్టెంట్లు ఎస్ ఏ పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్లు (పిజిటి) (టీఎస్ హెచ్ఎం), సెకండరీ గ్రేడ్ టీచర్లు (ఎస్జిటి) ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్లు (టీజీటీ) ప్రభుత్వం నిర్దేశించిన అర్హతలు, సేవా ప్రమాణాలు మరియు అవసరమైన ధృవపత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హత కలిగిన ఉపాధ్యాయులు/ప్రధానోపాధ్యాయ ు/ప్రిన్సిపాల్‌లు సంబంధిత మండల విద్యాధికారి (ఎంఈఓ) ద్వారా మాత్రమే దరఖాస్తులను సమర్పించవలెను. ఈ కార్యక్రమానికి సంబంధించిన పూర్తి మార్గదర్శకాలు, అర్హతలు, దరఖాస్తు నమూనా మరియు ఇతర వివరాలు జిల్లా విద్యాశాఖ వెబ్‌సైట్ అందుబాటులో ఉన్నాయని. ఏవైనా సందేహాలు లేదా మరిన్ని వివరాల కోసం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలోని శ్రీ బి. కిరణ్ కుమార్, ఏ ఎం ఓ ని 9010192288 నంబరులో సంప్రదించగలరని. జిల్లా విద్యాధికారి ఎక్స్-అఫీషియో జిల్లా ప్రాజెక్టు అధికారి, సమగ్ర శిక్ష, నాగర్‌కర్నూలు వారు శుక్రవారం ఒక ప్రకటన తెలిపారు.

# ఆపరేషన్ ముస్కాన్‌లో బాల కార్మికులపై ఉక్కుపాదం

**ఉప్పల్ సబ్‌డివిజన్‌లో 80 మంది బాలలు, బాలికల రక్షణ**

**యజమానులపై కేసులు నమోదు.. భారీ మొత్తంలో పరిహారం డిపాజిట్‌కు ఆదేశాలు**

**ఉప్పల్, నాచారం, కుషాయిగూడ పోలీస్ స్టేషన్ల పరిధిలో విస్తృత తనిఖీలు**






**ఉప్పల్, జూలై 31 ( మీడియా టుడే ప్రతినిధి):** బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన లక్ష్యంగా మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలో చేపట్టిన 12వ విడత ఆపరేషన్ ముస్కాన్లో ఉప్పల్ సబ్‌డివిజన్ పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించి బాల కార్మికులను గుర్తించారు. మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ఉప్పల్ సబ్‌డివిజన్ ఏసీపీ వై. వెంకటరెడ్డి, ఉప్పల్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ వై. రామలింగారెడ్డి పర్యవేక్షణలో, ఎల్బీనగర్ ఏహెచ్‌టీయూ బృందం, టీమ్ ఇన్‌చార్జి కె. ఇద్దయ్య నేతృత్వంలోని రెస్క్యూ బృందాలు ఈ ప్రత్యేక తనిఖీలు నిర్వహించాయి. తనిఖీల్లో బాల కార్మికులు, బాల్య వివాహాలకు గురయ్యే పిల్లలను గుర్తించి రక్షించడంతో పాటు, బాల కార్మికులను పనిలో పెట్టుకున్న యజమానులపై కేసులు నమోదు చేశారు. ఆపరేషన్‌లో భాగంగా ఉప్పల్ పోలీస్ స్టేషన్‌లో 15 ఎఫ్ఐఆర్‌లు, 21 జీడీలు, నాచారం పోలీస్ స్టేషన్‌లో 9 ఎఫ్ఐఆర్‌లు, 14 జీడీలు, కుషాయిగూడ పోలీస్ స్టేషన్‌లో 5 ఎఫ్ఐఆర్‌లు, 6 జీడీలు నమోదు చేశారు. మొత్తం 80 మంది బాలురు, బాలికలను రక్షించి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (సీడబ్ల్యూసీ) చైర్‌పర్సన్ ఎదుట హాజరుపరిచారు. కేసుల స్వభావాన్ని బట్టి సంబంధిత యజమానులపై చట్టపరమైన చర్యలు చేపట్టడంతో పాటు, ఒక్కో బాధిత బాలుడి పేరిట రూ.18 వేల నుంచి రూ.40 వేల వరకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో జమ చేయాలని ఆదేశించినట్లు పోలీసులు వెల్లడించారు.

## వేతన శ్రేణి(పేస్కేల్)కోసం విబిజీరామ్‌జీ ఉద్యోగుల పెన్‌డౌన్ మరియు షట్‌డౌన్ నిరసన

మీడియా టుడే,జూలై 31/ఆలేరు ఆర్సీ:



యాదాద్రి భువనగిరి జిల్లాలో విబిజీ రామ్ జీ కింద పనిచేస్తున్న (ఎఫ్.టీ.ఈ కలిగిన ఏపీఓలు, ఈసీలు, టీఏలు, కంప్యూటర్ అపరేటర్లు) ఉద్యోగులకు తగిన వేతన శ్రేణి (పేస్కేల్) మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ, రాష్ట్ర విబి జీ రామ్ జీ(ఎఫ్.టీ. ఈ కలిగిన ఏపీఓలు, ఈసీలు, టీఏలు,కంప్యూటర్ అపరేటర్లు)జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం రోజు నుంచి ఉద్యోగులు పెన్‌డౌన్ మరియు షట్‌డౌన్ నిరసన కార్యక్రమాన్ని చేపట్టటం జరిగింది. విబి జీ రామ్ జీ కార్యక్రమాల అమలులో ఉద్యోగులు కీలక పాత్ర పోషిస్తూ, గ్రామీణాభివృద్ధి మరియు ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో నిరంతరం సేవలందిస్తు న్నప్పటికీ, తమకు తగిన వేతన శ్రేణి(పే స్కేల్) లేకపోవడం వల్ల ఉద్యోగులు ఆర్థికంగా, సామాజికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు తెలిపారు. ప్రభుత్వం వెంటనే విబి జీ రామ్ జీ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్‌ను పరిశీలించి, తగిన పేస్కేల్ మంజూరు చేయాలని ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం తమ సమస్యను పరిష్కరించే వరకు శాంతియుతంగా తమ నిరసన కార్యక్రమాలను కొనసాగిస్తామని జేఏసీ నాయకులు మరియు ఉద్యోగులు స్పష్టం చేశారు.మా సేవలకు గుర్తింపు కావాలి... మా హక్కుగా పేస్కేల్ కావాలి అని వారు అన్నారు. ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలోని విబిజీ రామ్ జీ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసిన(ఏఫ్ టీ ఈ ఉద్యోగులు)ఏపీఓ రమేష్, టీఏలు మల్లేష్, యాదిరెడ్డి, శ్రీశైలం, నిర్మల, కంప్యూటర్ అపరేటర్లు శ్రావణ్ కుమార్, మజీద్.

## భద్రాచల ఆలయ నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

- భక్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం

- ట్రాఫిక్, వరద పరిస్థితులపై ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని ఆదేశాలు.



భద్రాచలం, జూలై 31 (మీడియా టుడే): గోదావరి వరదల నేపథ్యంలో భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం పరిసరాల్లో కొనసాగుతున్న ఆలయ నిర్మాణ పనులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతి, వరదల ప్రభావం, భక్తుల భద్రతకు చేపడుతున్న చర్యలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ముందుగా ఆలయ నిర్మాణ ప్రాంతాన్ని సందర్శించిన ఎస్పీ, కొనసాగుతున్న పనులను పరిశీలించి గోదావరి నీటిమట్టం పెరుగుతున్న నేపథ్యంలో నిర్మాణ పనుల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని రకాల భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ సామగ్రి, యంత్రాలు, విద్యుత్ పరికరాలను సురక్షిత ప్రాంతాల్లో భద్రపరచడంతో పాటు వరద పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.భద్రాచలానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ట్రాఫిక్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్పీ పేర్కొన్నారు. పార్కింగ్ ఏర్పాట్లు, అత్యవసర మార్గాలను అందుబాటులో ఉంచడం, రద్దీ ప్రాంతాల్లో అదనపు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం, నిర్మాణ పనుల కారణంగా వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాలను సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.వరద పరిస్థితుల దృష్ట్యా ట్రాఫిక్ మళ్లింపులపై ప్రజలకు ముందుగానే సమాచారం అందించాలని, భక్తులు ఇబ్బందులు పడకుండా పోలీసు శాఖ, దేవస్థానం అధికారులు, ఇతర ప్రభుత్వ శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఎస్పీ ఆదేశించారు. భక్తులు, స్థానిక ప్రజల భద్రతకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో పరిస్థితులను నిరంతరం సమీక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో దామోదర్ రావు, భద్రాచలం డీఎస్పీ అరుణ్ కుమార్, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, సీఐ నాగరాజు, ఆలయ నిర్మాణ అధికారులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## రామన్నపేటలో అడిషనల్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే, జూలై 31: రామన్నపేట,ప్రతినిధి



అడిషనల్ కలెక్టర్,భాస్కర్ రావు స్థానిక సంస్థలు రామన్నపేట మండలంలో ఆకస్మికంగా పర్యటన చేసి జనంపల్లి రెసిడెన్షియల్ హాస్టల్ ను,ఏరియా హాస్పిటల్,ఎంపీడీఓ కార్యాలయం ను తనిఖీ చేసినారు,జనంపల్లి లో కోతుల సమస్య లేకుండా, సోలార్ ఫెన్సింగ్ మరమ్మత్తు,ఎస్టిమేషన్ వేయాలి అని ఏ ఈ పంచాయతీ రాజ్ ని,నీటి సమస్య లేకుండా చూడాలి అని,ఏ ఈ మిషన్ భగీరథ ని,ఆదేశించారు.పక్కన రైతు భూమి లో పెరిగిన చెట్లను,తొలగించాలని కార్యదర్శి ని ఆదేశించారు. ఏరియా హాస్పిటల్ లో సూపరింటెండెంట్ ఎక్కడ కెళ్లారు,అని పై అధికారులకు తెలియ చేసినారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఆవుల రాములు,ఏ ఈ లు ఆశిష్ రాఘవ,సందీప్, పంచాయతీ కార్యదర్శి సైదిరెడ్డి,అయ్యప్పరెడ్డి పాల్గొన్నారు.

## కర్కపట్లలో పౌర హక్కుల దినోత్సవం

-మర్కుక్ ఏఎస్ఐ మల్లేశం,ఆర్ఐ బాలయ్య



మర్కుక్ జూలై 31(మీడియా టూ డే ) సిద్ధిపేట జిల్లా మర్కుక్ మండలం కర్కపట్ల గ్రామంలో సర్పంచ్ కవిత నర్సింలు ఆధ్వర్యంలో శుక్రవారం పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు .దళిత,గిరిజనుల హక్కుల పరిరక్షణ అంటరానితనం నిర్మూలనపై ఎస్ఐ మల్లేశం,ఆర్ఐ బాలయ్యతో కలిసి ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని,కుల వివక్షను రూపుమాపి,దళితులకు,బలహీన వర్గాలకు రక్షణ కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.బాల్య వివాహాలు,మాదకద్రవ్యాలు మరియు కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడటం,ఎస్సీ,ఎస్టీల ప్రగతి మరియు సామాజిక సమానత్వం కోసం అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ యండి అన్వర్,కార్యదర్శి సిద్దేశ్వర్, వార్డు సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కడెం ప్రాజెక్టు పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- అధికారులు నిరంతరం పరిస్థితిని పర్యవేక్షించాలి: జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్ జిల్లా కడెం మండలం మీడియా టుడే) జూలై 31, 2026

నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా శుక్రవారం కడెం ప్రాజెక్టును ఆకస్మికంగా సందర్శించి పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో కడెం ప్రాజెక్టు పరిసర ప్రాంతాల ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం, ప్రస్తుత నీటి నిల్వ, ఇన్‌ఫ్లో, ఔట్‌ఫ్లో వివరాలను ఇరిగేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు, రానున్న రోజుల్లోనూ వర్షాలు కొనసాగే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని అధికారులు అప్రమత్తంగా ఉండి పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించాలని సూచించారు. ప్రాజెక్టు దిగువ ప్రాంతాల గ్రామాల ప్రజలకు నీటి విడుదలకు సంబంధించిన సమాచారాన్ని ముందుగానే అందించి అప్రమత్తం చేయాలని సూచించారు. ప్రాజెక్టు అధికారులు నిరంతరం అందుబాటులో ఉంటూ నీటి మట్టం, ప్రవాహ పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రాజెక్టు గేట్లు, నీటి ప్రవాహ ప్రాంతాలు, ఇతర ప్రమాదకర ప్రాంతాల్లోకి అనధికార వ్యక్తులు ఎవరూ ప్రవేశించకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. భవిష్యత్ అవసరాలు, వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రాజెక్టులో నీటి నిర్వహణను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని అధికారులకు సూచించారు. అనంతరం ఖానాపూర్ పట్టణంలోని హైటెక్ సిటీ మైనారిటీ వసతి గృహానికి వెళ్లే మార్గంలో భారీ వర్షాలకు దెబ్బతిన్న రహదారిని కలెక్టర్ పరిశీలించారు. వసతి గృహ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నిత్యావసర వస్తువులు, అవసరమైన సామగ్రిని నిరంతరం అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ సహాయక చర్యలను వేగవంతం చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ పర్యటనలో ఖానాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ అంకం మౌనిక, నీటిపారుదల శాఖ అధికారులు జగదీష్, రాజేంద్ర ప్రసాద్, ప్రవీణ్ కుమార్, వీరన్న, మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్, తహశీల్దార్లు ఖాజా మొయినుద్దీన్, సుజాత, , ఎంపీడీఓ రాధా రాథోడ్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 99 జీవో రద్దు చేసి 116 ఎకరాల కొప్పునూరు

# గ్రామ ఉమ్మడి భూమిని ప్రజలకే అప్పగించాలి

చిన్నంబావి మండల అఖిలపక్ష రౌండ్ టేబుల్‌లో ఏకగ్రీవ డిమాండ్

ఆగస్టు 4న భారీ బహిరంగ సభ.. వెనక్కి తగ్గేది లేదని హెచ్చరిక



చిన్నంబావి, మీడియా టుడే న్యూస్ జూలై 31

కొప్పునూర్ గ్రామ పరిధిలోని 116 ఎకరాల 10 గుంటల కొప్పునూరు గ్రామ ఉమ్మడి భూమిపై ప్రభుత్వం జారీ చేసిన 99 జీవోను వెంటనే రద్దు చేసి, ఆ భూమిని గ్రామ ప్రజలకే అప్పగించాలని అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. చిన్నంబావి మండల కేంద్రంలోని సునీత ఫంక్షన్ హాల్‌లో రైతు కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాలు, కుల సంఘాల ప్రతినిధులు పాల్గొని ప్రభుత్వ వైఖరిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ, గ్రామ ప్రజల పూర్వీకులు ఇంటింటికీ చందాలు సేకరించి కొనుగోలు చేసిన ఈ భూమిని 99 జీవో పేరుతో స్వాధీనం చేసుకునే ప్రయత్నం ప్రజల హక్కులను కాలరాయడమేనని ఆరోపించారు. పశువుల మేత, గ్రామ అవసరాలు, భావితరాల ప్రయోజనాల కోసం కొనుగోలు చేసిన ఈ ఉమ్మడి ఆస్తిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం సమంజసం కాదన్నారు. 99 జీవోను తక్షణమే రద్దు చేసి గ్రామ ప్రజల హక్కులను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

**ప్రజల హక్కులపై దాడి: కేశిరెడ్డి చిన్నారెడ్డి**

బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు కేశిరెడ్డి చిన్నారెడ్డి మాట్లాడుతూ, గ్రామ సమిష్టి ఆస్తిపై ప్రభుత్వం హక్కు చెలాయించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. ప్రజల ఆస్తిని కాపాడాల్సిన ప్రభుత్వమే దానిని స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేయడం బాధాకరమన్నారు. ఒకప్పుడు ఈ భూమిని ఫెన్సింగ్ వేసి పశువుల మేత కోసం పరిరక్షించారని గుర్తు చేశారు.నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం వలసలు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందని, ఉన్నత విద్యావంతులు అవకాశాల కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే 99 జీవోను ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో ప్రజలతో కలిసి దశలవారీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కేసులు పెట్టినా ఉద్యమం ఆగదని స్పష్టం చేశారు.

**ప్రజల ఆస్తిపై కన్నేస్తే ప్రజలే తీర్పు చెబుతారు: కురువ చిన్న మల్లయ్య**

బీజేపీ రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య మాట్లాడుతూ, గ్రామ ప్రజల పేరిట నమోదైన భూమిపై ప్రభుత్వం హక్కు చెలాయించడం అన్యాయమన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించాల్సిన ప్రభుత్వం వారి ఆస్తులపై కన్నేయడం సమర్థనీయం కాదన్నారు. 99 జీవోను రద్దు చేసి గ్రామ హక్కులను పునరుద్ధరించాలని, అలాగే 98 జీవో ప్రకారం శ్రీశైలం నిర్వాసితులకు ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

**పూర్వీకుల ఆస్తిని కాపాడటం అందరి బాధ్యత: కేశిరెడ్డి వెంకటరమణ**

మాజీ జెడ్పీటీసీ కేశిరెడ్డి వెంకటరమణ మాట్లాడుతూ, పూర్వీకులు భావితరాల కోసం సమకూర్చిన ఉమ్మడి ఆస్తిని పరిరక్షించడం ప్రతి గ్రామస్తుడి బాధ్యత అని అన్నారు. ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం తగదన్నారు.



**98 జీవో అమలు చేసి నిర్వాసితులకు న్యాయం చేయాలి: వర్ధమాన్ రామకృష్ణ**

వర్ధమాన్ రామకృష్ణ మాట్లాడుతూ, 116 ఎకరాల 10 గుంటల భూమి పరిరక్షణ కోసం రాజకీయాలకు అతీతంగా గ్రామ ప్రజలందరూ ఒక్కతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. 99 జీవోకు బదులుగా 98 జీవోను సమర్థంగా అమలు చేసి శ్రీశైలం నిర్వాసితులకు ఉద్యోగాలు కల్పించి ఉంటే అనేక కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకునేవని పేర్కొన్నారు. నిర్వాసితుల సమస్యలను ప్రభుత్వం విస్మరించకుండా తక్షణమే పరిష్కరించాలని కోరారు.

**ఆగస్టు 4న భారీ అఖిలపక్ష సభ**

సమావేశంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు ఏకగ్రీవంగా ఆగస్టు 4న 116 ఎకరాల 10 గుంటల భూమి వద్ద భారీ అఖిలపక్ష బహిరంగ సభ నిర్వహించాలని నిర్ణయించారు. రైతులు, యువత, మహిళలు, ప్రజా సంఘాలు, కుల సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని గ్రామ హక్కుల పరిరక్షణకు సంఘీభావం తెలపాలని పిలుపునిచ్చారు. అప్పటిలోగా ప్రభుత్వం 99 జీవోను రద్దు చేయకపోతే చట్టబద్ధంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు.

# గోతులమయంగా మారిన 'మొగ్లీ' రహదారి

రాకపోకలు బంద్, నరకం చూస్తున్న ప్రజలు

-?వర్షాలకు మోకాళ్ల లోతు బురద.. పట్టించుకోని నాయకులు, అధికారులు

తానూర్,జూలై 31(మీడియా టుడే): నిర్మల్ జిల్లా తానూర్ మండల పరిధిలోని కోలూర్ నుండి మొగలి వరకు ఉన్న బీటీ రోడ్డు అస్తవ్యస్తంగా తయారై ప్రయాణికులకు తీవ్ర నరకాన్ని చూపిస్తోంది. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఈ రహదారి మోకాళ్ల లోతు బురదగా మారి, ప్రయాణానికి వీల్లేకుండా తయారైంది.?ప్రమాదకరంగా మారిన గుంతలు?ఈ రహదారిపై పెద్ద ఎత్తున గుంతలు పడటంతో ద్విచక్ర వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.గుంతల్లో నీరు చేరి ప్రమాదాలు నిత్యకృత్యంగా మారాయి, ప్రస్తుత వర్షాల వల్ల రాకపోకలు పూర్తిగా నిలిచిపోవడంతో స్థానిక ప్రజలకు, అత్యవసర వైద్య సేవలకు తీవ్ర విఘాతం కలుగుతోంది.

**-అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర ఆగ్రహం..**

ఇంత జరుగుతున్నా ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు మాత్రం స్పందించడం లేదని గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఓట్ల కోసం వచ్చే నాయకులు, రోడ్డు దుస్థితిని చూసి పట్టించుకోవడం లేదని మండిపడుతున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, తక్షణమే ఈ రహదారికి శాశ్వత మరమ్మతులు చేపట్టి తమ రవాణా కష్టాలను తీర్చాలని తానూర్ మండల ప్రజలు కోరుతున్నారు



## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్



మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: జూలై 31 చర్లపల్లి మేధా సర్వో డ్రైవ్స్ సంస్థలో శుక్రవారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మొక్కలు నాటారు.పర్యావరణ పరిరక్షణతో పాటు పచ్చదనాన్ని పెంపొందించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. ఐడిఏ చర్లపల్లి 'ఫేజ్–2 లోని 'ఎం/ఎస్ మేధా సర్వో డ్రైవ్స్ లిమిటెడ్' ప్రాంగణంలో పరిశ్రమల శాఖ మరియు ఫ్యాక్టరీల శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమానికి అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పారిశ్రామిక ప్రాంతాలలో కాలుష్య నివారణకు ప్రణాళికాబద్ధంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని, నాటిన ప్రతి మొక్కను సంరక్షించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పర్యావరణ సమతుల్యత కోసం పరిశ్రమల యాజమాన్యాలు కూడా సామాజిక బాధ్యతగా వనమహోత్సవం లాంటి కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డి. విజయ్ కుమార్ -- జాయింట్ డైరెక్టర్ & జనరల్ మేనేజర్, పరిశ్రమల శాఖ, మనోహర్ రెడ్డి -- డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, శ్రీవిద్య -- ఫ్యాక్టరీల శాఖ ప్రతినిధి, రఘునాథ్ -- డిప్యూటీ డైరెక్టర్, పరిశ్రమల శాఖ, వీరితో పాటు మేధా సర్వో డ్రైవ్స్ సంస్థ ప్రతినిధులు, సిబ్బంది మరియు ఇతర ప్రభుత్వ అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రెసిడెన్సి పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ వేడుకలు



మీడియా టుడే,జూలై 3/ఆలేరు ఆర్సీ: యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని ప్రెసిడెంట్ పాఠశాల చైర్ పర్సన్ తీగల జయలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా బోనాల పండుగ వేడుకలు పాఠశాల ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సంప్రదాయ బోనాల పండుగను విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు తల్లిదండ్రులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఉత్సాహంగా జరుపుకున్నామని గ్రామ దేవతలను ఆరాధించే ఈ పవిత్ర ఉత్సవంలో విద్యార్థులు అందంగా అలంకరించిన బోనాలను సమర్పించి అమ్మవారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. విద్యార్థులు సంప్రదాయ తెలంగాణ వస్త్రధారణలో మెరిసిపోతూ, పండుగకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పోతరాజుల నృత్యాలు అందరినీ అలరించగా, డప్పుల ధ్వనులతో పాఠశాల ప్రాంగణం మొత్తం తెలంగాణ సంస్కృతి సొయగాలతో కళకళలాడింది. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయుల బృందం తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వాటర్ ప్లాంట్ ప్రారంభించిన మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

ఖమ్మం నగర కార్పొరేషన్ 2వ డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు షేక్ మదర్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వాటర్ ప్లాంట్ ను మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా బచ్చు విజయ్ కుమార్, స్థానిక నాయకులతో కలిసి వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించి, ప్లాంట్‌లోని మోటార్లను ఆన్ చేసి తాగునీటి సరఫరాను ప్రారంభించారు. అనంతరం ప్లాంట్‌ను పరిశీలించి, ప్రజలకు నాణ్యమైన, స్వచ్ఛమైన తాగునీటిని అందించే లక్ష్యంతో ఈ సేవలను ప్రారంభించడం అభినందనీయమని పేర్కొన్నారు.అనంతరం షేక్ మదర్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి, ఆయన ప్రారంభించిన ఈ నూతన వ్యాపారం విజయవంతంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ దండ జ్యోతి రెడ్డి, అయ్యప్ప రెడ్డి, నాయకులు చిలుమూరు కోటి , సద్దాం షేక్, మాటేటి కిరణ్, ఎండీ .ఫయజ్ , హెచ్. ప్రసాద్, హెచ్ వెంకటేశ్వర్లు, డివిజన్ నాయకులు బీసన రెడ్డి, మెడబోయిన.పెద్ద మల్లేశం, కాట్రాల దినేష్, మెడబోయిన .ఉపేందర్, కొచ్చర్ల. రాజు, కోట్నాల. ఉపేంద్ర చారి, కొట్టే .నాగేంద్రబాబు, వంగర కొండల్,గాజుల .అనిల్, తోట. సుధాకర్, గెలవయ్య , తంగిల్లపల్లి శ్రీనివాస్ తీగల సతీష్ గౌడ్, మిర్యాల రమేష్, కొల్లేరి. సురేష్ మరియు కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఓటు హక్కును కాపాడుకోవాలంటే చివరి మూడు రోజుల్లోనే ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించాలి

**సాయిజెన్ శేఖర్**

**ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా అవగాహన కార్యక్రమాలు, హెల్ప్‌డెస్క్‌ల ఏర్పాటు**

**అన్నపూర్ణ కాలనీ కమ్యూనిటీ హాల్ వద్ద ఓటర్లకు ఫారాల పంపిణీ**

**ఆగస్టు 3లోపు ప్రతి ఓటరు ఫారం సమర్పించాలని విజ్ఞప్తి**




**ఉప్పల్, జూలై 31 ( మీడియా టుడే ప్రతినిధి):**

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా ప్రతి ఓటరు తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలంటే ఎన్యూమరేషన్ ఫారాన్ని ఆగస్టు 3లోపు తప్పనిసరిగా సమర్పించాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు సాయిజెన్ శేఖర్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటరు జాబితాలో పేరు కొనసాగాలంటే ప్రతి అర్హత కలిగిన ఓటరు ఎన్యూమరేషన్ ఫారాన్ని నింపి నిర్ణీత గడువులోపు సమర్పించడం అత్యంత ముఖ్యమని అన్నారు. ఓటు హక్కును కాపాడుకునేందుకు మిగిలింది కేవలం మూడు రోజులు మాత్రమేనని, ఎవరూ నిర్లక్ష్యం చేయవద్దని కోరారు.గత సుమారు 20 రోజులుగా నాచారం పరిధిలోని పలు కాలనీల్లో ఎస్ఐఆర్‌పై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, ప్రజలకు సహాయపడేందుకు హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో అన్నపూర్ణ కాలనీ కమ్యూనిటీ హాల్ ఎదుట ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్‌లో ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలను అందజేసి, వాటిని ఎలా నింపాలో వివరించారు.ఈ కార్యక్రమంలో విట్టల్ యాదవ్, కట్ట బుచ్చన్న గౌడ్, దేవులపల్లి యాదగిరి, చంద్రశేఖర్, పెంటయ్య, శ్రీనివాస్, హరిప్రసాద్, భాగ్య, అరుణ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## త్రిపురారం మండలంలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక




**మీడియా టుడే (నల్లగొండ జిల్లా బ్యూరో)త్రిపురారం, జూలై 31:**

త్రిపురారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ (వీ‌ఞా), ఎంఎస్పీ (మీఞా), ఎంఎస్ఎఫ్ (మీఖీ) అనుబంధ సంఘాల నూతన మండల కమిటీల ఎన్నికలు ఘనంగా నిర్వహించారు. మండల ఇన్‌చార్జి మడుపు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి రాష్ట్ర సమన్వయకర్త జానకిరామయ్య చౌదరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇరిగి శ్రీశైలం మాదిగ, కొమ్మెర స్వామి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించారు.అన్ని గ్రామాల కార్యకర్తల సమక్షంలో నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఎన్నికైన పదాధికారులు:మండల అధ్యక్షుడు: కేతపల్లి కళ్యాణ్ మాదిగఅధికార ప్రతినిధి: కుమారి కోటేష్ మాదిగమండల ప్రధాన కార్యదర్శి: పొట్టిపాక బిక్షం మాదిగమండల ఉపాధ్యక్షులు: పేరుపంగా రాజు మాదిగ, పడిశల నాగరాజు మాదిగ, ఎడ్ల సురేష్ మాదిగకార్యదర్శులు: రెమడాల సాయి మాదిగ, అవిరెండ్ల క్రాంతి, పల్లె నాగరాజుసంయుక్త కార్యదర్శులు: మడుపు నాగరాజు, ఇరిగి కృష్ణ, పడిశల భానుప్రచార కార్యదర్శులు: గడ్డం శ్రీను, మడుపు సూరి, పశువుల సురేష్‌కార్యవర్గ సభ్యులు: షాట్ల చెన్నయ్య, కమల రాజు, పడిశల వెంకన్న, రేగూరి కోటేష్, బొజ్జ రమేష్, రెమడాల వెంకన్న.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ, ఎమ్మార్పీఎస్ ఆశయాల సాధనకు ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మండలంలో సంస్థను మరింత బలోపేతం చేస్తూ, సామాజిక న్యాయం కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను కార్యకర్తలు ఘనంగా అభినందించారు.

# సాయిజెన్ శేఖర్ చొరవతో జాన్సన్ గ్రామర్ స్కూల్ ముంపు సమస్యపై అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన

**ఈఈ రమేష్ బాబు, డీఈ సాయి పృథ్వి, ఏఈ సూరజ్‌తో కలిసి సమస్య ప్రాంతం సందర్శన**

**బాక్స్ డ్రెయిన్ పూడికే ముంపునకు కారణమని అధికారులకు వివరించిన సాయిజెన్ శేఖర్**

**రూ.35 లక్షల ప్రతిపాదనలు ఆమోదం పొందగానే పనులు ప్రారంభిస్తామని ఈఈ హామీ**



**ఉప్పల్, జూలై 31 (మీడియా టుడే ప్రతినిధి):**

జాన్సన్ గ్రామర్ స్కూల్ వద్ద ప్రతి వర్షాకాలంలో ఏర్పడుతున్న ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సాయిజెన్ శేఖర్ గత రెండు రోజులుగా జీహెచ్ఎంసీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈఈ) రమేష్ బాబును కోరారు.దీంతో శుక్రవారం ఈఈ రమేష్ బాబు, డిప్యూటీ ఇంజనీర్ (డీఈ) సాయి పృథ్వి, అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ) సూరజ్‌తో కలిసి జాన్సన్ గ్రామర్ స్కూల్ ప్రాంతాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సమస్య తీవ్రతను సాయిజెన్ శేఖర్ అధికారులకు ప్రత్యక్షంగా వివరించారు.ఈ సందర్భంగా శాంతి గార్డెన్స్ వెనుక ఉన్న బాక్స్ డ్రెయిన్ పూర్తిగా పూడికతో నిండిపోవడంతో వర్షపు నీరు వెళ్లే మార్గం మూసుకుపోయి, పాఠశాల పరిసరాల్లో ముంపు ఏర్పడుతోందని తెలిపారు. డ్రెయిన్‌లోని పూడికను తొలగించి, అవసరమైతే పెద్ద సామర్థ్యం గల కొత్త పైప్‌లైన్ ఏర్పాటు చేస్తే సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని సూచించారు.దీనిపై స్పందించిన ఈఈ రమేష్ బాబు మాట్లాడుతూ, సమస్య పరిష్కారానికి రూ.35 లక్షల అంచనాతో ప్రతిపాదనలు ఇప్పటికే జోనల్ కమిషనర్ వద్ద ఉన్నాయని తెలిపారు. ఆమోదం లభించిన వెంటనే పనులు చేపట్టి ముంపు సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మేకల ముత్యం రెడ్డి, రాంబాబు, విట్టల్ యాదవ్, దేవులపల్లి యాదగిరి, ముజాహిద్, లక్ష్మీనారాయణ, చంద్రశేఖర్, రమేష్, మహ్మద్ హఫీజ్, రాజబాబు, హరిప్రసాద్, శ్రీను, ప్రకాష్ యాదవ్, బుచ్చన్న గౌడ్, ఆలేటి అశోక్, ఇసాక్ బాయ్, మహమూద్ భాయ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ ముగింపు కాదు. కొత్త ప్రారంభం

## జిల్లా కలెక్టర్ ప్రియాంక



**మీడియా టుడే ప్రతినిధి:**

నారాయణపేట అంకితభావంతో విధులు నిర్వర్తించడం గొప్ప విషయమని, అదే ఒక నిజమైన ప్రభుత్వ ఉద్యోగి లక్షణమని జిల్లా కలెక్టర్ ప్రియాంక అన్నారు.శుక్రవారం నారాయణపేట జిల్లా కోస్గి పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో కోస్గి తహసీల్దార్ బక్క శ్రీనివాస్ పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రియాంక, కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఎ. తిరుపతి రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పదవీ విరమణ పొందిన తహసీల్దార్ శ్రీనివాస్ దంపతులను జిల్లా కలెక్టర్ శాలువాతో సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రెవెన్యూ శాఖలో దాదాపు 39 సంవత్సరాలపాటు నిజాయితీగా, నిబద్ధతతో సేవలందించి పదవీ విరమణ పొందుతున్న శ్రీనివాస్‌ను సన్మానించడం ఆనందంగా ఉందన్నారు.తాను జిల్లాకు వచ్చి మూడు నెలలు మాత్రమే అయినప్పటికీ, ఈ మూడు నెలల్లో జరిగిన ప్రతి సమీక్షా సమావేశానికి శ్రీనివాస్‌ను తప్పకుండా హాజరుకావాలని సూచించానని, ఏ విషయాన్ని అయినా పూర్తిగా అర్థం చేసుకుని, ఎంతో స్పష్టంగా వివరించేవారని, ఆయన వివరించిన తర్వాత ఇతర తహసీల్దార్లకు కూడా పని పురోగతి, చేయాల్సిన పనులు, లోపాలు వంటి అంశాలు సులభంగా అర్థమయ్యేవని పేర్కొన్నారు. అదే శ్రీనివాస్ ప్రత్యేకత అని ఆమె కొనియాడారు.పదవీ విరమణ కార్యక్రమం జరుగుతున్న సమయంలో కూడా తన పక్కన కూర్చొని భూసేకరణ పనుల పురోగతిపై వివరాలు అందించారని కలెక్టర్ తెలిపారు. నిన్న ఇంత పూర్తయింది, ఈరోజు ఇంత పూర్తయింది, ఈ తేదీకి పూర్తి అవుతుంది అంటూ ఎంతో బాధ్యతతో వివరించారని, పదవీ విరమణ పొందుతున్న రోజున కూడా తన బాధ్యతను మరవకుండా చివరి క్షణం వరకు పనిపట్ల అదే శ్రద్ధ, అంకితభావం ప్రదర్శించడం నిజంగా అభినందనీయమని అన్నారు.కొస్గి వంటి కీలక మండలంలో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గ పరిధిలో, మున్సిపాలిటీతో అనుసంధానమైన ప్రాంతంలో వరుసగా మూడు సంవత్సరాలు ఎలాంటి ప్రతికూల వ్యాఖ్యలు లేకుండా, అందరి ప్రశంసలు అందుకుంటూ సేవలందించడం చిన్న విషయం కాదన్నారు. ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, సహోద్యోగులు, స్నేహితులు, కుటుంబ సభ్యులు ఇంత పెద్ద సంఖ్యలో కార్యక్రమానికి హాజరై శ్రీనివాస్‌ను అభినందించడం ఆయన వ్యక్తిత్వానికి, సేవలకు నిదర్శనమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నారాయణపేట, వికారాబాద్ జిల్లాల అదనపు కలెక్టర్లు శ్రీను, వెంకటాచారి, డీఆర్వో రాజేశ్వరి, ఎస్డీసీ రాజేందర్ గౌడ్, ఆర్డీవో రమేష్, డిప్యూటీ కలెక్టర్ ఫణికుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వార్ల విజయ్ కుమార్, కోస్గి మున్సిపల్ చైర్మన్ నాగులపల్లి నరేందర్, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, ఎంపీడీవో శ్రీధర్, జిల్లాలోని తహసీల్దార్లు, ఎంపీడీవోలు, రెవెన్యూ అధికారులు, కోస్గి తహసీల్దార్ కార్యాలయ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సృజన హాస్పిటల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. ఏంజెలా ఆల్ఫ్రెడ్



**రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్**
**మీడియా టుడే , జూలై 31 :**

జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రుల్లో ప్రజలకు అందుతున్న వైద్య సేవల నాణ్యతను పరిశీలించేందుకు జిల్లా వైద్య ఌ ఆరోగ్య అధికారి డా. ఏంజెలా ఆల్ఫ్రెడ్ సిరిసిల్ల పట్టణంలోని సృజన హాస్పిటల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ఓపీ, ఐపీ విభాగాలు, ప్రసూతి వార్డు, లేబర్ రూమ్, ఆపరేషన్ థియేటర్, ప్రయోగశాల, ఫార్మసీ, అత్యవసర వైద్య సేవలు, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ, రోగుల రికార్డుల నిర్వహణ, పారిశుద్ధ్య పరిస్థితులు, ఇన్‌ఫెక్షన్ కంట్రోల్ చర్యలు, అవసరమైన మందులు, పరికరాల లభ్యత తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా డా. ఏంజెలా ఆల్ఫ్రెడ్ మాట్లాడుతూ, ప్రైవేట్ ఆసుపత్రులు తెలంగాణ క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టం మరియు ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. రోగులకు నాణ్యమైన, పారదర్శకమైన వైద్య సేవలు అందించాలని, అవసరం లేని వైద్య పరీక్షలు, శస్త్రచికిత్సలు చేయకుండా వైద్య నైతిక విలువలను పాటించాలని ఆదేశించారు. అలాగే సాధ్యమైనంత వరకు సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, గర్భిణులు మరియు నవజాత శిశువులకు ప్రమాణాలకు అనుగుణంగా సేవలు అందించాలని, ఆసుపత్రిలో పరిశుభ్రతను మెరుగుపరచడంతో పాటు రోగుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.అన్ని చట్టబద్ధ రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, ప్రభుత్వ మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని, రోగుల పట్ల సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని ఆసుపత్రి యాజమాన్యానికి జిల్లా వైద్య ఌ ఆరోగ్య అధికారి డా, ఏంజెలా అల్ఫ్రెడ్ సూచించారు

# విద్యార్థులు చట్టాల పట్ల అవగాహన పొందాలి

**సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ దంతూరి సత్తయ్య -జెడ్పీహెచ్ఎస్ కొమ్మాయిగూడెం లో అవగాహన సదస్సు**




**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,జూలై 31:**
**రామన్నపేట,ప్రతినిధి**

విద్యార్థులు చట్టాల పట్ల అవగాహన పొంది ఉండాలని సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ దంతూరి సత్తయ్య అన్నారు. మండల పరిధిలోని కొమ్మాయిగూడెం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మండల న్యాయ సేవ అధికార సంస్థ రామన్నపేట ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ దంతూరి సత్తయ్య,అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ సుక్క శ్రావణ్ కుమార్,ప్యానల్ అడ్వకెట్ కూనూరు శ్రీనివాస్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు బాల కార్మిక చట్టాలు, బాల్య వివాహాలు,పోక్సో చట్టం,ప్రాథమిక విధులు, బాలల రక్షణ,బాలల హక్కులు,సేఫ్ టచ్ -- అన్‌సేఫ్ టచ్ తదితర అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. బాలల భద్రత,హక్కుల పరిరక్షణ,విద్య ప్రాధాన్యత మరియు చట్టాలపై అవగాహన కలిగి ఉండడం ప్రతి విద్యార్థి బాధ్యత అని వివరించారు.ఈ కార్యక్రమంలో లీగల్ టీమ్ సభ్యులు బత్తుల గణేష్, అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్ సభ్యుడు కానుగంటి శ్రీశైలం, ప్రధానోపాధ్యాయులు, పాఠశాల చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి సఫియా బేగం, అధ్యాపక బృందం,కోర్టు సిబ్బంది,పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# భారీ వర్షాలపై ముందస్తు చర్యలు

**- ఎల్‌నినోపై అప్రమత్తత. పంటల మార్పిడి పై రైతన్నలకు అవగాహన కల్పించాలి**

**రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు**




**నిర్మల్ కలెక్టరేట్: (మీడియా టుడే)జూలై 31-2026**
ఇటీవల కురిసిన భారీ వర్షాలు, ప్రాజెక్టుల పరిస్థితి, పంటల సాగు, ఎల్‌నినో ప్రభావం తదితర అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాల్లో భారీ వర్షాల వలన ప్రాజెక్టుల నీటి నిల్వలు, ఇన్‌ఫ్లో--ఔట్‌ఫ్లో పరిస్థితులు, దెబ్బతిన్న రహదారులు, వంతెనల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు మాట్లాడుతూ, రహదారులు, వంతెనలు దెబ్బతిన్నట్లయితే వెంటనే మరమ్మతులు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని సూచించారు. ప్రాజెక్టులకు వస్తున్న ఇన్‌ఫ్లోను దృష్టిలో ఉంచుకుని అవసరమైన మేరకు గేట్లు ఎత్తి నీటిని విడుదల చేయాలని తెలిపారు. ఎల్‌నినో ప్రభావం వల్ల రానున్న రోజుల్లో వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున రైతులకు పంట మార్పిడి విధానాలపై వ్యవసాయ శాఖ అధికారులు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. అధిక నీటి అవసరమున్న వరి పంటకు బదులుగా ఆయిల్‌పామ్, కంది, నువ్వులు, పత్తి తదితర ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలని తెలిపారు. కొత్త పంటల సాగుకు అవసరమైన విత్తనాల సరఫరాకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని పేర్కొంటూ రైతులు పంటల సాగులో సమతుల్యత పాటించాలని సూచించారు. సీఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) డెలివరీ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ, గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలతో జిల్లాలోని ప్రాజెక్టులు, చెరువులు, కుంటలు నిండాయని తెలిపారు. భారీ వర్షాలతో దెబ్బతిన్న రహదారుల మరమ్మతు పనులు వేగంగా చేపడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రానున్న రోజుల్లో ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఎదురైనా ప్రస్తుతం కురిసిన వర్షాల కారణంగా తాగునీటి సమస్య ఉండదని పేర్కొన్నారు. రైతులు పంట మార్పిడి విధానాలు పాటించేలా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, జిల్లాలో ఆయిల్‌పామ్ సాగు విస్తరిస్తోందని వెల్లడించారు. ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ, గతంలో జిల్లాలో 38 శాతం వర్షపాతం లోటు ఉండగా ప్రస్తుతం అది 6 శాతానికి తగ్గిందని తెలిపారు. జిల్లాలోని 21 మండలాల్లో 17 మండలాలు సాధారణ వర్షపాతం స్థితికి చేరుకున్నాయని పేర్కొన్నారు. గతంలో నీటి ఎద్దడి మండలాలుగా ఉన్న ఇంద్రవెల్లి, భోరజ్, సిరికొండ, బోథ్, గుడిహత్నూర్, ఇచ్చోడ మండలాలు ప్రస్తుతం సాధారణ పరిస్థితికి చేరుకున్నాయని వివరించారు. ఈ ఏడాది జిల్లాలో 5,93,670 ఎకరాల్లో పంటల సాగు నమోదైందని, అందులో 4,37,698 ఎకరాల్లో పత్తి సాగు జరిగిందన్నారు. గత ఏడాదితో పోలిస్తే కంది సాగు 44 వేల ఎకరాల నుంచి 56,751 ఎకరాలకు పెరిగిందని తెలిపారు. సాత్నాల, మత్తడి వాగు ప్రాజెక్టుల్లో ప్రస్తుతం ఉన్న నీటి నిల్వలు వ్యవసాయంతో పాటు తాగునీటి అవసరాలకు ఎంతో ఉపయోగపడనున్నాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల, నిర్మల్, ఆదిలాబాద్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, ఎస్. రాజేశ్వర్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డీఆర్వో రాథోడ్ రమేష్, డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# “అంతా ఆమె కనుసన్నల్లోనే...!”

**చుంచుపల్లి మండల సమాఖ్యలో అధికారులా..?**

**గ్రామ దీపికలా..? -- రుణాల పేరుతో కమిషన్లు, బెదిరింపుల ఆరోపణలు**

**చుంచుపల్లి, జూలై 31: వినోద్ మీడియా టుడే**
చుంచుపల్లి మండల సమాఖ్యలో పరిపాలన గాడి తప్పిందా? ప్రభుత్వ నిబంధనల కంటే కొందరి మాటే చెల్లుబాటు అవుతోందా? మహిళా సంఘాల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన వ్యవస్థ కొందరి చేతుల్లో బందీగా మారిందా? అనే ప్రశ్నలు ఇప్పుడు మండల వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. మండల సమాఖ్యలో ఏ పని జరగాలన్నా, ఏ బిల్లు పాస్ కావాలన్నా, రుణాలు మంజూరు కావాలన్నా, కార్యక్రమాలు నిర్వహించాలన్నా ఒక గ్రామ దీపిక కనుసన్నల్లోనే జరుగుతున్నాయని మహిళా సంఘాల సభ్యులు, గ్రామ సమాఖ్య ప్రతినిధులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. ఏపీఎం, సీసీలను సైతం లెక్కచేయకుండా “నేను చెప్పిందే ఫైనల్” అనే ధోరణితో వ్యవహరిస్తున్నారని వారు వాపోతున్నారు. ఇక రుణాల మంజూరు విషయంలో రూ. 40 వేల లోన్ ఇప్పిస్తామని చెప్పి కమిషన్లు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు మరింత సంచలనంగా మారాయి. కమిషన్ ఇవ్వకపోతే రుణాలు రావని మహిళలను భయపెడుతున్నారని పలువురు బాధితులు చెబుతున్నారు. కార్యాలయ అకౌంటెంట్, సంబంధిత సిబ్బంది పాత్రపై కూడా అనుమానాలు వ్యక్త మవుతున్నాయి. అవకతవకలను ప్రశ్నించిన మహిళలను వ్యక్తిగతంగా లక్ష్యంగా చేసుకుని వేధింపులకు గురిచేస్తున్నారని, గ్రామ సమాఖ్యల్లో పారదర్శకత పూర్తిగా దెబ్బతిన్నదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పలుమార్లు ఫిర్యాదులు చేసినా చర్యలు తీసుకోలేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఈ వ్యవహారంపై పలుమార్లు చర్చలు, పంచాయతీలు జరిగినప్పటికీ పరిస్థితిలో మార్పు రాలేదని స్థానికులు చెబుతున్నారు. “ప్రభుత్వ అధికారులను శాసించే స్థాయికి గ్రామ దీపికలు ఎలా ఎదిగారు? వారి వెనుక ఎవరి అండ ఉంది?” అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఏపీఎం సయ్యద్ అదిల్ స్పందన ఈ అంశంపై స్పందించిన మండల ఏపీఎం సయ్యద్ అదిల్, మండల సమాఖ్యలో జరుగుతున్న పరిణామాలపై పూర్తి సమాచారం తన వద్ద ఉందని తెలిపారు. “నా నిశ్శబ్దం వెనుక ప్రక్షాళన జరుగుతోంది.



వచ్చిన ప్రతి ఫిర్యాదును పరిశీలిస్తున్నాం. అవసరమైన పరిపాలనా చర్యలు ప్రారంభించాం. మండల సమాఖ్యలో ముగ్గురు సభ్యులను స్థానచలనం చేసే ప్రక్రియ కొనసాగుతోంది. తప్పు చేసిన వారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటాం,” అని ఆయన తెలిపారు.

# ఓబిసి 11వ మహాసభకు చలో బెంగళూరు పోస్టర్ ఆవిష్కరణ

**-బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు డ్యాగ అనిల్ కుమార్**

**-బీసీ సంక్షేమ సంఘం కల్వకుర్తి తాలూకా అధ్యక్షుడు గొడుగు బాల్ చందర్**

**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి జూలై 31**
కల్వకుర్తి పట్టణ కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గొడుగు భాను చందర్ ఆధ్వర్యంలో ఆగస్టు 7, 2026న జాజుల శ్రీనివాస్ నాయకత్వంలో జరగబోయే అఖిల భారత ఓబిసి మహాసభను బెంగళూరులో నిర్వహించనున్న అఖిల భారత జాతీయ ఓబీసీ 11వ మహాసభకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఘనంగా విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు డ్యాగ అనిల్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బీసీల హక్కుల పరిరక్షణ,జనాభా ప్రాతిపదికన హక్కులు,బీసీ కులగణన,విద్య, ఉద్యోగాలు,రాజకీయ రంగాల్లో సముచిత ప్రాతినిధ్యం వంటి కీలక అంశాల సాధన కోసం నిర్వహిస్తున్న ఈ మహాసభను ప్రతి బీసీ బంధువు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సుధాకర్,పుట్ట వెంకయ్య ,రామస్వామి, పర్వతాపురం గణేష్, చంద్రమౌళి,జంగయ్య,చిన్న గౌడ్,కొంక అరవింద్ గౌడ్,శివకృష్ణ, ఇస్లావత్ శివ,కావాలి కుమార్,హనుమంత్ శేఖర్,వీరభద్ర, గంగపురం తిరుమలేష్,బిసి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# డిగ్రీ కళాశాలలో ప్రపంచ మానవ

# అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం




**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి జులై 31**
ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని కల్వకుర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య శార్వాణి ఆధ్వర్యంలో మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు మానవ అక్రమ రవాణాపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి సఖి జిల్లా కోఆర్డినేటర్ పి. సునీత, డి. హెచ్. ఈ. డబ్ల్యూ. ఆఫీసర్ బి. సునీత, భరోసా సపోర్టు పర్సన్ దేవి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా మానవ అక్రమ రవాణా ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయని, విద్యార్థులు అప్రమత్తంగా ఉండి అనుమానాస్పద కదలికలను గమనించాలని సూచించారు. అమాయక ప్రజలను లక్ష్యంగా చేసుకుని కొందరు డబ్బు, ఉద్యోగాలు, మత్తు పదార్థాల పేరుతో మోసాలకు పాల్పడి అక్రమ రవాణా చేస్తున్నారని తెలిపారు. ఇటువంటి ఘటనలపై సమాచారం తెలిసిన వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేసి బాధ్యతాయుత పౌరులుగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జి. చంద్రశేఖర్ గౌడ్, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ బారోతు రాజు, బాయ్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన బిజెపి మండల ఉపాధ్యక్షులు తాడూరి మహేష్ గౌడ్



**మర్కూక్ జూలై 31(మీడియా టూ డే )**
సిద్దిపేట జిల్లా మర్కూక్ పాములపర్తి గ్రామంలో ఇటీవల అనారోగ్య కారణాలవల్ల మృతి చెందిన రాజ్యాంగారి సత్యమ్మ వారి కుటుంబ సభ్యులను బిజెపి మండల ఉపాధ్యక్షులు తాడూరి మహేష్ గౌడ్ పరామర్శించి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులకుప్రగాఢసానుభూతితెలిపారు ఈ కార్యక్రమం లో బిజెపి నాయకులు మాజీ ఎంపీటీసీ తాడెం గణేష్ నాయకులు స్వామి గౌడ్ నరేష్ స్వామి బాలకృష్ణ స్వామి స్వామి సురేష్ మహేష్ నితిన్ హరి కృష్ణ సాయి అనిల్ కుటుంబ సభ్యులు యాదగిరి, కిష్టయ్య గ్రామస్తులు మహేష్ బానర్సయ్య దేవయ్య ఉన్నారు.

## ఓటు నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బిజెపి అధ్యక్షుడు శ్రీనివాస్**



**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: కీసర జూలై 31**
సమయం తక్కువగా ఉంది, కేవలం మూడు రోజుల వ్యవధి మాత్రమే మిగిలింది. ఈ మూడు రోజుల్లో మొదలైన వారందరిని ఓటర్ లిస్టులో ఓటును నమోదు చేయాల్సిన బాధ్యత బి ఎల్ ఓ ల పై ఉందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్ వారికి సూచించారు. శుక్రవారం కీసర డివిజన్ ఆ పార్టీ అధ్యక్షులు కోల బాలరాజు ఆధ్వర్యంలో కీసర డివిజన్ యాదగిరి పల్లి గ్రామంలోని ఆ పార్టీ నాయకుడు చంద్రశేఖర్ గౌడ్ నివాసం వద్ద బి ఎల్ ఓ, బి ఎల్ ఏ లతో కలిసి ఓటర్ నమోదు సరళిని పరిశీలించారు. సర్ కార్యక్రమం చివరి మూడు రోజులే ఉన్నందున ఈ విషయంపై చర్చించారు. బి ఎల్ వోలు పూర్తి సమయాన్ని కేటాయించి ఓటర్ నమోదును విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిల్లాల తిరుమల్ రెడ్డి, కీసర డివిజన్ ఇన్చార్జ్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ గౌరారశీ జగన్ గౌడ్ , జిల్లా కార్యదర్శి బోడ శ్రీనివాసరావు, మాజీ మండల అధ్యక్షులు దేశం మల్లేష్ గౌడ్, జిల్లా బీజేవైఎం ప్రధాన కార్యదర్శి కొలిచేలిమి కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## పానుగోతు సోనాకు ఎమ్మెల్సీ శంకర్ నాయక్ నివాళి

**జూలై 31 త్రిపురారం( నల్లగొండ జిల్లా బ్యూరో)**



త్రిపురారం మండలం కుంకుడు చెట్టు తండాకు చెందిన పానుగోతు సోనా ఆకస్మికంగా మృతి చెందడంతో ఎమ్మెల్సీ శంకర్ నాయక్ శనివారం ఆమె నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని కుటుంబ సభ్యులకు భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అలంపల్లి జానయ్య, కుంకుడు చెట్టు తండా సర్పంచ్ పి. కిషన్, మాజీ ఎంపీటీసీ అనిల్, గ్రామ పెద్దలు రవి, మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వినోద్, రాందాస్, బాల నాగు నాయక్, చరణ్, మస్తాన్, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొని పానుగోతు సోనాకు నివాళులర్పించారు.

## నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించాలి అదనపు కలెక్టర్ నగేష్



**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 31:**
ప్రభుత్వ ఆసుపత్రుల్లో నిరుపేదలకు నాణ్యమైన, మెరుగైన వైద్య సేవలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ సూచించారు. శుక్రవారం మెదక్ పట్టణంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రోగుల వార్డులు, వంటగది, భోజనశాలను పరిశీలించి, రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలపై వివరాలు తెలుసుకున్నారు. అలాగే వైద్యుల హాజరు నమోదును పరిశీలించారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వసతులు కల్పించడంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులకు సూచించారు. రోగులకు నాణ్యమైన, పోషకాహార భోజనం అందించాలని, వైద్యులు అందరూ విధి నిర్వహణలో అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు. ఈ తనిఖీలో ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నితిన్ కాబ్రా, శాఖాధిపతి డాక్టర్ రవీంద్ర కుమార్, రేడియాలజిస్ట్ డాక్టర్ శారదా దేవి, ఆర్ఎంఓ డాక్టర్ శైలజతో పాటు శ్రీ విద్య, ప్రియాంక, నిర్మల, వంశీ తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పే స్కేల్ ఇవ్వాలని పెన్ డౌన్

## జేఏసీ పిలుపుమేరకు నిరసనలు



**నడిగూడెం, జూలై 31(మీడియా టుడే):-**
వి బి జి రామ్ జి ఉద్యోగులకు పే స్కేల్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నడిగూడెంలో శుక్రవారం సిబ్బంది పెన్ డౌన్, షట్ డౌన్ నిరసన కార్యక్రమాలను నిర్వహించారు. పథకంలో పనిచేస్తున్న ఉద్యోగులకు వేతన శ్రేణి అమలు చేయాలని రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు ఉద్యోగులు నిరసన బాట పట్టారు. ఇంద్రవెల్లి సభలో పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క పే స్కేల్ ప్రకటించి రెండు సంవత్సరాలు గడిచినప్పటికీ జీవో రూపంలో అమలు కాలేదని ఉద్యోగులు అన్నారు. సిబ్బంది గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాల అమలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల నిర్వహణ, గ్రామాల్లో పథకం కింద అభివృద్ధి పనులు చేపట్టి పూర్తి గావించడం పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వామ్యం అవుతూ గ్రామాల అభివృద్ధికి తోడ్పడుతున్నందున ప్రభుత్వము వెంటనే పే స్కేల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులను ఫుల్ టైం ఉద్యోగులుగా కన్వర్ట్ చేయాలని తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. సమస్యలు పరిష్కరించేంతవరకు శాంతియుతంగా నిరసన కార్యక్రమాలు కొనసాగిస్తామన్నారు. ఎంపీడీవో మల్సూర్ నాయక్ కు వినతిపత్రం అందజేశారు. జూలై 27న ఆందోళన కార్యక్రమాలను చేపట్టారు. ఆగస్టు 1న సహాయ నిరాకరణ కార్యక్రమం, 3 న కమిషనర్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాలతో పాటు మంత్రులకు, ప్రజా ప్రతినిధులకు వినతి పత్రాలను సమర్పించనున్నారు. ఆగస్టు 4న ప్రజాభవన్లో మంత్రులను కలవనున్నారు. రోజుకో కార్యక్రమాన్ని చేపట్టి సమస్యల పరిష్కారానికి నిరసన బాట పట్టారు బివిజి రాంజీ ఉద్యోగులు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు శ్రీనివాసరావు, శ్రీను, అంజిరెడ్డి, సతీష్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి దొంగతనాన్ని ఛేదించిన ఉప్పల్ పోలీసులు.. నిందితుడి అరెస్ట్

**దొంగిలించిన నగదులో రూ.13 వేల స్వాధీనం**

**సీసీ కెమెరాల ఆధారంగా నిందితుడిని గుర్తించి అదుపులోకి తీసుకున్న పోలీసులు**

**మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలో మరో కేసును ఛేదించిన ఉప్పల్ పోలీస్ బృందం**



**ఉప్పల్, జూలై 31 (మీడియా టుడే ప్రతినిధి):**
ఇంటి దొంగతనం కేసును ఉప్పల్ పోలీసులు ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేశారు. నిందితుడి వద్ద నుంచి రూ.13 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు ఉప్పల్ పోలీస్ స్టేషన్లో నమోదు చేసిన క్రైమ్ నం.1033/2026, సెక్షన్ 305(ఎ) బీఎన్ఎస్ కేసును పోలీసులు విజయవంతంగా దర్యాప్తు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం, జూలై 30న హబ్సిగూడ ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లగా, ఇదే అదనుగా భావించిన నిందితుడు ఇంట్లోకి ప్రవేశించి నగదు అపహరించాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు సీసీ కెమెరాల దృశ్యాలు, సాంకేతిక ఆధారాల సహాయంతో దర్యాప్తు చేపట్టి నిందితుడిని గుర్తించి అరెస్ట్ చేశారు. నిందితుడి వద్ద నుంచి దొంగిలించిన రూ.13 వేల నగదును స్వాధీనం చేసుకుని కోర్టులో హాజరుపరిచారు. గతంలో కూడా అతనిపై దొంగతనాలకు సంబంధించిన కేసులు నమోదైనట్లు పోలీసులు వెల్లడించారు. ఈ కేసును ఛేదించిన ఉప్పల్ పోలీస్ బృందాన్ని మల్కాజిగిరి కమిషనరేట్ ఉన్నతాధికారులు అభినందించారు.

# మహిళల స్వావలంబనకు నాచారం సీఐ ధనుంజయ చేయూత

**మల్లాపూర్ సూర్యనగర్లో కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసిన 11వ బ్యాచ్ మహిళలకు సర్టిఫికెట్ల ప్రదానం**

**హోప్ ఫర్ హ్యూమానిటీ--అలర్ట్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో కార్యక్రమం**

**మూడేళ్లలో 11 బ్యాచ్లు.. 60 మంది మహిళలకు ఉపాధి నైపుణ్యాల శిక్షణ**




**ఉప్పల్, జూలై 31 (మీడియా టుడే ప్రతినిధి):**
అమెరికాకు చెందిన హోప్ ఫర్ హ్యూమానిటీ సంస్థ, విజయవాడకు చెందిన అలర్ట్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మల్లాపూర్ సూర్యనగర్ కాలనీలో నిర్వహిస్తున్న పద్మ ఫ్యాషన్ కుట్టు మిషన్ శిక్షణ కేంద్రంలో 11వ బ్యాచ్ మహిళలకు సర్టిఫికెట్ల ప్రదానోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నాచారం సర్కిల్ ఇన్స్పెక్టర్ ధనుంజయ, సబ్ ఇన్స్పెక్టర్ మైబెలి, డబ్ల్యూఎస్ఐ రజినితో కలిసి శిక్షణ పూర్తి చేసిన మహిళలకు సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా సీఐ ధనుంజయ మాట్లాడుతూ, మహిళలు నేర్చుకున్న నైపుణ్యాలను ఉపాధిగా మలుచుకుని ఆర్థికంగా స్వావలంబన సాధించాలని సూచించారు. సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని, స్వయం ఉపాధి ద్వారా కుటుంబాలతో పాటు సమాజ పురోగతికి కూడా తోడ్పడాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సత్య ప్రసాద్, శ్రీకాంత్, శిక్షణ కేంద్ర నిర్వాహకులు సరిత, నరేంద్ర పాల్గొన్నారు. అలాగే 11వ బ్యాచ్ మహిళలకు అమెరికాలోని పీటీఏ సంస్థ సభ్యుల విరాళాల ద్వారా సహకారం అందించిన స్రవంతి--సుభాష్ కుటుంబ సభ్యులను నిర్వాహకులు అభినందించారు. హోప్ ఫర్ హ్యూమానిటీ వ్యవస్థాపకులు కోటేశ్వరరావు మాట్లాడుతూ, మల్లాపూర్లోని ఈ శిక్షణ కేంద్రం గత మూడు సంవత్సరాలుగా విజయవంతంగా కొనసాగుతోందని, ఇప్పటి వరకు 11 బ్యాచ్లలో సుమారు 60 మంది మహిళలు శిక్షణ పొంది స్వయం ఉపాధి దిశగా అడుగులు వేస్తున్నారని తెలిపారు. మహిళల ఆర్థిక సాధికారత కోసం సంస్థ భవిష్యత్తులోనూ ఇటువంటి కార్యక్రమాలను కొనసాగిస్తుందని చెప్పారు.

# ఇంట్లోకి ప్రవహిస్తున్న డ్రైనేజీ మురికి నీరు...

## ఇబ్బంది పడుతున్న ప్రజలు...

### పట్టించుకోని మున్సిపల్ అధికారులు



**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: కీసర సర్కిల్ జూలై 31**
వర్షం పడగానే డ్రైనేజీలు లీకై ఆ మురికి నీరంతా ఇంట్లోకి ప్రవేశిస్తుంది. దీంతో నివాసితులు దుర్వాసనతో కూడిన నీరు, దోమలతో అనేక ఇబ్బందులు పడుతున్నారు. కీసర సర్కిల్ పరిధిలోని చీర్యాల గ్రామంలో గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షానికి డ్రైనేజీల నుండి మురికి నీరు ఇళ్లలోకి ప్రవేశిస్తుంది. డ్రైనేజీకి సంబంధించిన పైపులైన్లు ధ్వంసం కావడంతో మురికి నీరంతా డ్రైనేజీ నేరుగా ఇళ్లలోకి ప్రవేశించడంతో నివాసితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇళ్లలోకి ప్రవేశించిన ఈ నీటితో దుర్వాసనతో పాటు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్య వల్ల ఆందోళనకు గురవుతున్నారు. గత సంవత్సరం నుండి అధికారుల చుట్టూ తిరిగిన ఎలాంటి ప్రయోజనం లేని పరిస్థితి. గ్రామంలో పనుల రూపంలో కోట్ల రూపాయలు వసూలు చేసే అధికారులు ఇలాంటి సమస్యల పట్ల నిర్లక్ష్యం వహించడం కారణమేమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రైనేజీ నీరు ఇళ్లలోకి ప్రవేశించకుండా చర్యలు తీసుకొని తమ ఆరోగ్యాలకు ముప్పు వాటిల్లకుండా చూడాలని కోరుతున్నారు.

# కర్కపట్ల గ్రామంలో గ్రామంలో ముమ్మరంగా 'కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్'

## భారీగా మద్యం,బైకులు స్వాధీనం



**మర్కుక్, జులై 31(మీడియా టూ డే ):**
మార్కుక్ మండలం కర్కపట్ల గ్రామంలో శుక్రవారం గజ్వేల్ ఏసీపీ నరసింహులు ఆధ్వర్యంలో భారీ పోలీస్ బలగాలతో 'కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్' నిర్వహించారు. గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణే ధ్యేయంగా ఈ ఆపరేషన్ చేపట్టారు. ఈ తనిఖీల్లో ఏసీపీ గజ్వేల్, 2 గురు సీఐలు, 10మంది ఎస్ఐలు మరియు 111 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. మొత్తం సిబ్బందిని 9 ప్రత్యేక బృందాలుగా విభజించి, గ్రామంలోని ఇళ్లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. తనిఖీల్లో స్వాధీనం చేసుకున్న వివరాలు సరైన పాత్రలు లేని 32 బైకులు, వాహనాలను, బెల్ట్ షాపుల్లో అక్రమంగా నిల్వ ఉంచిన 29 లీటర్ల మద్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకుని, సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా గజ్వేల్ ఏసిపి నర్సింలు మాట్లాడుతూ గుర్తుతెలియని వ్యక్తులకు, అనుమానా స్పదంగా ఉండే నూతన వ్యక్తులకు ఎలాంటి గుర్తింపు కార్డులు పూర్తి వివరాలు లేకుండా ఇళ్లను అద్దెకు ఇవ్వకూడదనీ సూచించారు. గంజాయి, డ్రగ్స్ వంటి వ్యసనాలకు యువత దూరంగా ఉండాలి. గ్రామంలో ఎవరైనా ఇలాంటి అక్రమ రవాణాకు పాల్పడితే పోలీసులకు సమాచారం అందించాలనీ తెలియజేశారు. గ్రామంలో భద్రత పెంచడానికి, నేరాలను అరికట్టడానికి ప్రతి ఒక్కరూ తమ వీధుల్లో, కూడళ్లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, సరైన పత్రాలతో ప్రయాణించాలని, ట్రాఫిక్ నియమాలను పాటించాలని సూచించారు. గ్రామంలో శాంతియుత వాతావరణానికి, నేర రహిత సమాజ స్థాపనకు ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్డన్ సెర్చ్ లో ఏసిపి గజ్వేల్ తో పాటు గజ్వేల్ రూరల్ సీఐ రవిరాజు,తొగుట సీఐ లతీఫ్ , మర్కుక్ ఎస్ఐ యూనిస్ అహ్మద్ అలీ , గజ్వేల్ డివిజన్ ఎస్ఐలు పాల్గొన్నారు.

# గోరింటాకు సంబరాలు



**రాయికల్ -మీడియా టుడే-జూలై 31:**
రాయికల్ పట్టణంలోని మార్కండేయ నగర్ లో ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని శుక్రవారం గల్లీ కిట్టి పార్టీ ఆధ్వర్యంలో మహిళలు గోరింటాకు సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మొత్తం 17మంది మహిళలు పాల్గొని ఒకరికొకరు గోరింటాకు పెట్టుకుంటూ, సంప్రదాయ పాటలు పాడుతూ ఆషాఢ మాస వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ ఇలాంటి కార్యక్రమాలు పరస్పర అనుబంధాలను మరింత బలోపేతం చేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సుతారి రమ, శ్వేత, పుష్ప, సుమ, నీరజ, మాధవి, ధరణి, శాంత, శోభ, అశ్విని, శ్రీలత, సరస్వతి, లావణ్య, లహరి, లత తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ జీవితంలో కొత్త అధ్యాయానికి నాంది



**రాయికల్-మీడియా టుడే-జూలై 31:**
పదవి విరమణ విశ్రాంతి మాత్రమే కాదు...జీవితంలో కొత్త అధ్యాయానికి నాంది అని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. రాయికల్ పట్టణంలోని ఆర్ఆర్ గార్డెన్ లో శుక్రవారం పంచాయతీ రాజ్ ఏఈ చింత వెంకటేశ్వర ప్రసాద్ పదవి విరమణ మహోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల పాటు నిజాయితీ, క్రమశిక్షణ, అంకితభావంతో ప్రజలకు సేవ చేయడం అభినందనీయమని...పదవి అనేది ముగిసినా సేవ చేసే అవకాశం ఎప్పటికీ ముగియదు. వారి అనుభవం సమాజానికి ఎంతో విలువైనదని అన్నారు. యువతకు, కొత్తగా ఉద్యోగంలో చేరే వారికి వారి సేవా ప్రస్థానం ఆదర్శంగా నిలుస్తుంది. పదవీ విరమణ అనేది విశ్రాంతి మాత్రమే కాదు, జీవితంలో కొత్త అధ్యాయానికి నాంది. మంచి ఆరోగ్యం, ఆనందం, ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో కలిసి సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు గాజంగి నందయ్య, జెడ్పీ సీఈవో గౌతమ్ రెడ్డి, పంచాయతీ రాజ్ ఎస్ఈ రెహమాన్, ఎంపిడిఓ చిరంజీవి, ఎంపిఓ సుష్మ, ఎస్సై సుధీర్ రావు, ఆత్మ చైర్మెన్ కాటిపెళ్ళి గంగారెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ మోర హన్మండ్లు, మాజీ ఎంపీపీ సంధ్యారాణి సురేందర్ నాయక్, మండల పరిషత్, పంచాయతీ రాజ్ అధికారులు, సర్పంచులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ మహోత్సవ కార్యక్రమం



**రాయికల్-మీడియా టుడే-జూలై 31:**
రాయికల్ పట్టణంలోని మార్కండేయ పంక్షన్ హాల్ లో శుక్రవారం తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది ఆధ్వర్యంలో గిర్దావర్ దేవదాసు పదవి విరమణ మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దేవదాసు గత 44 సంవత్సరాలుగా అంకితబావంతో పనిచేసి అందరి మన్ననలను పొందారని అన్నారు. వారు మంచి ఆరోగ్యంతో, ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో కలిసి సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నాగార్జున, డిప్యూటీ తహసీల్దార్ అరుణ్ కుమార్, ఆర్ఐ పద్మయ్య, జిపిఓలు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ

# ఇంచార్జి అధికారిగా గుడిమల్ల సందీప్ కుమార్ భాద్యతలు

## ప్రత్యేక శుభకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ రాజర్షిషా



**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాలాబాద్ జూలై 31**
ఆదిలాబాద్ జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ జిల్లా ఇంచార్జి అధికారి గా గుడిమల్ల సందీప్ కుమార్ ని నియమిస్తూ ఉద్యాన శాఖ సంచాలకులు యాస్మిన్ బాషా ఐఏఎస్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు సందీప్ కుమార్ శుక్రవారం నాడు జిల్లా ఉద్యాన శాఖ కార్యాలయం లో బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం సందీప్ కుమార్ గిరిజన సహకార సంస్థ (జీసీసీ) డివిజనల్ మేనేజర్ గా, ఐటీడీఏ ఉట్నూర్ నందు ఉద్యాన అధికారిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఈ సందర్భంగా అయానా జిల్లా కలెక్టర్ రాజర్షిషా ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ కు ప్రత్యేక శుభకాంక్షలు తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో ఉద్యాన పంటల సాగుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ఎల్-నినో నేపథ్యం లో ఉద్యాన పంటల వైపు పంటల మార్పిడి చేయించటానికి రైతులకు అవసరమైన శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. సందీప్ కుమార్ వెంట ఉద్యాన అధికారులు క్రాంతి కుమార్, అలేఖ్య పాల్గొన్నారు. ఉద్యాన సిబ్బంది ,ప్రతినిధులు జిల్లా ఇంచార్జి ఉద్యాన అధికారిగా బాధ్యతలు స్వీకరించిన సందీప్ కుమార్ ను ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ సిబ్బంది శేఖర్, గణేష్, సతీష్, మహేందర్, భూమయ్య, వెంకటేష్, మధుసూదన్, ఆయిల్ పామ్ ఏరియా మేనేజర్ రమేష్, డ్రిప్ కంపెనీ ప్రతినిధులు దత్త హరి, కె.సాయి కుమార్, ఎం. సాయికుమార్, పొచ్చన్న, పురుషోత్తం అలాగే ప్రతినిధులు సత్యనారాయణ, ప్రవీణ్ కుమార్, న్యాను తదితరులు పుష్పగుచ్ఛాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేసారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103